# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 3 సంచిక - 03,4 కృష్ణా/విజయవాడ మార్చి, ఏప్రిల్ - 2022 పేజీలు -52 రూ.15.00




## అనంతపురంలో విజయవంతమైన
# రాష్ట్ర మహాసభలు





## పిఆర్‌సి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీల నిరసన దీక్ష



పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం



యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

## ఏవిఎస్ స్మారకోపన్యాసం



పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు


హాజరైన ఉపాధ్యాయులు


రాష్ట్ర కార్యాలయంలో ఏవిఎస్ వర్ధంతి


విద్యాశాఖ మంత్రితో ఎమ్మెల్సీల చర్చలు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం


గుంటూరు


కర్నూలు


10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లు ఆవిష్కరణ


సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**సంపాదక వర్గం**

**పి.బాబురెడ్డి**

సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు

**కె.ఎస్.ఎస్.ప్రసాద్**

**నక్కా వెంకటేశ్వర్లు**


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 4 |
| యుటియఫ్ 16వ రాష్ట్ర మహాసభలు | - 5 |
| రాష్ట్ర మహాసభల స్వాగతోపన్యాసం | - 10 |
| రాష్ట్ర మహాసభల అధ్యక్షోపన్యాసం | - 11 |
| ఆదర్శనేత అప్పారి వెంకటస్వామి | - 12 |
| దార్శనికుడు మన దాచూరి రామిరెడ్డి | - 13 |
| సిపిఎస్ రద్దుకై పోరుగర్జన (తిరుపతి) | - 15 |
| ఉక్రెయిన్ యుద్ధం వెనుక | - 16 |
| 11వ పిఆర్‌సిలో సెలవు సౌకర్యాలు | - 17 |
| దార్శనికుడు డా॥ బి.ఆర్.అంబేడ్కర్ | - 19 |
| పోరాట యోధురాలు మల్లుస్వరాజ్యం | - 20 |
| మనో వికాసానికి మార్గదర్శి - పుస్తకం | - 21 |
| కొత్త జిల్లాలు | - 22 |
| ప్రశ్నోత్తరాలు | - 31 |
| సిపిఎస్ రద్దుకై మండల / పట్టణ, జిల్లా... | - 32 |
| వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 34 |
| మహిళా దినోత్సవాలు | - 35 |
| చిత్తూరు జిల్లా మహాసభ | - 37 |
| గుంటూరు జిల్లా మహాసభ | - 38 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 39 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| 2 సం॥ చందా | : | ₹ 275-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641

**ఐక్యఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# సిపిఎస్ రద్దు అయ్యేవరకు పోరాడుదాం

అధికారంలోకి వచ్చిన వారంలోపు సిపిఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని నేటి ముఖ్యమంత్రి ఆనాడు ప్రతిపక్ష నాయకుని హెూదాలో తమ పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. పాదయాత్రలోనే కాదు తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలలో మొదటిది సిపిఎస్ రద్దు చేస్తామని. ఆ విషయం వదిలేసి ఇప్పుడు సాంకేతిక సమస్యలు తెలియవు, ఫ్లోలో చెప్పారని చెప్పడం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలను మరోసారి వంచనకు గురిచేయడమే.

కార్పొరేట్ల కనుసన్నల్లో నడుస్తున్న అన్ని పార్టీలు ఇదే వైఖరితో ఉన్నాయి. 2001లోనే బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం (NPS) సి.పి.ఎస్.కి బాటలు వేయగా ఆ తర్వాత కాలంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం చట్టంగా తెచ్చింది.

కార్పొరేట్లకు ఊడిగం చేయడంలో ప్రాంతీయ పార్టీలు కూడా తక్కువేం కాదు. కాంగ్రెస్ బిజేపీలు ఒక్కటై తెచ్చిన పి.ఎఫ్.ఆర్.డి.ఏ. చట్టానికి మన రాష్ట్రంలోని టిడిపి, వైసిపి పార్టీలు మద్దతు ఇచ్చాయి.

నాటి నుంచి నేటి వరకు ఉద్యోగుల పక్షాన నిలబడి సిపిఎస్ రద్దు కోరుతోంది వామపక్షాలు మాత్రమే. ఉద్యోగుల పాలిట శాపమైన సి.పి.ఎస్ రద్దు చేయాలని దేశవ్యాప్తంగా పోరాటాలు ఉద్ధృతం అయినాయి. అందులో భాగంగా మన ఆంధ్రప్రదేశ్ లో గడిచిన ఐదేళ్లలో చేసిన పోరాటాలు సిపిఎస్ ను రాజకీయ పార్టీల అజెండాలోకి చేర్చాయి.

దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో జరుగుతున్న ఉద్యమాల ప్రభావంతో ఇటీవల ఢిల్లీ, రాజస్థాన్, ఛత్తీసఘఢ్ ఒరిస్సా రాష్ట్రాలు సిపిఎస్ రద్దుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించాయి.

కేంద్రంలోని బిజెపి మాత్రం సీపీఎస్ నుండి వెనక్కి వెళ్లేది లేదని చెబుతోంది. రాష్ట్రాల్లో సిపిఎస్ అమలు రాష్ట్ర ప్రభుత్వాల ఇష్టం అంటూ దాటవేస్తోంది. నెల రోజుల్లో రద్దు చేస్తామన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కమిటీలతో కాలయాపన చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల హక్కులు, భద్రత కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం దోబూచు లాడుతోంది. ఎన్నాళ్ళు ఈ కాలయాపన ప్రకటనలు భరించాలి. పి.ఆర్.సీ చర్చలు సందర్భంగా మార్చి 31లోగా సిపిఎస్ రద్దుపై రోడ్ మ్యాప్' ప్రకటిస్తామన్న ప్రభుత్వం శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల ఆందోళన తర్వాత చర్చలు అంటూ తెరదీసింది. వారం రోజుల్లో రద్దు చేస్తామని ప్రకటించిన వారు చర్చలు అనడం, వాయిదాల మీద వాయిదాలు వేయడం వెనుక అజెండా ఏమిటో?

పిఆర్‌సి చర్చల్లో అనేక అనుభవాలు వచ్చాయి. మరోమారు దగా పడడానికి ఉద్యోగం వర్గం సిద్ధంగా లేదని తెలియజెప్పాలి. ఢిల్లీలో రైతాంగ ఉద్యమం మనకు స్ఫూర్తి కావాలి. సమస్యల పరిష్కారానికి ఉద్యమం తప్ప మరో మార్గం లేదు.

యుటిఎఫ్ మొదటి దశ కార్యక్రమంగా రాష్ట్ర వ్యాప్తంగా బైక్ జాతాలకు పిలుపు నిచ్చింది. రాష్ట్రంలో అన్ని వర్గాలను, సంఘాలను కలుపుకొని ముందుకు వెళ్లేందుకు సిద్ధం అవుతోంది. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో కలిసి ఐక్యంగా ఉద్యమిద్దాం. సిపిఎస్ రద్దు చేసే వరకు పోరాడుదాం....

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : T.S.L.N.MALLESWRA RAO.**




## ఏపీలో 26 జిల్లాలు

ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 4 నుంచి 26 కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి. గతంలో 13 జిల్లాల నవ్యాంధ్ర.. ఇప్పుడు 26 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌గా మారింది. ఏప్రిల్ 4 నుంచి కొత్త జిల్లాలు అమల్లోకి వచ్చాయి. కొత్తగా 22 రెవెన్యూ డివిజన్ల ఏర్పడ్డాయి. దీంతో మొత్తం రెవెన్యూ డివిజన్ల సంఖ్య 51 నుంచి 73కు పెరిగింది. కొత్త జిల్లాలను ప్రతిపాదిస్తూ జనవరి 25న జగన్ సర్కార్ తొలి నోటిఫికేషన్లు జారీ చేసింది. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే విస్తీర్ణం దృష్ట్యా అరకును మాత్రం రెండు జిల్లాలుగా విభజించింది.

## మార్చిలో 122 ఏళ్లలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు

దేశంలో ఈ ఏడాది మార్చిలో 122 ఏళ్ల తర్వాత అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. ఉత్తర, దక్షిణ భారతదేశంలో చురుకైన పశ్చిమ పవనాలు లేకపోవడం, అల్ప వర్షపాతమే ఇందుకు కారణమని విశ్లేషించింది. 'దేశం మొత్తమ్మీద చూస్తే, 33.10 డిగ్రీల సరాసరి గరిష్ట ఉష్ణోగ్రత మార్చి 2022లో నమోదైంది. గత 122 ఏళ్లలో ఇదే అత్యధికం' అని ఐఎండీ పేర్కొంది. దేశంలో 2010 మార్చిలో 33.09 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రతగా నమోదైంది.

## నిరుద్యోగిత తగ్గుతోంది

దేశంలో నిరుద్యోగితా రేటు తగ్గుతోందని, ఆర్థిక వ్యవస్థ సాధారణ స్థాయికి వస్తోందని సీఎంఐఈ (సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీస్ మంత్లీ టైమ్ సిరీస్) డేటా పేర్కొంది. ఫిబ్రవరిలో భారత నిరుద్యోగితా రేటు 8.10 శాతం ఉండగా, మార్చి నాటికి 7.6 శాతానికి దిగివచ్చిందని సంస్థ గణాంకాలు వెల్లడించాయి. ఏప్రిల్2 నాటికి ఈ రేటు 7.5 శాతానికి తగ్గినట్లు పేర్కొంది. గతేడాది మేలో దేశ నిరుద్యోగిత 11.84 శాతంగా నమోదైంది. భారత్ లాంటి పేద దేశానికి 8 శాతం నిరుద్యోగిత కూడా ఎక్కువేనని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## నాలుగేళ్లలో కేంద్ర పన్నుల్లో ఏపి వాటా రూ.1,20,875

గత నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో కేంద్ర పన్నుల్లో వాటా కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,20,875 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. 2018-19 నుంచి 2020-21 ఆర్థిక సంవత్సరాల వరకు ప్రత్యక్ష పన్నుల కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి వచ్చిన నికర వసూళ్లు రూ.1,29,267 కోట్లు, నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో జీఎస్‌టి కింద ఆంధ్రప్రదేశ్ నుంచి వసూలైన మొత్తం రూ.1,11,312 కోట్లు అని చెప్పారు. ప్రత్యక్ష పన్నులు, జీఎస్‌టి కింద ఆంధ్రప్రదేశ్ నుంచి వసూలైన మొత్తం రూ.2,40,579 కోట్లు అని తెలిపారు. ఆర్థిక సంఘం సిఫార్సులకు అనుగుణంగా కేంద్రం వసూలు చేసిన పన్నుల్లో ఆంధ్రప్రదేశ్ వాటాగా రూ.1,20,875 కోట్లను ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

## ఏపీలో 5 గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ ప్రాజెక్ట్‌లు


ఎస్.పి.మనోహర్ కుమార్
రాష్ట్ర కార్యదర్శి

భారత్‌మాల పరియోజన తొలి దశ కింద ఆంధ్రప్రదేశ్‌లో అయిదు గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ ప్రాజెక్టులు చేపట్టినట్లు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఈఅయిదు ప్రాజెక్టులు 2026-27 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. విశాఖపట్నం-రాయపూర్ మధ్య 99.63 కిలోమీటర్ల దూరం నిర్మించే ఆరు వరసల జాతీయ రహదారికి రూ. 3,183 కోట్లు మంజూరు చేయగా ఇప్పటికే రూ.202 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.

## 99% ప్రజలు పీల్చేది కలుషిత గాలే!

ప్రపంచంలోని 99 శాతం జనాభా కలుషిత గాలి పీలుస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. దాదాపు జనాభా మొత్తం ప్రమాణాలకు తగినట్లుగా లేని గాలినే పీలుస్తున్నారని, దీన్ని నివారించాలంటే వెంటనే శిలాజ ఇంధన వాడకాన్ని తగ్గించాలని సూచించింది. దీనివల్ల రక్త సంబంధ వ్యాధులు, శ్వాసకోశ వ్యాధులు ప్రబలి ఏటా 70 లక్షల మరణాలు జరుగుతున్నాయని తెలిపింది.

## ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్‌పై సుప్రీం విచారణ

ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్‌ను సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టనుంది. రాజకీయ పార్టీలు ఎలక్టోరల్ బాండ్లను అమ్మడం ద్వారా నిధులను సమీకరించుకోవడానికి వీలు కల్పిస్తూ 2017లో కేంద్రం ఒక స్కీమ్‌ను ప్రకటించింది. ఈ స్కీమ్ కోసం మొత్తం మూడు చట్టాలకు (ఆర్బీఐ చట్టం, ప్రజాప్రాతినిధ్య చట్టం, ఇన్ కంట్యాక్స్ చట్టం) కేంద్రం సవరణలు చేసింది. ఎన్నికల సంఘానికి సమర్పించే నివేదికల్లో బాండ్లు కొన్నవారి వివరాలను పార్టీలు వెల్లడించడం లేదని పిటిషనర్లు తమ వ్యాజ్యంలో పేర్కొన్నారు. ఈ స్కీమ్ ద్వారా పార్టీలకిచ్చే నిధుల విషయంలో పరిమితిని కూడా తొలగించారని తెలిపారు.

## ప్లాస్టిక్ ఆరేఫా జోహారీ కి చమేలీ దేవి జైన్ అవార్డు

మీడియా ప్రతినిధులకు ప్రతిష్ఠాత్మక అవార్డు అయిన చమేలీ దేవి జైన్ అవార్డును ముంబైకి చెందిన అరేఫా జోహారీ అందుకోనున్నారు. డిజిటల్ వార్తా ప్రచురణ స్క్రోల్.ఇన్‌లో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. స్వాతంత్రోద్యమంలో జైలుకెళ్లిన సంఘసంస్కర్త చమేలీ దేవి పేరిట పాత్రికేయ రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రతియేటా ఈ అవార్డును అందజేస్తారు. సామాజిక న్యాయంపై ప్రశ్నించడం లోనూ... న్యాయంగా డిమాండ్ చేయడంపై జర్నలిస్టుకున్న ఆ అధికారాన్ని ఆమె సద్వినియోగపరుచుకున్నారు.

## ఐరాస ఏజెన్సీలకు కోవాగ్జిన్ సరఫరా రద్దు

తన ఏజెన్సీలకు భారత్ బయోటెక్ తయారు చేసే కోవాగ్జిన్ సరఫరా రద్దు చేసినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ధ్రువీకరించింది. ఈ ఏడాది మార్చి 14 నుంచి 22 తేదీల్లో నిర్వహించిన అత్యవసర వినియోగ అనుమతి, గుడ్ మానిఫ్యాక్చరింగ్ ప్రాక్టీస్ తనిఖీల్లో సంతృప్తికర ఫలితాలు రాకపోవడంతో సరఫరా రద్దు చేయాలని నిర్ణయించినట్లు డబ్ల్యూహెచ్ఓ ఒక ప్రకటనలో తెలిపింది.




# యుటియఫ్ 16వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ 16వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు మార్చి 12,13,14 తేదీలలో అనంతపురంలో ఘనంగా జరిగాయి. మొదటి రోజు పతాకావిష్కరణలు, ర్యాలీ, ప్రారంభ సభ, చైతన్య సదస్సు, విద్యా సదస్సు, మహిళా సదస్సులు జరిగాయి. 13,14 తేదీలలో ప్రతినిధుల సభ, నివేదికలు, చర్చలు, తీర్మానాలు జరిగాయి. ఉద్యమపరంగా చిన్న జిల్లా అయినప్పటికీ పెద్ద ఎత్తున మహాసభలకు ఆతిథ్యమిచ్చి అనంతపురం జిల్లా అందరి ప్రశంసలు అందుకుంది.

**ఉపాధ్యాయుల మహాప్రదర్శన**

రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన జాతాలను ఆహ్వానించ డంతో మహాసభల కార్యక్రమం ప్రారంభం అయింది. వేలాదిమంది కార్యకర్తలతో ఉపాధ్యాయుల మహా ప్రదర్శన సాగింది. అనంతపురం వీధులు ఎరుపెక్కాయి. నినాదాలతో దద్దరిల్లింది. యుటియఫ్ అగ్ర నాయకత్వం, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ముందు భాగంలో నడవగా వేలాది ఉపాధ్యాయులు కదం తొక్కారు. ర్యాలీ అనంతరం పతాకా విష్కరణ జరిగింది. యుటియఫ్ పతాకాన్ని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణ కుమారి ఆవిష్కరించారు. తదుపరి అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన అనంతరం ప్రారంభ సభ ప్రారంభమయింది.




**ప్రారంభ సభ**

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్ మహాసభకు విచ్చేసిన ముఖ్య అతిథులను, సీనియర్ నాయకులను, పిడిఎఫ్ ఎమ్మెల్సీలను వేదికపైకి ఆహ్వానించారు.

ప్రారంభ సభకు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించి అధ్యక్షోపన్యాసం చేసారు. ఆహ్వాన సంఘ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు డా॥ యం.గేయానంద్ స్వాగతోపన్యాసం చేసారు.

ప్రారంభ సభలో ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పోరాటాలు చేసారన్నారు. ఈ పోరాటాలలో ఉపాధ్యాయులు కీలక భూమిక పోషించారన్నారు. జనవరి 20న కలెక్టరేట్ల ముట్టడి నుండి ఫిబ్రవరి 3 వరకు జరిగిన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనది. రాష్ట్ర ఉద్యమ చరిత్రలో ఫిబ్రవరి 3న జరిగిన పోరాటం అతిపెద్ద మహోద్యమం అన్నారు. ఉద్యమాలకు వైఫల్యం ఉండదు. ఈ ఉద్యమం కూడా కొన్ని ఫలితాలు సాధించింది. ఈ ఉద్యమ ఫలితం పట్ల ఉపాధ్యాయులలో చైతన్యం కలిగించాలి అన్నారు. ఈ దేశంలో నూతన విద్యా విధానాన్ని ఎవరితో చర్చించకుండానే అమలులోకి తీసుకువచ్చారన్నారు. నూతన విద్యా విధానాన్ని విశ్లేషిస్తే కేంద్రీకరణ, వ్యాపారీ కరణ, కాషాయీ కరణ అంతర్లీనంగా ఉన్నాయన్నారు.

**పిఆర్‌సి ఉద్యమం తెలంగాణకు స్ఫూర్తిదాయకం**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఈ మహాసభల్లాగా ఉన్నాయి. పిఆర్‌సి ఉద్యమం తెలంగాణాలో స్ఫూర్తిదాయకంగా ఉందని టిఎస్ యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అన్నారు. మరిన్ని ఫలితాలు సాధించాల్సి వున్నా ఎక్కడో లోపం జరిగింది. మన రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి పోరాటాలు చేయాలి. ఇక్కడ అమ్మఒడి లాగా మనబడి తెలంగాణలో అమలు చేస్తున్నారు. బడి బాగున్నా బడిలో పిల్లల సంఖ్య ఉపాధ్యా యుల నియామకాలు తక్కువుగానే వున్నాయి. ఉమ్మడి రాష్ట్ర ఉ ద్యమ స్ఫూర్తితో టిఎస్ యుటియఫ్ తెలంగాణలో పోరాటాలకు రూపకల్పన చేస్తుంది.

**ఉమ్మడి రాష్ట్ర స్ఫూర్తితో రామిరెడ్డి గారి వర్ధంతి**



ఇక్కడ రాష్ట్ర యుటియఫ్ మిత్రులందరినీ చూడటం చాలా ఆనందాన్ని ఇచ్చిందని, రెండు తెలుగు రాష్ట్రాల పాలకుల వర్గ స్వభావం ఒకటే అని, కలిసి పోరాటం చేయాలని టిఎస్ యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చావ రవి అన్నారు. విద్యారంగంలో ప్రైవేటీకరణ విధానా లు అమలు చేస్తున్నారన్నారు. సంఘాల ఉనికి లేకుండా చేయడా నికి ప్రయత్నిం చేస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్ర

స్ఫూర్తితో రామిరెడ్డి గారి వర్ధంతి కలిసి నిర్వహించామన్నారు. ఎస్‌టిఎఫ్ఐలో మనందరము కలిసి కార్యక్రమాలను రూపొందించుకొని, సమరశీలంగా పనిచేయాలన్నారు. 16వ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని కోరుకొంటున్నాము. తెలంగాణ టిఎస్‌టిఎఫ్ఐ తరపున అందరికీ ఉద్యమ అభినందనలు అన్నారు.

**ఐక్య ఉద్యమాలు నిర్మించాలి**



పాలకులు ఎప్పుడూ ఉద్యమాలను బలహీన పర్చడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. 11వ పిఆర్‌సి చర్చల సందర్భంగా ప్రభుత్వ నైజం అర్థం అయినది. ప్రైవేటీకరణ విధానాలను ప్రతిఘటించడానికి ఐక్యఉద్యమాలు నిర్మించాలి. మన సంఘాల మధ్య మరింత ఐక్యత పెరగాలి. ప్రభుత్వాన్ని ఒంటరి పాటు చేయాలి. ఉపాధ్యాయులకు వాస్తవాలు చెప్పి వారిని చైతన్యం చేయడానికి కృషి చేయాలని ఏపిటిఎఫ్ 257 రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.పాండురంగవరప్రసాద్ అన్నారు.

**మరింత నైపుణ్యంగా ఉద్యమాలు నిర్మించాలి**



ఉద్యమాలే సమస్యల పరిష్కారానికి తోడ్పడతాయి. 11వ పిఆర్‌సి చర్చల నుండి అనుభవాలను పరిగణలోనికి తీసుకుని భవిష్యత్‌లో మరింత నైపుణ్యంగా ఉద్యమాలు నిర్మించాలి. ప్రాథమిక పాఠశాల వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలి. 3,4,5 తరగతులను 3 కి.మీ.లోపు ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం ఆర్‌టిఇ చట్టానికి వ్యతిరేకమని చెప్పారు. ఉన్నత పాఠశాలలో సమాంతర మీడియంలను కొనసాగించాలని డిమాండ్ చేసారు. ఐక్యఉద్యమాల ద్వారా ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టడానికి కృషి చేయాలని ఎస్‌టియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి తిమ్మన్న కోరారు.

**ఉద్యమంలో యుటియఫ్ సమరశీలంగా ఉంటుంది**



ఉద్యమంలో యుటియఫ్ సమరశీలంగా ఉంటుందని, గత నాయకత్వం గాని, నేటి నాయకత్వంగాని ఉద్యమం చేయడానికి, విధి విధానాలను రూపొంచడానికి అగ్రబాగాన వుంటారని ఏపిటిఎఫ్ 1938 రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయ రాజు అభినందించారు. జెఏసి ఉద్యమంలోగాని, ఫ్యాప్టో ఉద్యమంలోగాని ఐక్యత పెంపొందించ డానికి యుటియఫ్ కృషి చేయడం మాలాంటి వారందరికి స్ఫూర్తి అని ప్రశంసించారు. 11వ పిఆర్‌సి చర్చలలో ప్రభుత్వం అప్రజా స్వామికంగా వ్యవహరించిందని విమర్శించారు. 8% హెచ్ఆర్‌ను 10% హెచ్ఆర్ఏ పెంపుదలలో, క్వాంటం పెన్షన్ శాతం పెంచడానికి, 10 సం॥ పిఆర్‌సిని 5 సం॥ పిఆర్‌సిగా మార్చడానికి, ఐ.ఆర్. రికవరీ లేకుండా చేయడానికి ఉపాధ్యాయ సంఘాలు చివరిదాకా చర్చలలో వుండటం ఉపయోగపడిందని వివరించారు. ఐక్యతను పెంచుకోవడం అవసరం కాని ఆచరణలో విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారి వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకంటే ప్రభుత్వానికి ఉపయోగమని చెప్పారు. భవిష్యత్‌లో యుటియఫ్‌తో కలిసి పని చేయడానికి సిద్ధమని చెప్పారు.

**ఎం.ఏ.కె.దత్తు**



యుటియఫ్ సీనియర్ నాయకులు ఎంఏకె దత్తు మాట్లాడుతూ ఈ మహాసభల సందర్భంగా సీనియర్లని, గతంలో పనిచేసిన వారందరిని కలిసే అవకాశం రావటం ఆనందంగా ఉందన్నారు. పాత తరం నాయకుల వారసత్వంతో తెలంగాణలో అయినా ఆంధ్ర ప్రదేశ్‌లో అయినా యుటియఫ్ ఒక సమరశీల సంఘంగా ఎదుగు తోందన్నారు. పాత తరం నాయకులు త్యాగాలు, నిబద్ధత సంఘ పటిష్టతకు కారణమన్నారు. ఆ స్ఫూర్తిని కొనసాగించాలని మహాసభల సందర్భంగా ఆకాంక్షిస్తున్నానన్నారు.

**వై.శ్రీనివాసులు రెడ్డి**



ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ యుటియఫ్ ఆవిర్భావం నుండి విద్యారంగ ఉపాధ్యాయ, సామాజిక సమస్యల పట్ల సరియైన రీతిలో స్పందించడం కారణంగానే ఈనాడు పెద్ద సంఘంగా ఎదిగిందన్నారు. కార్యకర్తలు పోరాటాలలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. మహాసభల స్ఫూర్తితో మరింత చైతన్యవంతంగా పనిచేయాలని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగంలో తీసుకొస్తున్న మార్పుల గురించి ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలతో చర్చించాలని అన్నారు. ఉపాధ్యాయుల పక్షాన శాసనమండలిలో పలు అంశాలు పిడిఎఫ్‌గా ప్రస్తావన చేస్తున్నామని, కాని ప్రభుత్వం నుండి సరియైన స్పందన ఉండటం లేదని అన్నారు. మహాసభలను విజయవంతంగా నిర్వహిస్తున్న అనంతపురం జిల్లా శాఖను అభినందించారు.

**షేక్ సాబ్జీ**



పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గత 47 సం॥లలో అనేక ఒడిదుడుకులను సమర్ధవంతంగా ఎదుర్కొని, ఉపాధ్యాయుల పక్షాన నిలబడిన సంఘంగా గుర్తింపు పొందిందన్నారు. ఉద్యమాలే ఊపిరిగా పని చేస్తోందన్నారు. ప్రతి కార్యకర్త సైనికులుగా సంఘ అభివృద్ధిలో కృషి చేయాలన్నారు. ఏవిఎస్, రామిరెడ్డి, మైనేని వారసులంగా సంఘాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఏకపక్ష విధానాలను శాసనమండలిలో ఎండగడతామన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటోంద న్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల స్పందించడం లేదన్నారు. రాబోయే రోజులలో మిలిటెంట్ పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.

**కత్తి నరసింహారెడ్డి**



స్వతంత్ర ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు, విద్యారంగ సమస్యలపై శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలతో కలిసి

పనిచేస్తున్నామన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యారంగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానా లపై సంఘాలు చేసే పోరాటాలలో కలిసి నడుస్తామని, వారి గొంతులను శాసనమండలిలో వినిపిస్తామని అన్నారు.

**చైతన్య సదస్సు**

అనంతరం చైతన్య సదస్సులో భారత రాజ్యాంగం - ప్రజాస్వామిక విలువలు అంశంపై ప్రొ॥ కె.నాగేశ్వర్ ప్రసంగించారు. ఈ చైతన్య సదస్సుకు యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్ అధ్యక్షత వహించారు.



**రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న ప్రభుత్వాలు**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడు తోందని మాజీ ఎమ్మెల్సీ ప్రొ॥ కె.నాగేశ్వర్ అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీ కరణ చేస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘి స్తోందని విమర్శించారు. అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజలపై భారాలు మోపుతున్నాయని విమర్శించారు. సమాజానికి ఉపయోగ కరంగా ఉన్న ఎల్ఐసి, బ్యాంకింగ్, ఎయిర్ ఇండియా వంటి సంస్థలను విక్రయించేసింద న్నారు. ఇప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమ ను విక్రయించేందుకు పూనుకుందన్నారు. 194 రోజులుగా విశాఖ ఉక్కు పోరాటం చేస్తుంటే కనీస చలనం లేకుండా ప్రభుత్వం ప్రైవేటీ కరణకే మొగ్గు చూపుతోందన్నారు. కావాలని నష్టాల్లోకి నెట్టి ప్రజల ముందు నిర్దోషిగా నిలిచే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రూ. 5కోట్లతో ప్రారంభమైన ఎల్ఐసి రంగం రూ.39 లక్షల కోట్లు ఆస్తులను కలిగి లాభాల్లో నడుస్తోందన్నారు. ఇప్పటికే ప్రభుత్వానికి రూ.45వేల కోట్లు పన్నుల రూపంలో చెల్లించిందని గుర్తు చేసారు. అలాంటి సంస్థను ప్రైవేటీకరించిందన్నారు.

దేశంలో అగ్రగామిగా నడుస్తున్న ఎస్‌బిఐ సంస్థలో ఆదానీ గ్రూప్‌నకు భాగస్వామ్యం ఇచ్చి ఎంతమంది రైతులకు ఋణాలు ఇవ్వాలో నిర్ణయించే అధికారం ఆదానీకి అప్పగించిందన్నారు. ఇలాంటి అనేక రాజ్యాంగ ఉల్లంఘనలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడు తోందన్నారు. రాబోవు రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరు రూ.180తో విక్రయించే ప్రమాదం కనిపిస్తోందన్నారు. భారతీయ తాత్వికత సాంస్కృతిక వారసత్వం కొనసాగించాల్సిన గురుతర బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. వారసత్వ సంపదను కాపాడుతున్నామంటూనే రాజకీయ లబ్ధికోసం దాడి జరుగుతోందన్నారు. ఉపాధ్యాయులుగా సమాజాన్ని జాగృతం చేసే శక్తి ఉందని ప్రజాస్వామిక విలువలు పటిష్ఠత కోసం సమిష్టిగా పోరాడాలన్నారు. కుదిరితే పరుగెత్తు, వీలైతే నడుచు, చేతకాకపోతే పాకులాడు కాని ఉన్న చోటే ఉండకు అన్న స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో నింపాలని సూచించారు.

**విద్యా సదస్సు**

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.బాబు రెడ్డి అధ్యక్షతన జరిగిన విద్యా సదస్సులో బిజెవిఎస్ ఆలిండియా అధ్యక్షులు పి.రామకృష్ణన్ నూతన విద్యా విధానం - కేరళ ప్రత్యామ్నాయం అనే అంశంపై, పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాల సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగ సంస్కరణలు - మన కర్తవ్యాలు అంశంపై ప్రసంగించారు.

**విద్య ప్రభుత్వం బాధ్యత**



విద్య ప్రభుత్వం యొక్క బాధ్యతగా ఉండాలని, ప్రభుత్వ విద్య బలోపేతం ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని బిజెవిఎస్ జాతీయ అధ్యక్షులు పి.రామకృష్ణన్ పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో లాక్‌డౌన్ విధించిన సమయంలో ప్రజలందరూ భయాందోళనల్లో నున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వాలతోగాని, విద్యా వేత్తలతోగాని ఏ మాత్రం చర్చించకుండానే తీసుకొచ్చిందన్నారు. దీన్ని అమలు జరిపితే విద్యా విధానం నాశనం కాకతప్పదని హెచ్చరించారు. ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ, మతతత్వీకరణ, విద్యా బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పించుకోవడమేనని చెప్పారు. ఇప్పటికే దేశంలో ఎనిమిది కోట్ల మంది వరకు పిల్లలు బడి బయట ఉన్నారని అధికారిక లెక్కలే చెబుతున్నాయని తెలిపారు. దేశంలో నిరక్షరాస్యత 40% వుందని వివరించారు.

నూతన విద్యా విధానం డాక్యుమెంట్‌ను ప్రతి ఒక్కరికి తప్పకుండా చదివి, అర్థం చేసుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. అప్పుడే దీనివలన జరిగే నష్టం ప్రజలకు తెలుస్తుందన్నారు. ఈ నష్టదాయకమైన విధానాన్ని అమలు జరిపేందుకు బిజెపి పాలిత రాష్ట్రాలే వెనుకాడుతున్నాయని చెప్పారు. కాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దీని అమలులో అగ్రభాగాన నిలుస్తోందన్నారు. కేరళ ప్రభుత్వం ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని సూచిస్తోందని పేర్కొన్నారు. ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అదే సమయంలో సెకండరీ విద్య మొత్తాన్ని డిజిటలైజ్ చేసినట్లు వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ మార్పులు తీసుకురావడం జరుగుతోందన్నారు. సుమారు 20% నిధులు విద్యకు ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు. వృత్తిపరమైన విద్యకంటే పని పరమైన విద్యను అందివ్వాలన్నదే లక్ష్యమని తెలిపారు.

**ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే**



పిడిఎఫ్ ఫ్లోర్ లీడరు విఠపు బాలసుబ్రమణ్యం రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానం గురించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను కుదించే చర్యలు చేపట్టిందని వివరించారు. 3,4,5 తరగతుల విలీనం తరువాత రాష్ట్రంలో పాఠశాలల సంఖ్య 45వేల నుంచి 12వేలకు తగ్గుతాయని చెప్పారు. ప్రపంచబ్యాంకు షరతులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యలు చేపడుతోందన్నారు. ఒక్క వెంకటగిరి మండలంలోనే ఒక ఉన్నత పాఠశాలలోకి 18 ప్రాథమిక పాఠశాలలు విలీనం కానున్నాయని తన స్వీయ పరిశీలనలో గుర్తించడం జరిగిందన్నారు. దీనివలన అక్కడ పనిచేసేందుకు ఉపాధ్యాయులు

సైతం లేకుండాపోయే పరిస్థితి నెలకొంటోందన్నారు. గడిచిన మూడేళ్ల గా ఒక్క డిఎస్సి పోస్టును భర్తీ చేయలేదని గుర్తు చేసారు. ఇప్పుడు ఈ విలీనం తరువాత ఉన్న పోస్టుల్లోనే మిగులు వచ్చే అవకాశ ముందని తెలిపారు. ప్రాథమిక విద్య పిల్లలకు అందకుండా పోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేసి, వారిని చైతన్యపరచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని చెప్పారు. లేకపోతే తీరని నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.

**మహిళా సదస్సు**

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమ కుమారి అధ్యక్షతన జరిగిన మహిళా సదస్సులో ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు యం.సంయుక్త, జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి ప్రసంగించారు.

**మహిళా వివక్షత రూపుమాపినప్పడే సమసమాజ స్థాపన**



సమాజంలో మహిళలపై చోటుచేసుకుంటున్న వివక్షత రూపు మాపినప్పుడే సమ సమాజం స్థాపన సాధ్యమవుతుందని ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సంయుక్త అన్నారు. రాజ్యాంగంలో మహిళా స్వేచ్ఛా, స్వాతంత్ర్య, సౌభ్రాతృత్వం హక్కులు కల్పించినప్పటికి వివక్షకు గురికావడం బాధాకరమన్నారు. చట్టాలు ఎన్ని ఉన్నా వాటిని అమలు చేయనప్పుడు లాభం ఉండదన్నారు. అవకాశం వస్తే రాజ్యాంగమే లేకుండా చేయాలని చూస్తున్న ప్రబుద్దులు ఉన్నారని విమర్శించారు. చదువుతో మొదలు, పెళ్లి, వస్త్రధారణ, తిండిని నిర్ణయించే స్థాయికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తయారవడం దుర్మార్గంగా ఉందన్నారు. ఎవరికి ఓటు వేయాలో వారే నిర్ణయిస్తు న్నారని తెలిపారు. ఇటీవలె మహిళల వివాహ వయస్సు 21 సం॥లకు నిర్ణయించి బాల్య వివాహాలు రూపు మాపడానికే అంటూ ఆధునిక వివక్ష ప్రదర్శించారని తెలిపారు.

కర్నాటక రాష్ట్రంలో హిజాబ్ సమస్య సృష్టించి చదువుకు దూరం చేసే కుట్రలు జరిగాయని విమర్శించారు. దేశంలో ఏదో ఒక చోట నేటికి జరుగుతున్న ఆఘాయిత్యాలు, హత్యలు, అత్యాచారాల వల్ల భయాందోళనలతోనే వారి ఆడ పిల్లలను కాపాడుకోవడానకి బాల్యంలోనే వివాహం చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. తొలుత ఆ వివక్ష రూపుమాపకుండా, ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలన చేయకుండా అధికారమే పరమావధిగా ప్రజలను పావులుగా వినియోగించుకుంటున్నారని విమర్శించారు. మహిళలు ఎంతో శక్తిమంతులు అన్నారు. ఇంటా బయట ఎన్ని అవాంతరాలు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగే పోరాట పటిమ పాటవాలు అలవర్చుకోవాలన్నారు. భారత పౌరులుగా సమాజ శ్రేయస్సుకు ప్రజా చైతన్యానికి పాటుపడదామని పిలుపునిచ్చారు.

**విధానాలు మార్చుకోకపోతే గుణపాఠం తప్పదు**

ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మిక, పెన్షనర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు మార్చుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కొత్తగా వనగూరే ప్రయోజనాలు పెంపుదల చేయాలని



అడిగే స్థాయి నుంచి ఉన్నవి పోకుండా ఉంచితే చాలన్న స్థాయికి తీసుకొచ్చారని విమర్శించారు. చట్టాలు అధికార పార్టీలకు చుట్టాలుగా మారుతున్న దుస్థితి నెలకొందన్నారు.

శ్రీకాకుళం బాలిక అత్యాచారం, హత్య జరిగిందని కుటుంబీకులు చెబుతున్నా ఎలాంటి పంచనామా చేయకుండా, ఆధారాలు బయట పెట్టకుండా అంత్యక్రియలు నిర్వహించారన్నారు. మహిళా ఎంపిడిఓ తనపై దాడి చేసారని కేసు పెడితే ఒక్కరిపై కూడా చర్యలు తీసుకోలేని స్థితి నెలకొందన్నారు. దిశా చట్టంతో మహిళా భద్రత కల్పించామని చెబుతున్న ప్రభుత్వానికి మహిళా వివక్షత కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. పాలకులకు రాజ్యాంగం ప్రమాణం చేయడానికే తప్ప వాటి ఆచరణ, పటిష్టత లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి అయితే మంచి చేసిన వారు చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఢిల్లీలో రైతులు చేసిన ఉద్యమం భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆ స్ఫూర్తితో హక్కుల పరిరక్షణ, సమ సమాజ స్థాపనకు పట్టు విడవని పోరాటం చేయాలని, ఫలితం వచ్చే వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు.

**ప్రతినిధుల సభ**

13,14 తేదీల్లో ప్రతినిధుల సభ జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసన మండలి సభ్యులు ఎం.వి.ఎస్.శర్మ మాట్లాడుతూ యుటియఫ్ కార్యకర్తలు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం సెక్యులరిజానికి తీవ్ర విఘాతం కలిగించేదిగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై పెద్ద ఎత్తున దాడి చేస్తోందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడానికి ముందుకొచ్చి కేంద్ర ప్రభుత్వంతో వంత పాడుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలలను విడదీయడం వలన బడుగు బలహీన వర్గాల పిల్లలు ముఖ్యంగా ఆడ పిల్లలు చదువుకు దూరమయ్యే ప్రమాదముందన్నారు. ఈ విషయాల పట్ల తల్లిదండ్రులను చైతన్యవంతం చేయవలసిన బాధ్యత యుటియఫ్ కార్యకర్తలదేనన్నారు.

ప్రతినిధుల సభలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్ కార్యదర్శి నివేదికను, ఆర్థిక నివేదికను రాష్ట్ర కోశాధికారి కొమ్మోజు శ్రీనివాసరావు, ఐక్యఉపాధ్యాయ నివేదికను ప్రధానసంపాదకులు

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, ఆడిట్ నివేదికను ఆడిట్ కమిటీ కన్వీనర్ డి.వి.రాఘవులు, మహిళా నివేదికను రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమకుమారి ప్రవేశపెట్టారు. ఈ నివేదికలపై 13 జిల్లాల నుండి ప్రతినిధులు చర్చలో పాల్గొని ఏకగ్రీవంగా ఆమోదించారు. పలు తీర్మానాలను సభ ఏకగ్రీవం ఆమోదించింది.

**అభినందన :**

మూడు రోజుల పాటు మహాసభలను ఘనంగా నిర్వహించిన అనంతపురం జిల్లా శాఖను, సహకారం అందించిన ప్రజా సంఘాల బాధ్యులు, కార్యకర్తలకు హర్షధ్వానాలతో సభ అభినందనలు తెలియజేసింది.

**నూతన కమిటీల ఎన్నిక** :

అనంతరం నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యుటియఫ్ సీనియర్ నాయకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. కార్యదర్శి వర్గం, ఆడిట్ కమిటీ, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు, ప్రచురణల కమిటీ చైర్మన్, రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

| | | |
|---|---|---|
| గౌరవాధ్యక్షులు | : | కె.శ్రీనివాసరావు |
| అధ్యక్షులు | : | ఎన్.వెంకటేశ్వర్లు |
| సహాధ్యక్షులు | : | కె.సురేష్‌కుమార్ |
| | : | ఎ.ఎన్.కుసుమకుమారి |
| ప్రధానకార్యదర్శి | : | కె.యస్.యస్.ప్రసాద్ |
| కోశాధికారి | : | బి.గోపీమూర్తి |

**రాష్ట్ర కార్యదర్శులు**

| | |
|---|---|
| బి.లక్ష్మిరాజా | జి.ప్రభాకరవర్మ |
| ఎ.కృష్ణసుందరరావు | ఎస్.ఎస్.నాగమణి |
| వి.మహేష్ | ఎన్.నాగమణి |
| టి.రఘుపతిరెడ్డి | సిహెచ్.రవీంద్ర |
| ఎస్.పి.మనోహర్‌కుమార్ | డి.వి.రాఘవులు |
| ఎస్.మురళీమోహన్ | ఎన్.అరుణకుమారి |
| ఎస్.ఎస్.నాయుడు | ఎన్.నవకోటేశ్వరరావు |
| వి.కోటేశ్వరప్ప | |

**ఆడిట్ కమిటీ**

| | | |
|---|---|---|
| కన్వీనర్ | : | టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు |
| సభ్యులు | : | వి.ఎస్.ఆర్.కె.రాజేశ్వరరావు |
| | : | ఎన్.కుమార్‌రాజా |
| | : | ఆర్.మోహన రావు |
| | : | కె.ఏ.ఉమామహేశ్వరరావు |
| | : | కె.సదాశివారెడ్డి |
| | : | ఎం.వి.సుబ్బారెడ్డి |

**ఐక్యఉపాధ్యాయ**

| | | |
|---|---|---|
| ప్రధానసంపాదకులు | : | పి.బాబురెడ్డి |
| సభ్యులు | : | కె.యస్.యస్.ప్రసాద్ |
| | : | ఎన్.వెంకటేశ్వర్లు |

# తీర్మానాలు

1. సిపిఎస్ రద్దు చేయాలి - ఓపిఎస్‌ని అమలు చేయాలి.
2. ప్రాథమిక పాఠశాల వ్యవస్థను యధాతథంగా కొనసాగించాలి - సమాంతర మీడియంను కొనసాగించాలి.
3. మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి
4. గిరిజన పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలి
5. బోధనకు ఆటంకంగా వున్న యాప్‌లను రద్దు చేయాలి
6. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి - విద్యార్థుల బోధనకు ఆటంకం లేకుండా చూడాలి.
7. అశుతోష్ మిశ్రా కమిటీ సిఫార్సులను అమలు చేయాలి.
8. ధరల పెరుగుదలను నియంత్రించాలి.
9. ఉన్నత పాఠశాలల సమస్యలు పరిష్కరించుకోవాలి.
10. మార్చి 28,29 దేశవ్యాప్త సమ్మెను బలపరుద్దాం.
11. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదంపై పోరాడాలి.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

"ఐక్యఉపాధ్యాయ" మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

"ఐక్యఉపాధ్యాయ" యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తి వారివీధి, గవర్నరుపేట, విజయవాడ. 520002.

ఇ-మెయిల్ **:ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు. - సంపాదకవర్గం

## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| విడి పత్రిక | రూ. | 15.00 |
| సంవత్సరం చందా | రూ. | 150.00 |
| 2 సం॥ల చందా | రూ. | 275.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 650.00 |
| దశాబ్ది చందా (10 సం॥లు) | రూ. | 1250.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |







# ఆహ్వానసంఘం నుండి స్వాగతోపన్యాసం

## డా॥ యం.గేయానంద్

ప్రారంభ బహిరంగ సభకు అధ్యక్షత వహిస్తున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు గారు, పిడిఎఫ్ గా ఉన్న ప్రియతమ ఎమ్మెల్సీలూ, గౌరవ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఈ చరిత్రాత్మక ఆర్ట్స్ కాలేజి మైదానంలో జరుగుతున్న ఈ సభలో పాల్గొంటున్న, రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి వచ్చిన యుటిఎఫ్ సభ్యులూ, కార్యకర్తలు, రాష్ట్ర నాయకులూ జిల్లాలోని ప్రజాసంఘాల

**నాయకులారా! శ్రేయోభిలాషులారా! ప్రజలారా!**

అందరికీ ఈ ప్రారంభసభకు, మూడు రోజుల విద్య, వైజ్ఞానిక సభలకు మనఃపూర్వకంగా స్వాగతం పలుకుతున్నాను. ఉపాధ్యాయ, ఉద్యోగ ఉద్యమ క్షేత్రాల నుండి తాజాతనంతో విచ్చేసిన మధ్యతరగతి పోరాట యోధులందరికీ అనంతపురం అభినందనలు తెలియ జేస్తున్నది. రెండు కాబోతున్న ఈ ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న, బహుశా చివరి పెద్ద బహిరంగ సభేమోయిది. ఒక భవిష్యత్తుకు ఆహ్వానం పలుకుతున్న చరిత్రాత్మక మహాసభయిది.

అనంతపురం అంటేనే కరువులు గుర్తొస్తాయి. విఫలమవుతున్న వ్యవసాయాలు, రాని వర్షాలు, తీరని అప్పులు, రైతుల ఆత్మహత్యలు కనిపిస్తాయి. దేశంలోని అత్యంత తక్కువ వర్షం పడే రెండోప్రాంతం అనంతపురం జిల్లానే. ఎడారీకరణ జరిగి, ఇసుకమేటలు విస్తరించే నేలలు, ఎడారుల్లో కన్పించే ఉష్ణోగ్రతా మార్పులూ ఇక్కడ కన్పిస్తాయి. ఆశావహదృష్టితో బతికేజనం, పక్కవాడు బాధపడుతుంటే ఆదుకొనే సంఘీభావం, వ్యవస్థలతో పోరాడే చైతన్యం ఇక్కడ నిరంతరం ప్రవహిస్తూ వుంటుంది.

ఈ జిల్లా భౌగోళిక స్వరూపానికి ఒక పాలనా యూనిట్ గా జిల్లాకూ 200 సంవత్సరాలకు పైగా (1792 నుండి) చరిత్ర వుంది. ఇక్కడి ప్రజల జీవన గతిని, చరిత్రనూ ప్రభావితం చేయగల ఒక పెద్ద మార్పు, జిల్లా విభజన రూపంలో ఇప్పుడు జరగనుంది. వందల సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో కన్పించిన మతసామరస్యం, సంఘీభావ చైతన్యం, రెండు కొత్త జిల్లాలలోనూ వెల్లి విరియాలని అందరం ఆకాంక్షిస్తున్నాం.

ఈ ప్రాంతానికి 2300 సంవత్సరాల పైనే చరిత్ర వుంది. సుప్రసిద్ధమైన అశోకుడి ఎర్రగుడి శిలాశాసనాలు గుత్తికి పక్కనే ఉన్నాయి. అప్పటి సామాజిక, నైతిక జీవితాలకు సూచికలివి.

క్రీ.పూ. 3వ శతాబ్దానికే బౌద్ధం ఇక్కడ ఉండి ఉండాలి. క్రీ.శ. ఒకటవ శతాబ్దానికి ఇక్కడి ప్రజలు జైనమతావలంబీకులు ప్రఖ్యాత జైనమతాచార్యుడు కొనకుందనాచార్యుడు కొనకండ్లలోనే నివసించాడు. శాతవాహనులు చేసిన రోమ్ వ్యాపారానికి అవసరమైన వనరులు కొన్ని అయినా ఇక్కడినుంచి వెళ్ళివుండాలి. మొదట్లో శైవం, ఆ తరువాత వైష్ణవం ఇక్కడికి వచ్చాయి. 10వ శతాబ్దానికి ముందే, ఇప్పటి పరిగి, హేమావతి ఒక విశాల ప్రాంతానికి రాజధానులుగా వివిధ సమయాలలో ఉన్నాయి. ఆ విశాల ప్రాంతంలో ఇప్పటి బెంగళూరు కూడా ఉండేది. ఆనాటి నొలంబశిల్పం ఒక విలక్షణ మైన, సౌందర్య పూరితమైన శిల్పశాఖగా రూపుదిద్దుకొంది. విజయనగర సామ్రాజ్య కాలాలలో (14,15,16 శతాబ్దాలు) పెనుగొండ ఒక రాజకీయ కేంద్రంగా ఉంది.

హంపి పతనం తరువాత రాజధానిగా ఉంది. ఆ కాలంలోనే (12వ శతాబ్దం) సూఫీలు (బాబయ్య దర్గా, పెనుగొండ) పర్షియా నుండి ఇక్కడికి వచ్చారు. ఒక విశిష్టమైన, సమ్మిళితమైన, సహనపూరితమైన సంస్కృతి ఈ ప్రాంతంలో వందల ఏళ్ళనాడే వుంది. బ్రిటీష్ వాళ్ళు వచ్చిన తరువాత వచ్చిన రైల్వేలు (1886), మిషనరీలు (1715), ఉన్నత విద్యలు (1916, ఆర్ట్స్ కాలేజి) ప్రజల్లో మరిన్ని కొత్త ఆలోచనలకు పునాదులు వేశాయి. కానీ ఇంతటి చరిత్రా, ఈనాటి వెనుకబాటుతనం ముందు వెలవెలబోతుదున్నది. గుత్తి, పెనుగొండ, రాయదుర్గం కోటలు, ఏకశిలా నిర్మిత లేపాక్షి బసవయ్యా, తిమ్మమ్మ మర్రిమాను ఆనాటి ఆనవాళ్ళుగా మిగిలాయి.

స్వాతంత్ర్యోద్యమం కాలంలో అనంతపురం జిల్లా సముచిత పాత్ర వహించింది. ఉప్పు సత్యాగ్రహం (1930), గాంధీజీ పర్యటన, క్విట్ ఇండియా ఉద్యమం (1942 – ఆర్ట్స్ కాలేజిలో కెమిస్ట్రీ ల్యాబ్ దగ్గం), కరువు క్యాంపులు (1942 %--%43), భూ ఆక్రమణ ఉద్యమాలు (1946), రాజధాని కర్నూలుకు ఆకలి / కరువు యాత్ర (1954), – ఇలా ఎన్నో ఉద్యమాలు ఆనాడు జరిగాయి. 21వ శతాబ్దంలో కూడా కరువు యాత్రలు, గంజి కేంద్రాలూ నదీ జలాల ఉద్యమాలూ ఈ జిల్లాకు తప్పలేదు. అయితే నూతన తరహా ఉద్యమాలైన – సాక్షరతా ఉద్యమం, జనవిజ్ఞాన ఉద్యమాలు, కళాయాత్రలలో యుటిఎఫ్ సభ్యులతో కలిసి పనిచేశామని చెప్పడం నాకెంతో సంతోషానిచ్చే విషయం. ప్రభుత్వాసుపత్రులలో యూజర్ ఛార్జీల వ్యతిరేక ఉద్యమం, పిహెచ్ సిల ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం లాంటి ఉద్యమాలలో

(తరువాయి 14వ పేజీలో)




# యుటియఫ్ 16వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు

## అధ్యక్షోపన్యాసం

ఉద్యమాల రధసారధి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అనంతపురంలో జరిగిన 16వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు హాజరయిన అందరికీ ఉద్యమ అభినందనలు. ఉద్యమం బలహీనంగా ఉన్నా, వెనకబడిన జిల్లా అని అందరు అనుకొంటున్నా, ఆదరించడంలో, ఆప్యాయత కనపరచడంలో అనంతపురం జిల్లా ఉపాధ్యాయులు, ప్రజలు అగ్రబాగాన ఉన్నారు. మహాసభల నిర్వహణకు కావాల్సిన ఆర్థిక, హార్థిక సహకారం అందించడంలో పెద్ద మనస్సు చాటుకున్నారు. ఈ మహాసభలు ఇంత ఘనంగా ప్రారంభం కావడానికి ప్రజా సంఘాల సహకారం మరువలేనిది. వారం రోజుల నుండి యుటియఫ్ కార్యకర్తలకంటే ఎక్కువ సమయాన్ని కేటాయించి ప్రతి అంశంలో మన:పూర్వక తోడ్పాటు నందించారు. ప్రజా సంఘాల బాధ్యులందరికి ఉద్యమ అభినందనలు.

కొందరికి ఎరుపు అంటే భయం కానీ యుటియఫ్ కార్యకర్తలకు ఎరుపు అంటే ధైర్యం. యుటియఫ్ జెండా రంగు ఎరుపు దాని రెప రెపలు గుండెలనిండా నింపుకొని ఉద్యమానికి ఉగ్రూతలూగడం యుటియఫ్ కార్యకర్తల సొంతం. ఉద్యమాల శకం ముగిసిందని ఒక అధికారి మాట్లాడుతున్నారు. రాష్ట్ర మహాసభల వేదికనుండి ఆ అధికారికి చెప్పదలిచింది ఏమంటే మీకు ఉద్యోగ శకం ముగియ వచ్చు. మీరు అభిమానించే ప్రభుత్వాలకు అధికార శకం ముగియవచ్చు కాని ప్రజా ఉద్యమాల శకం ముగియదు. నిరంతరం ఉద్యమాలు జరుగుతూనే ఉంటాయి. ఉద్యోగ విరమణ చేసినా ఉద్యమంలో కొనసాగుతున్న వారి పేర్లు ఎన్ని పుస్తకాలు వేసినా సరిపోవని తెలిపారు. ఉద్యోగం కంటే ఉద్యమం గొప్పదని సమాజం కోసం నిరంతరం తపించే కార్యకర్తలు యుటియఫ్ సొంతం. ఉన్నత అధికారి తన పని ఏదో ఆ పని చేసుకోవడానికి పరిమితం కావాలని, ఇలా ఉద్యమాలను తక్కువ చేసి మాట్లాడటం తగదు. ఉపాధ్యాయుల క్షేమం కోసం పనిచేయడమే కాదు, ప్రజల కష్టకాలంలో అండగా నిలబడటంలో ముందు బాగాన యుటియఫ్ వుంటుంది.

1990 కాలంలో కరువు సందర్భంగా యుటియఫ్ ఉపాధ్యాయుల సహకారంతో కరువు ప్రాంతాలలో గంజి కేంద్రాలను నడిపిన చరిత్ర వుంది. అలాగే కరోనా రెండు వేవ్‌లోను 4 కోట్లుపైగా ఉపాధ్యాయులందరి నుండి వసూళ్ళు చేసి పేద ప్రజలకు ఆర్థిక సహకారంతో పాటు, 16 ఐసోలేషన్ కేంద్రాలకు ఆర్థిక సహకారం అందించాం.

మట్టిని ప్రేమిండం, మట్టి మనుష్యలను ప్రేమించడం అంత తేలికకాదు. కానీ యుటియఫ్ మట్టి మనుష్యలను ప్రేమించి వారి ఉద్యమానికి ఆర్థిక సహకారం అందించాము. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక ఐక్యత కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము.

సిపిఎస్ రద్దు, 3,4,5 తరగతుల విడదీయడం వద్దు అనే అంశాలపై 16వ రాష్ట్ర మహాసభలో చర్చించి తీర్మానం ఆమోదించుకొని, ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తాం. అశుతోష్ మిశ్రా కమిటీ సిఫార్సులను అమలు చేయాలని మరో ఉద్యమానికి పిలుపునిస్తాము.

అప్రజాస్వామికంగా తెచ్చిన జాతీయ విద్యావిధానం 2020ని కేంద్ర ప్రభుత్వం తెచ్చింది... ఇది అమలు ఐతే కొన్ని వర్గాలు చదువుకు దూరం అవుతారు.. ఈ విధానం అమలు కాకుండా ఉపాధ్యాయులను,ప్రజలను చైతన్యం చేయాలి. అలాగే ఉపా ధ్యాయులు నిరంతరం జరుగుతున్న పరిణామాలను అధ్యయనం చేయాలి. అధ్యయనమే కార్యకర్తలు నికరంగా నిలబడడానికి ఉపయోగ పడుతుంది.ఇదే మన సంఘం ప్రత్యేకత అని చెప్పారు.

ప్రాథమిక పాఠశాల వ్యవస్థను కాపాడుకొందాం. విద్యారంగ ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకిద్దాం. 16వ రాష్ట్ర మహాసభలకు వచ్చిన యుటియఫ్ సభ్యులు, కార్యకర్తలందరు రాష్ట్ర వ్యాపితంగా అందరికి తీసుకొనిపోయి, రాష్ట్ర కమిటీ కార్యక్రమాలను విజయవంతం చేయండి.

# ఆదర్శనేత అప్పారి వెంకట స్వామి




యుటిఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి రాష్ట్ర స్థాయి స్మారకోపన్యాసం మరియు వివిస్ సంస్మరణ సభ మార్చి 27న తూర్పుగోదావరి జిల్లా కాకినాడ లో జరిగింది. ఈ సమావేశానికి యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏవిఎస్ గారి స్ఫూర్తితో సంఘాన్ని నిర్మించాలన్నారు. రాష్ట్రంలోనే పెద్ద సంఘంగా యుటిఎఫ్ ఎదగడంలో ఎవిఎస్ పాత్ర కీలకమైంది అన్నారు. యుటిఎఫ్ ఎదగడంలో, కార్యకర్తలను తయారు చేయడంలో, సమరశీల పోరాటాలు నడపడంలో ఎవిఎస్ చిరస్మరణీయ పాత్రను పోషించారు అన్నారు. ఈ సందర్భంగా "భారత రాజ్యాంగం-సవాళ్లు" అంశంపై పిడిఎఫ్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్సీ కేవీస్ లక్ష్మణరావు స్మారక ఉపన్యాసం చేశారు. కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని ముసాయిదా కమిటీ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 60 రాజ్యాంగాలను తులనాత్మక అధ్యయనం చేసి రాజ్యాంగ రచన చేయడం జరిగిందన్నారు. అందుకనే అంబేద్కర్ ని రాజ్యాంగ నిర్మాత అన్నారని చెప్పారు. ఈ దేశంలోని భిన్నత్వాన్ని పరిరక్షించాలని అంబేద్కర్ అన్నారు అని చెప్పారు. భారతదేశంలో నిర్లక్ష్యం చేయబడ్డ కులాలకు న్యాయం చేయాలని, ప్రాంతాలకు న్యాయం చేయాలని భావించారు. ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగంగా రచించారన్నారు. ఇప్పటికీ భారత రాజ్యాంగానికి అత్యంత ప్రాధాన్యత ఉండదని, రాజ్యాంగాన్ని మార్చడానికి చేసిన ప్రయత్నాలకు ప్రజల నుండివ్యతిరేకత వ్యక్తమైంది అని చెప్పారు. భారత రాజ్యాంగ పీఠిక ప్రపంచంలోని అత్యున్నత పీఠికలో ఒకటి అని, భారత రాజ్యాంగం యొక్క లక్షణాలు పీఠిక లో ఉంటాయని చెప్పారు. రాజ్యాంగ పీఠికలో చెప్పిన లేదా సుప్రీంకోర్టు చెప్పిన లక్ష్యాల మీద దాడి జరుగుతుందని, సమైక్య విధానం పై గత ఏడుసంవత్సరాలుగా దాడి జరుగుతుంది. రాష్ట్రాల హక్కులను హరించడం జరుగుతుందన్నారు. దీనికి ఉదాహరణగా వ్యవసాయ చట్టాలు, జిఎస్టి, పెద్ద నోట్ల రద్దు, ఆర్టికల్ 370 రద్దు వంటివి ఉన్నాయని అన్నారు. రాష్ట్రాల హక్కులను హరించడం అంటే రాజ్యాంగం పై దాడి చేయడమే అని చెప్పారు. రాజ్యాంగంలో లౌకిక విధానం గురించి మత స్వేచ్ఛ గురించి పేర్కొనబడింది అన్నారు. కానీ హిందూత్వ ఆధిపత్యం కోసం సెక్యులర్ విధానం మీద దాడి జరుగుతోంది. మతాన్ని, మతాచారాలను వ్యతిరేకించాల్సిన పని లేదని, మతతత్వాన్ని మతోన్మాదాన్ని వ్యతిరేకించాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మతతత్వ భావాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారు. మరొక అంశం ఆర్థిక సామాజిక న్యాయం ఉండాలని రాజ్యాంగం పేర్కొన్నదన్నారు. కాని ప్రస్తుతం పాలకులు ప్రైవేటీకరణ అమలు చేస్తుండటం వల్ల ఆర్థిక, సామాజిక న్యాయం మీద దాడి జరుగుతోందన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన పది సంవత్సరాలలో 14 సంవత్సరాల బాల బాలికలందరికీ ఉచిత నిర్బంధ విద్య ఉండాలని చెప్పారు. 86 రాజ్యాంగ సవరణ ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా చేసిందని చెప్పారు. కానీ దీన్ని అమలు చేయడానికి ఎనిమిది సంవత్సరాలు పట్టిందన్నారు. కానీ ఇంకా రెండు కోట్ల మంది బడి బయట ఉన్న బాలబాలికలు ఉన్నారని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని చెప్పారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 పూర్తిగా అప్రజాస్వామికంగా ప్రకటించిందన్నారు. హక్కుల మీద జరుగుతున్న దాడుల పట్ల ప్రజలను చైతన్య పరచాలని చెప్పారు. నిబద్ధత కలిగిన కార్యకర్తలుగా సామాజిక స్పృహ అంశాన్ని విస్తృతంగా ఆచరించటం తో పాటు, ప్రజల్లోకి తీసుకెళ్లాలని అదే ఏవిఎస్కు, వివిస్‌కు ఇచ్చే ఘన నివాళి అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జి, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్.యస్. ప్రసాద్, ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు పి.బాబురెడ్డి, సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు ప్రముఖ న్యాయవాది ఏ సత్యప్రసాద్, వి.ఆంజనేయులు తదితరులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మొజు శ్రీనివాసరావు, రాష్ట్ర సహ అధ్యక్షులు ఎ.ఎన్. కుసుమ కుమారి, రాష్ట్ర కోశాధికారి బి.గోపీ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ, లక్ష్మీ రాజా, డి.వి. రాఘవులు, రవీంద్ర మహేష్, ఎ,కృష్ణ సుందర్ రావు, ఎస్.పి.మనోహర్ కుమార్, ఎన్. అరుణ కుమారి కొటేశ్వరప్ప, ఎన్. నవ కోటేశ్వరరావులతోపాటు ఆడిట్ కమిటీ కన్వీనర్ టి ఎస్ ఎల్ మల్లేశ్వరరావు, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.




# దార్శనికుడు మన దాచూరి రామిరెడ్డి



వి.బాలసుబ్రహ్మణ్యం
పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్

తెలుగునాట మన ఉపాధ్యాయ ఉద్యమానిది బహుశా భారత దేశంలోనే ఏ ఒకటి రెండు రాష్ట్రాలకో తప్ప ఎవ్వరికీ లేని ఘనమైన చరిత్ర. వాస్తవానికి భారతదేశ ఉపాధ్యాయ ఉద్యమం. ఇరవయ్యవ శతాబ్దపు ద్వితీయార్థంలో స్వాతంత్ర్యం సంపాదించు కొన్న ఏ దేశాల ఉపాధ్యాయ ఉద్యమానికి తీసిపోనిది. ఈ రెండింటికీ కారణం. సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, ఫ్యూడల్ పెట్టుబడీదారీ ఆధిపత్య శక్తులకు వ్యతిరేకంగా అభ్యుదయ ప్రజాస్వామిక వామపక్ష శక్తులు సుదీర్ఘ కాలం జరిపిన పోరాటాల వారసత్వాన్నిది పుణికిపుచ్చు కోడమే. మొత్తం మానవ జాతి విముక్తి కోసం జరుగుతున్న సామ్యవాద రాజకీయ ఉద్యమాల్లో భాగంగా పీడిత ఉపాధ్యాయ విముక్తిని కూడా చూడగల తాత్విక దృక్పథం వాటికి ఆది నుంచి అలవడ్డమే. అందువల్ల తెలుగునాట 1940వ దశకం నుంచీ సాగిన ఉపాధ్యాయ ఉద్యమాన్ని ఒంటరి ప్రయత్నంగా చూడలేము. అశేష పీడిత శ్రామికవర్గ మెత్తిన పిడికిళ్ళలో మన పిడికిలీ ఒకటి అయినందుకు, అంతర్జాతీయ కార్మికుల పతాకమూ, మన అరుణారుణ పతాకమూ ఒకటే అయినందుకు మనం గర్వపడాలి. ఈ వారసత్వాన్ని ఈతరం మాటిమాటికీ స్మరించుకోవాలి.

ఆది నుంచీ మన ఉపాధ్యాయ ఉద్యమానికి ఒక స్పష్టత ఉంది. అదేమంటే అందరికీ విద్య కోసం, ఉపాధ్యాయుల హక్కుల కోసం మనం చేసే పోరాటానికి తీవ్ర ప్రతిఘటన వుంటుంది. ఇవి రెండూ పాలక ఆధిపత్య శక్తులకు ఏ మాత్రం గిట్టనివి. ఇదొక సుదీర్ఘ పోరాటం. పీడిత జాతి విముక్తితో ముడిపడి వుంది. రెండూ ఒకేసారి మాత్రమే చేరాల్సిన తీరానికి చేరతాయి. దీనికోసం సైద్ధాంతిక నిబద్ధతగల సంఘటిత నిర్మాణం అవసరం. ఈ నిర్మాణంతో మాత్రమే మన పోరు పదును తేలుతుంది. ఈ క్రమంలో త్యాగాలు తప్పనిసరి. అందులోనూ కొందరు సర్వం త్యాగం చెయ్యగలవారు ముందుండటం మరీ తప్పనిసరి.

**తొలినాటి ఉద్యమం**

ఉపాధ్యాయ ఉద్యమ తొలినాళ్ళను ఒక్కసారి స్మరించుకొంటే ఇవన్నీ కళ్ళకు కట్టినట్టు మనకు కన్పిస్తాయి. అసలు సంఘం పెట్టుకోడమే ఆనాడు నిషిద్ధం. బహిరంగ కార్యకలాపాలు మరీ నిషిద్ధం. బడి పంతులు గ్రామ ఫ్యూడల్ శక్తుల కనుసన్నల్లో తప్ప అటూఇటూ కదల్లేని పరిస్థితి. పేరుకు గురు స్థానమే తప్ప పాతగొడుగూ చింపి చొక్కా అతనికి తప్పనిసరి ఆభరణాలు. ఇక ప్రైవేట్ యాజమాన్యాల దాష్టీకం సరేసరి. ప్రభుత్వ విద్య, దానికో సువ్యవస్థ, అందులో గౌరవ ప్రదమైన స్థానం, బతుక్కి ఒక భద్రత ఊహకైనా అందని రోజులవి. చెల్లా చెదరుగా విసిరేయబడ్డ ఈ బడుగు ఉపాధ్యాయులకు కూడా చేతికి ఒక జండాను పట్టుకోవడం సాధ్యమన్న స్పృహ కలికానికి కూడా కనబడని కాలమది.

అందువల్ల మన ఉద్యమం నిర్బంధాల పురిటిట్లోనే పుట్టింది. మన తొలితరం నాయకులు ఉద్యోగాలు వదిలేస్తే తప్ప ఉద్యమాల్లోకి రాలేకపోయారు. ఆ సవాళ్ళని వాళ్ళు అటూ ఇటూ తొణక్కుండా స్వీకరించారు. అష్టకష్టాలూ పడ్డారు. కటిక దరిద్రంతో కాపురం చేసారు. ఒక మధ్య తరగతి ఉద్యమం కోసం ఇంత త్యాగమా అని ఇప్పుడు మనకు కన్పించవచ్చు. అంత కత్తులవంతెన దాటితే తప్ప కదల్లేని రోజులా అన్పించవచ్చు. కానీ అది నిజం. ఒక్కసారి మన ఉపాధ్యాయ చరిత్రని తిరగేస్తే మన తొలినాటి నాయకుల్ని తలుచుకొంటే ఈ నిజం కళ్ళముందు కన్పిస్తుంది.

**మారిన కాలం**

ఈ నేపథ్యాన్ని నెమరేసుకోకుండా రామిరెడ్డి గారిని గురించి మాట్లాడుకోడం అర్థం లేని సంగతి. వాస్తవానికీ వరసలో ఆయన రెండో తరం వాడు. చెన్నుపాటి లాంటి వారేగాదు ఇంకా చాలామంది కొంచెం అటూ ఈ కోవకు చెందినవారు అంతకుముందే నడిచిన బాటలో ఆయన నడిచాడు. కాకుంటే ఆయన కాలం నాటికి చరిత్ర కొత్త మలుపు తీసుకొంది. కొత్త అవసరాల్ని ముందుకు తెచ్చింది. స్వాతంత్ర్యోద్యమ వారసత్వం, ఆదర్శం కనుమరుగుగావడం మొదలైంది. రాజకీయాలు సర్వ భ్రష్టుత్వం పట్టాయి. సంపన్న పెట్టుబడిదారీ వర్గం నిలదొక్కుకొంది. ప్రజా ఉద్యమాలు పలచబడ్డం మొదలైంది. వామపక్ష రాజకీయాల్ని బయట సవాళ్ళతో పాటు అంతర్గత సవాళ్ళూ అతలాకుతలం చేసాయి. వాటి ఐక్యతను దెబ్బతీసాయి. దీని ప్రభావం అన్ని ఉద్యమాలపైనా పడింది.

ఇక విద్యారంగం వ్యవస్థీకృత రూపం తీసుకొంది. ఉపాధ్యాయ వర్గం మధ్యతరగతి రూపాన్ని సంతరించుకొంది. పాఠశాలలు పెరిగాయి. చదువుకోసం డిమాండు కూడా పెరిగింది. వేలాదిమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఒక స్పష్టమైన

వర్గంగా రూపొందారు. తీవ్రమైన పోరాటాలు చేసిన వారసత్వం కూడా వీరికి వుంది. కొత్తగా ఎయిడెడ్ వ్యవస్థ విద్యారంగంలో ఒక ప్రధాన భూమిక నిర్వహిస్తోంది. వాటిలోని ఉపాధ్యాయులు ప్రత్యేక వర్గంగా ఉన్నారు. వారిదొక ద్వితీయ శ్రేణి పౌరసత్వం! ఇక పంచాయతీరాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇద్దరూ భిన్న ధృవాలు. తెలుగువాళ్ళం దేశంలోనే ప్రథమంగా భాషా ప్రయుక్త రాష్ట్రంగా అవతరించిన వాళ్ళం. ఉద్యోగులూ, ఉపాధ్యాయులూ మాత్రం ఆంధ్ర, తెలంగాణాల్లో ఎవరికి వారుగానే ఉండిపోవడం మన పెద్ద బలహీనత. అంత గొప్ప ఉపాధ్యాయ ఉద్యమం కూడా దీన్ని అధిగమించలేకపోయింది. ఇవిగాక క్యాడర్ అస్తిత్వాలు వుండనే వున్నాయి.

**యుటియఫ్ ఆవిర్భావం**

రాజకీయాల్లో సమాజంలో వచ్చిన మార్పులూ, వామపక్ష ఉద్యమాల్లో తలెత్తిన పెడధోరణలూ, చీలికలూ మన ఉద్యమాన్ని కూడా తీవ్రంగానే తాకాయి. ఇదొక పార్శ్వమైతే భిన్న మేనేజమెంట్ల, భిన్న క్యాడర్ల ఉపాధ్యాయులతో పాటు ఆంధ్ర, తెలంగాణా టీచర్లను కూడా ఒక తాటిమీదికి తేవల్సిన చారిత్రక బాధ్యత ముందుకొచ్చింది. ఈ దశలో అనివార్యంగా యుటియఫ్ ఆవిర్భవించింది.

మొదటితరం నాయకులకున్న నిర్బంధాలూ, నిరుపేదరికాలూ, ఇప్పుడు లేకపోవచ్చు. కానీ కొత్త సవాళ్ళు చిన్నవేమీకాదు. అవి ప్రధానంగా రెండు. మొదటిది తెలంగాణా ఆంధ్రప్రదేశ్‌ల ఉద్యమాలు చారిత్రకంగా వేటికవి బలంగా పనిచేస్తుండటంతో ఒకే స్రవంతిలోకి వాటిని తీసుకొని రావడంలోని సంక్లిష్టత. రెండవది ఉమ్మడి ఉపాధ్యాయ ఉ ద్యమంలోంచి విడగొట్టుకోవలసి రావడం. సాధారణ క్యాడర్‌నూ, సగటు ఉపాధ్యాయుడినీ దీనికి ఒప్పించడం చిన్న పనేమీ కాదు. కానీ చరిత్ర తన అవసరాలను తాను అద్భుతంగా తీర్చుకొంటుంది. కాకుంటే దానికెవరో ఒకరు అగ్రగామి పాత్ర పోషించాలి. త్యాగాలకు ఎదురురీతకు సిద్ధపడాలి. ఈ సందర్భంలో నాయకుల ఆదర్శానికి కూడా గొప్ప విలువ ఉంటుంది. యుటియఫ్ తొలితరపు నాయకత్వం ఈ పాత్రను ఎంత గొప్పగా పోషించిందో నిరూపించడానికి కొత్త ఋజువులేమీ అక్కర్లేదు. ప్రస్తుత మన ఉద్యమంకంటే ఏ గీటురాయీ అవసరం లేదు. కానీ ఇదంతా ఒకరిద్దరి ఘనతగా చెప్పలేము. వారినాకాశానికెత్తలేము. నేడు భారతదేశంలోనే యుటియఫ్ అతిపెద్ద, అగ్రగామి ఉపాధ్యాయ సంఘంగా ఎదిగిదంటే అది ఉమ్మడి విజయం. పైనుంచి కిందిదాకా ఎవరి పాత్ర వారు పోషించడంలోని విజయం. అయినా నాయకులుగా వేళ్ళను లెక్కించి చెప్పాలంటే రామిరెడ్డిగారు మొదటి రెండు స్థానాల్లో వుంటాడనేందుకు పెద్ద శషభిషలేమీ అక్కర్లేదు.

మిగతా వచ్చే సంచికలో....

(10వ పేజీ తరువాయి)

## ఆహ్వాన సంఘం నుండి స్వాగతోపన్యాసం

అనంతపురం పౌరసమాజం ఒక ముఖ్యమైన పాత్రలే వహించింది. ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు పుట్టపర్తికి వచ్చినప్పుడు, పోలీసుల నిఘాను ఛేదించుకొని, ట్రేడ్ యూనియన్ రైతు సంఘాలు అడ్డుకొని స్తంభింపజేయడం అంతర్జాతీయ దృష్టిని కూడా ఆకట్టుకొంది. ఇప్పటికీ అనంతపురం జిల్లాలో ఏదో ఒక ఉద్యమమో, ఆందోళనలో, చిన్నదో, పెద్దదో జరుగుతూనే ఉటుంటుంది.

కోవిడ్ సెకండ్ వేవ్ లో ప్రజల, ప్రజాసంఘాల కార్యకర్తల, దాతల భాగస్వామ్యంతో స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన, అనంత పురం కోవిడ్ కేర్ సెంటర్ లో జిల్లా యూటీఫ్ ఒక ముఖ్యమైన పాత్ర నిర్వహించడం గర్వకారణం. యుటిఎఫ్ మహాసభల నిర్వహణ ఆ ఉద్యమ స్ఫూర్తికి ఒక పొడిగింపు.

ఎందరో త్యాగధనులూ, సాహితీమూర్తులూ, సంస్కర్తలూ ఈ జిల్లాను సుసంపన్నం చేశారు. వేమన, నందితిమ్మన ఒకనాటి వాళ్ళయితే, పుట్టపర్తి నారాయణాచార్యులు, విద్వాన్ విశ్వం, రామకృష్ణ సర్దేసాయి తిరుమల రావు, తిరుమల రామచంద్ర, సింగమనేని నారాయణ, ఆశావాది ప్రకాశరావు లాంటి సాహితీమూర్తులెందరో పుట్టారిక్కడ. నీలం సంజీవరెడ్డి, తరిమెల నాగిరెడ్డి, బళ్ళారి రాఘవ, ధర్మవరం రామకృష్ణమాచార్యుడు, కల్లూరి సుబ్బారావు, పప్పూరి రామాచార్యులు, ఇడుకల్లు సదాశివన్, ఘనేనాయక్, ఫెర్రర్ లాంటి మాన్యులు జిల్లావారే! ఆర్డీటీ చేస్తున్న సేవలు, పుట్టపర్తిలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అందిస్తున్న వైద్యం అనితర సాధ్యం.

జిల్లా చరిత్రను చూస్తే ఒక విషయం అర్థమవుతుంది. ఎన్నో వనరులూ (విస్తారమైన భూమి, బంగారు గనులు, వజ్రాలు, ఇనుము, ఇంకా లిథియం లాంటి కొత్త లోహాలు) ఉన్నా, 100 -140 సంవత్సరాల నాడే విద్యాలయాలు, రైల్వేలు, పత్రికలు, లైబ్రరీలు ప్రవేశపెట్టబడినా ఎందుకని ఈ జిల్లా వెనుకబడిపోయింది? చారిత్రాత్మకంగా లభించే జవాబు ఒక్కటే. అది ఒకటి నీళ్ళులేక పోవడం, రెండు పరిశ్రమలు రాకపోవడం, మూడు ప్రభుత్వాల నిర్లక్ష్యం.

అందుకే మీ అందరి మద్దతూ ఈ ప్రాంతానికి కావాలి. ఒకరికొకరం సంఘీభావంగా నిలబడాలి. అందుకు ఈ యుటిఎఫ్ మహాసభలు కూడా స్ఫూర్తి నివ్వాలని కోరుకొంటున్నాను. ఏర్పాట్లలో చిన్న చిన్న పొరపాట్లు ఉంటే మమ్మల్ని మన్నించాలని విన్నపం.

సమాజంలో ఫాసిస్టు నియంతృత్వ పోకడలు, నూతన విద్యా విధానం పేరుతో ప్రజల్ని వెనుక్కు మళ్ళించే విధానాలు, మత రాజకీయాల ప్రాబల్యం (ఉక్రెయిన్ లాంటి యుద్ధాలు, కోవిడ్ ఉప్పెనలు) తీవ్రమైన ఆర్థిక అసమానతలు, దొరకని ఉద్యోగాలు, పెరిగే ధరలు, కెమెట్ ఛేంజ్ – ఇవన్నీ మన జీవితాలలో తీవ్రమైన అనిశ్చితిని తెచ్చిపెడుతున్నాయి. సామాజిక సంక్షోభాలకు కారణమవుతాయి. ఈ నేపథ్యంలో జరుగుతున్న యుటిఎఫ్ మహాసభలు జయప్రదం కావాలని ఆశిస్తూ, తగిన నిర్ణయాలు తీసుకోసుకోవాలని కోరుకుంటూ సెలవుతీసుకొంటున్నాను.






# సిపిఎస్ రద్దుకై పోరుగర్జన

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ సభ




సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు సి.పి.ఎస్. రద్దు చేయాలని, సిపిఎస్ రద్దు మినహా ఎలాంటి రోడ్డు మ్యాప్ అంగీకరించమని నినదిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏప్రిల్ 3న తిరుపతిలో పోరుగర్జన నిర్వహించింది.

సమావేశానికి ముందు వేలాదిమంది ఉపాధ్యాయులతో తిరుపతి లో భారీ ర్యాలీ జరిగింది. యు.టి.ఎఫ్ రాష్ట్ర నాయకత్వం, పిడిఎఫ్ ఎమ్మెల్సీల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ ఎస్.వి. హైస్కూల్, మహతి ఆడిటోరియం పక్కనుండి పంచముఖ ఆంజనేయ స్వామి జంక్షన్, గాంధీ రోడ్డు, నాలుగుకాళ్ల మండపం, గోవిందరాజ స్వామి కోనేరు గ్రూప్ థియేటర్లు, ఆర్టీసీ బస్టాండ్, డి.ఆర్ మహల్, అండర్ బ్రిడ్జి, రైల్వే ట్రాక్ పక్కనుండి ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్ వరకు ర్యాలీ జరిగింది. తిరుపతి రోడ్లన్నీ ఎరుపెక్కాయి, సి.పి.ఎస్. రద్దు చేయాలనే డిమాండ్‌తో తిరుపతి దద్దరిల్లింది.

ర్యాలీ అనంతరం జరిగిన బహిరంగ సభకు **యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు** అధ్యక్షత వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు అయ్యే వరకు యుటియఫ్ పోరాటం కొనసాగిస్తుందన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి ధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి మాట తప్పటం పట్ల నిరసన వ్యక్తం చేసారు. సిపిఎస్ అమలులోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు యుటియఫ్ సిపిఎస్ రద్దుకోసం పోరాడుతూనే వుందని భవిష్యత్తులో కూడా ఆ పోరాటం మరింత తీవ్రంచేసి సిపిఎస్ రద్దు చేసే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేసారు.

**ముఖ్య అతిథిగా హాజరైన దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘం సహాధ్యక్షులు ఇళంగోవన్** మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలనే ఉద్యమం దేశ వ్యాప్తంగా ఊపందుకుంటోదన్నారు. బిజెపి అనుబంధ సంస్థ బిఎంఎస్ సంఘం కూడా సిపిఎస్ రద్దు చేయాలని కోరుతోందన్నారు. దేశంలో పశ్చిమ బెంగాల్‌లో మాత్రమే వామపక్ష ప్రభుత్వం ఉన్నప్పుడు అనుసరించిన పాత పెన్షన్ విధానమే నేటికీ కొనసాగుతోందన్నారు. తమిళనాడులో పాత పెన్షన్ కోసం కసరత్తు ప్రారంభమయిందని, ఉద్యమ సెగ ఫలితంగా రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు పాత పెన్షన్ అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్నికల వాగ్ధానాన్ని ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. ఉద్యోగులు, కార్మికులు ఏకతాటిపైకి వచ్చి పోరాడితే ప్రభుత్వం ........ తప్పదన్నారు.

**పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం** మాట్లాడుతూ ఉద్యోగుల, కార్మికుల సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసన మండలిలో ప్రస్తావిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్నారు.

**ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు** మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన వారం రోజులలోగా సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నమ్మి అధికారమిచ్చిన లక్షలాది గొంతులు ఈ రోజు ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నాయన్నారు. సిపిఎస్ రద్దు ప్రక్కనపెట్టి రోడ్‌మ్యాప్ ఇస్తామని చెపితే యుటియఫ్ ప్రభుత్వాన్ని రోడ్లమీదకు తెస్తుందని హెచ్చరించారు. సిపిఎస్ రద్దు కాక ఏదో పరిష్కారమంటే అంగీకరించమని అన్నారు. సిపిఎస్ ఉద్యమం మరింత ఉధృతమవుతుందన్నారు. కార్పొరేట్ శక్తుల ... పాలకులు ఈ పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చారన్నారు.

**పిడిఎఫ్ డెప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు** మాట్లాడుతూ యుటియఫ్ పోరాటలకి, కార్యాచరణకు పిడిఎఫ్ మద్దతు తెలియజేస్తుందని, వాటిలో పాల్గొంటామని అన్నారు. శాసన మండలి లో వాయిదా తీర్మానం యిచ్చి సిపిఎస్ 3 గంటలు నిలబడి నిరసన తెలియజేసామన్నారు. పెన్షన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితాలో ఉంది. సమాఖ్య విధానంలో రాష్ట్రాలు వెనకకు వచ్చే అవకాశం ఉంది. సిపిఎస్ పరిధిలోకి 3 లక్షల కుటుంబాలు .......... నాటికి వస్తాయి. ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించాలి. ముఖ్యమంత్రి రాజకీయ నిర్ణయం తీసుకొని సిపిఎస్ రద్దు చేయాలి. మన ఉద్య మాల ద్వారా తెచ్చే ఒత్తిడి ద్వారానే సిపిఎస్ రద్దు చేస్తుంది. యుటియఫ్ దిక్సూచిగా ఉండి ఉద్యమం కొనసాగాలి.

**(తరువాయి 18వ పేజీలో)**



# ఉక్రెయిన్ యుద్ధం వెనుక

వి. రాంభూపాల్
అనంతపురం

ఉక్రెయిన్‌పై రష్యా సైన్యాలు సుమారు నెలరోజులకు పైగా దాడులు చేస్తూనే వున్నాయి. అలాగే ఈ రెండు దేశాలు ఇప్పటికే ఐదు దఫాలుగా చర్చలు జరిపాయి. ఇంకా ఘర్షణలు, చర్చలు కొనసాగే అవకాశాలే వున్నాయి. సహజంగానే ఒక దేశం మరో దేశం పై దాడి చేయడాన్ని ఈ ఆధునిక కాలంలో ఏ ఒక్కరం అంగీకరించలేము. ఆ దృష్ట్యా ఉక్రెయిన్ పై రష్యా చేస్తున్న యుద్ధం, అందులో జరుగుతున్న ప్రాణ, ఆస్థి నష్టం పట్ల ప్రజల్లో వ్యతిరేకత, నిరసన వ్యక్తమవుతున్నాయి. అలాగే మన దేశ వైఖరి, పొరుగున వున్న పాకిస్థాన్, చైనా దేశాల వైఖరి ఒకే కరంగా వుండడం, అమెరికా మన దేశాన్ని వివిధ రూపాల్లో ప్రభావితం చేయడానికి, బెదరించడానికి చేస్తున్న ప్రయత్నాలు చూస్తూనే వున్నాము. పైపై సంఘటనలను బట్టి నిర్ధారణలకు రావడమంటే అసలు విషయాలనుండి వైదొలగడమే. వాస్తవాల గురించి మాట్లాడకపోతే, అవాస్తవాలను అంగీకరించడమే. అందుకే రష్యా, ఉక్రెయిన్ ఘర్షణలను లోతుగానే పరిశీలించాలి.

### యుద్ధానికి ఏమిటి కారణం?

రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధ పరిస్థితి ఎందుకు ఏర్పడింది. 1991కి పూర్వం యునైటెడ్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్ గా రష్యా వుండేది. సుమారు 15 జాతుల దేశంగా రష్యా చాలకాలం వర్ధిల్లింది. అయితే సోషలిస్టు వ్యవస్థకు తగిలిన ఎదురుదెబ్బల ఫలితంగా ఆ దేశంలో అప్పటి ఐక్యంగా వున్న అనేక జాతులు తమ రాజ్యాంగం ప్రకారం విడిపోయే హక్కును ఉపయోగించుకొని విడిపోయాయి. అలా విడిపోయిన భాగమే ఇప్పుడు మనం చూస్తున్న ఉక్రెయిన్ దేశం. 2021 వరకు రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య ఘర్షణ పరిస్థితులు పెద్దగా లేవు. క్రమంగా ఈ రెండు దేశాల మధ్య పరస్పర సహకారం కూడా పెరిగింది. అయితే ప్రస్తుత ఉక్రెయిన్ అధ్యక్షుడు పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆదేశ వైఖరి మారింది. అమెరికా ప్రోత్సాహంతో రష్యాపై కాలు దువ్వడం ప్రారంభమైంది. ఉక్రెయిన్ ను ఆధారం చేసుకొని రష్యా కు అతిసమీపంలో తన సాయుధ దళాలను పెట్టుకొని ఆ దేశాన్ని నియంత్రించాలన్నది అమెరికా ఎత్తుగడ. ఇందులో భాగమే అమెరికా నాయకత్వంలోని సాయుధదళాల 'నాటో' కూటమిలో చేర్చుకోవాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు నాటోను కోరడం, అందుకు రష్యా అభ్యంతరం చెప్పడం, అమెరికా కుట్రలకు పాల్పడడం, చివరికి నేటి ఉక్రెయిన్ వినాశానికి కారణమైంది. ప్రస్తుతం నాటో లో చేరనని ఉక్రెయిన్, తమ కూటమిలో చేర్చుకోమని నాటో దేశాలు ప్రకటించాయి. ఈ మార్పు చిత్తశుద్ధి తో కూడినదా? అనివార్యమా?.

### చమురు వ్యాపారంలో ఆధిపత్యం కోసం అమెరికా

ఉక్రెయిన్ ను నాటోలో చేర్చుకొని రష్యాను ఎందుకు నియంత్రించాలని అమెరికా అనుకుంది? చమురు ఉత్పత్తి చేసే దేశాలను తమ కనుసన్నల్లో పెట్టుకొని అంతర్జాతీయ వ్యాపారాన్ని నియంత్రించి లాభపడడం, తనను కాదంటే పొరుగుదేశాల మధ్య యుద్ధ పరిస్థితులను సృష్టించి ఆయుధాల వ్యాపారం చేసుకోవడం అమెరికా వైఖరి. రష్యానుండి సరఫరా అయ్యే చమురు, సహజవాయువు మీద పశ్చిమ యూరప్ దేశాలు ఎక్కువగా ఆధారపడి ఉన్నాయి. ఇందులో అమెరికాకు మిత్రదేశాలుగా వున్న ఫ్రాన్స్, జర్మనీలతో సహా అనేక దేశాలు వున్నాయి. ఈ వ్యాపార లావాదేవీలలో ఈ దేశాలు రష్యాకు మరింత సన్నిహితం అయ్యే అవకాశం వుంది. అంతేకాదు ఈ వ్యాపారంలో రష్యా లాభపడుతుంది. ఈ రెండు అమెరికాకు మింగుడుపడని అంశాలు. అందుకే ఈ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని రష్యాపై ఆంక్షలు విధించింది. ప్రపంచవాణిజ్య ఒప్పందాన్ని ఉల్లంఘించి అమెరికా ఈ ఆంక్షలు ప్రకటించింది.

అయితే పశ్చిమ యూరప్ దేశాలకు 40శాతం చమురు, సహజవాయువు రష్యా నుండి ఎగుమతి అవుతుంది, అమెరికా ఆంక్షలను అమలు చేస్తే ఈ దేశాల ప్రజలు తీవ్ర పరిస్థితులను ఎదుర్కొంటారు. అందుకని ఈ ఆంక్షలు ఆదేశాలు అమలు చేయడంలేదు. అమలు చేయాలని ఒత్తిడి తెచ్చిన పట్టించుకునే పరిస్థితి లేదు. రోజుకు 50లక్షల బ్యారెళ్ళ ముడిచమురును రష్యా ఎగుమతి చేస్తుంది. ఇదే ఆ దేశపు ప్రధాన ఎగుమతి సరుకు.

### అప్పుల ఊబిలో ఉక్రెయిన్

అమెరికా అధ్యక్షుడు తాజాగా ఉక్రెయిన్ కు 800 మిలియన్ డాలర్ల మిలిటరీ సహాయం ప్రకటించాడు. గత 15 నెలల కాలంలో ఉక్రెయిన్ కు అమెరికా రెండువందల కోట్ల డాలర్లు ఇచ్చింది. దేశంలో కార్మికులకు వేతనాల కోత పెడుతూ, ఉపాధి అవకాశాలను కుదిస్తున్న అమెరికా, ఉక్రెయిన్ ఇంత ఉదారంగా సహాయం చేయడం వెనుక వున్న కారణాలు అర్థం చేసుకోలేనివి

(తరువాయి 18వ పేజీలో)

# 11వ పిఆర్‌సిలో సెలవు సౌకర్యాలు



TSLN మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

11వ పిఆర్‌సిలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి వివిధ సెలవులకు సంబంధించి జిఓ ఎంఎస్ నం. 33 ఆర్థిక; తేదీ. 08. 03. 2022 ద్వారా ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది. వాటిని పరిశీలిద్దాం.

ఈ ఉత్తర్వులు 01. 01. 2022 నుండి అమలులోకి వస్తాయి.

1. **దత్తత సెలవు :**

ఎ) మహిళా ఉద్యోగులు బిడ్డను దత్తత తీసుకున్నప్పుడు 180 రోజులు ఈ సెలవును మంజూరు చేస్తారు. ఈ సెలవు వర్తించే షరతులు.

1. దత్తత సమయానికి బ్రతికి ఉన్న పిల్లలు ఇద్దరుకన్నా తక్కువ ఉండాలి.
2. దత్తత తీసుకునే సమయంలో బిడ్డ వయస్సు ఒక సం॥లోపు ఉండాలి.
3. ఈ సెలవు కాలంలో సెలవు ముందు రోజు జీతమును చెల్లిస్తారు.
4. ఈ సెలవుతో ఇతర సెలవులను కలిపి వాడుకోవచ్చు.
5. ఈ సెలవును కొనసాగింపుగా లీవ్ నాట్ డ్యూ, కమ్యూటెడ్ సెలవు, 60 రోజుల వరకు వైద్య ధృవ పత్రము అవసరం లేకుండానే మంజూరు చేస్తారు.
6. ఈ సెలవును, ఇతర సెలవులతో కలిపి గరిష్టంగా ఒక సంవత్సరం వరకు వినియోగించుకోవచ్చును.
7. దత్తత తీసుకొనే బిడ్డ వయస్సు నెలలోపు ఉన్నట్లయితే సంవత్సరం వరకు, బిడ్డ వయస్సు 6 నుండి 7 నెలలోపు ఉంటే 6 నెలల వరకు, బిడ్డ వయస్సు 9 నెలల నుండి 10 నెలలలోపు ఉన్నట్లయితే 3 నెలల వరకు సెలవును వినియోగించు కోవచ్చు.

బి. **పురుష ఉద్యోగులకు :**

ఒంటరి పురుష ఉద్యోగులు (అవివాహితులు / భార్య చనిపోయిన వారు, విడాకులు పొందిన వారు) బిడ్డను చట్టబద్ధంగా దత్తత తీసుకు న్నప్పుడు బిడ్డకు 6 నెలల వయస్సు వచ్చేలోపు 15 రోజులు పితృత్వ సెలవును వాడుకోవచ్చు.

2. **శిశు సంరక్షణ సెలవు (చైల్డ్‌కేర్ లీవు) :**

గతంలో 60 రోజులు ఉన్న శిశు సంరక్షణ సెలవును ఈ ఉత్తర్వుల ద్వారా 180 రోజులకు పెంపుదల చేసారు. ఈ సౌకర్యం ఒంటరి పురుష ఉద్యోగులకు (అవివాహితులు / భార్య చనిపోయిన వారు, విడాకులు పొందిన వారు) కూడా వర్తింపజేయడం జరిగింది. దీనికి షరతులు...

1. ఈ సెలవును ఇద్దరు పిల్లల వరకు వినియోగించు కోవచ్చు.
2. పిల్లల వయస్సు 18 సం॥ల వరకు సర్వీసు మొత్తంలో ఎప్పుడైనా వాడుకోవచ్చు. డిజేబుల్డ్ పిల్లలైతే 22 సం॥ల వరకు వినియోగించు కోవచ్చు.
3. ఈ సెలవుతో క్యాజువల్, స్పెషల్ క్యాజువల్ సెలవు మినహా మిగిలిన సెలవులతో కలిపి వాడుకోవచ్చు.
4. ఎల్‌టిసి సమయంలో ఈ సెలవు వాడుకొనరాదు.
5. ప్రొబేషన్ పీరియడ్‌లో కూడా ఈ సెలవు వాడు కోవచ్చు. అయితే ఆ మేరకు ప్రొబేషన్ పొడిగించ బడుతుంది.

3. **దివ్యాంగులైన ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ సెలవు:**

ఆర్థోపెడిక్ దివ్యాంగులైన ఉద్యోగులకు కృత్రిమ అవయవాల మార్పిడి కోసం సంవత్సరానికి 7 రోజులు స్పెషల్ క్యాజువల్ సెలవు మంజూరు చేయబడింది.

4. **ప్రత్యేక వ్యాధులకు ఎక్స్‌గ్రేషియా :**

నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, లాస్ట్ గ్రేడ్ ఉద్యోగులు క్షయ / కుష్టు / క్యాన్సర్ / మానసిక జబ్బులు / గుండె విభాగాలు / కిడ్నీ విఫలం కొరకు చికిత్స తీసుకొనే సందర్భంగా జీత నష్టపు సెలవు పెట్టుకొన్న ప్పుడు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయబడుతుంది. దీనికి సంబంధించి

1. నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకు మూలవేతనం రూ. 35, 570 వరకు గల వారికి 11,560 నుండి 17,780 వరకు మంజూరు చేస్తారు.
2. లాస్ట్‌గ్రేడ్ ఉద్యోగులందరికి 10,000 నుండి 15,000 వరకు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయబడుతుంది.

**గమనిక :** ఎక్స్‌గ్రేషియా కొరకు పెట్టుకొనే జీత నష్టపు సెలవును ఉద్యోగి ఖాతాలో సంపాదిత, అర్ధజీతపు సెలవు అయిపోయిన తరువాత మాత్రమే అనుమతిస్తారు.

(15వ పేజీ తరువాయి)

## సిపిఎస్ రద్దుకై పోరుగర్జన

మరో **పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ** మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేస్తారో గద్దె దిగుతారో పాలకులు తేల్చుకోవాలన్నారు. మాట తప్పం మడం తిప్పనని చెప్పే ముఖ్యమంత్రి ఈ విషయంలో మాట తిప్పా రన్నారు. ప్రభుత్వానికి వణుకు పుట్టేలా ఉద్యమాలు ప్రతి ఉపాధ్యా యుడు పోరాటంలో పాల్గొనాలన్నారు. పోరాటాల తీవ్రత పెరిగితేనే సిపిఎస్ రద్దవుతుందని అన్నారు. మన శక్తి మరింత పెంచుకోవా లన్నారు. యుటియఫ్ ప్రకటించిన బైక్ జాతాలో ఆసాంతం పాల్గొంటానని ప్రకటించారు. వజ్ర సంకల్పంతో పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు పి.బాబురెడ్డి** మాట్లాడుతూ రాజకీయ నిర్ణయం ద్వారానే సిపిఎస్ రద్దవుతుంది. మనం చేసిన పోరాటాల ఫలితంగానే అన్ని పార్టీలు వారి ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాల్సిన పరిస్థితి వచ్చింది. కార్పొరేట్ల పక్షంగానే ఉంటున్న ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పట్ల స్పందిం చడం లేదు. సిపిఎస్ రద్దయ్యేవరకు పోరాటం కొనసాగాల్సిందే. ఢిల్లీలో జరిగిన రైతుల పోరాటం స్ఫూర్తిగా పోరాడాలి.

**పిడిఎఫ్ ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులు రెడ్డి** మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకోసం అవసరమైతే నిరవధిక నిరాహారదీక్షకు పూనుకోవాలని అన్నారు. సిపిఎస్ అంతమే మన పంతంగా జరిగే పోరాటం విజయ వంతం అయ్యే విధంగా రూపొందించాలి. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి. క్షేత్ర స్థాయిలో జరిగే ఉద్యమాలను ప్రతిబింబించే విధంగా శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పోరాడుతున్నట్లు తెలిపారు. సిపిఎస్‌కు అంతం పలికే వరకు యుటియఫ్ జరిపే పోరాటంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలం పాల్గొంటామని తెలిపారు. **రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు** మాట్లాడుతూ సిపిఎస్ రద్దయ్యేవరకు పోరాటం కొనసాగుతుం దన్నారు.

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్** మాట్లాడుతూ మార్చి 31లోగా రోడ్‌మ్యాప్ ప్రకటిస్తామని చెప్పే ముఖ్యమంత్రి మాట తప్పారన్నారు. మన పోరాటంలో మనతో కలిసి వచ్చే వాళ్ళని కలుపుకు పోతామన్నారు. మనం ప్రారంభించిన ఉద్యమాన్ని సిపిఎస్ రద్దయ్యేవరకు కొనసాగిస్తామన్నారు. ఏప్రిల్ 18వ తేదీ నుండి పోరాట కార్యాచరణను ప్రకటించారు. ఏప్రిల్ 18వ తేదీ నుండి రాష్ట్ర నలుమూలల నుండి 4 జాతాలు బయలుదేరి 25వ తేదీన విజయవాడ చేకుంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, ఎ.ఎన్. కుసుమ కుమారి, కోశాధికారి బి.గోపీమూర్తి, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజా, జి.ప్రభాకరవర్మ, ఎ.కృష్ణసుందరరావు, ఎస్.ఎస్. నాగమణి, వి.మహేష్, ఎన్.నాగమణి, టి.రఘుపతిరెడ్డి, సిహెచ్. రవీంద్ర, ఎస్.పి.మనోహర్‌కుమార్, డి.వి.రాఘవులు, ఎస్.మురళీ మోహన్, ఎన్.అరుణకుమారి, ఎస్ఎస్ నాయుడు, ఎన్. నవ కోటేశ్వరరావు, వి.కోటేశ్వరప్ప, ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్. ఎన్.మల్లేశ్వరరావు, జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, ఉపాధ్యా యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ☯

(16వ పేజీ తరువాయి)

## ఉక్రెయిన్ యుద్ధం వెనుక

కావు. అమెరికా బడ్జెట్ లో ఉక్రెయిన్ కోసం 350 కోట్లను కేటాయించారు. అంటే వారికి ఉచితంగా ఇస్తారని కాదు! అక్కడ ఘర్షణ వుంటే ఆయుధాలు కావాలి. ఆ ఆయుధాలను తానే అమ్మాలి. అవి కొనాలంటే ఉక్రెయిన్ దగ్గర డబ్బులు వుండాలి. డబ్బులు వుండాలంటే తానే అప్పు ఇవ్వాలి. అందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేయాలి. యుద్ధట్యాంకులను ధ్వంసంచేసే 2,600 జావెలిన్ (ఈటె) క్షిపణులను ఉక్రెయిన్ మిలటరీకి అమెరికా సరఫరా చేసింది. ఇంత కుతంత్రాలతో వ్యాపారం చేసే దేశం ఉ క్రెయిన్ లో శాంతి ఏర్పడాలని కోరుకుంటుందని ఆశించడమంటే అంతకంటె అమాయకత్వం వుంటుందా?

### పెరుగుతున్న ప్రతిఘటన

ప్రపంచమంతా తన ఆధిపత్యంలో వుండాలనే అమెరికా వైఖరికి ప్రతిఘటన పెరుగుతుంది. వ్యాపార దోపిడిలో భాగంగా సామ్రాజ్యవాద దేశాలనుండే కాదు, మాజీ, ప్రస్తుత సోషలిస్టు దేశాల నుండి ఈ ప్రతిఘటన ఈ కాలంలో పెరుగుతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థకు ఎదురులేదని గత ముప్పై సంవత్సరాలుగా బాజా వాయించుకున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా వున్నాయి. అమెరికాను అనేక విధాలుగా బలపరుస్తున్న భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాలు ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా వైఖరికి భిన్నంగా వ్యవహరిస్తున్నాయి, తనకు మిత్ర దేశాలుగా వున్న నాటో దేశాలు, ఫ్రాన్స్, జర్మనీ లాంటి దేశాలు అమెరికా మాటకంటే తమ దేశ ప్రయోజనాలను చూసుకుం టున్నాయి. అనేక రకాల ఆంక్షలు, దుష్ప్రచారాలు చేస్తు చైనాను నియంత్రించే ప్రయత్నం చేస్తున్న అమెరికాకు ఉక్రెయిన్ యుద్ధంలో తన మాటకంటె చైనా మాటకే విలువ పెరిగడం మింగుడుపడని పరిణామంగా మారింది.

అయితే జంతువులను చంపి తిని బ్రతికే క్రూర జంతువు సాధు జంతువుగా మారడం ఎలా సాధ్యం కాదో, అమెరికా వైఖరిలో మార్పు ఆశించడం అంతే అసాధ్యం. లాభం అనే దోపిడి మీద ఆధారపడిన వ్యవస్థలో ఆ దోపిడిని రద్దు చేయకుండా విశ్వశాంతి ఏర్పడదు. అందుకు కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపా ధ్యాయ ఐక్య పోరాటలే మార్గం, అలా నిర్మించబడే వ్యవస్థే శ్వాశత పరిష్కారం. ☯

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

**"ఐక్యఉపాధ్యాయ"** కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బంది గా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **– సంపాదకవర్గం**

# దార్శనికుడు డా॥ అంబేడ్కర్



డా॥ అంబేధ్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి గొప్పవక్త, లోతైన రచయిత, పేరు గన్న సంపాదకుడు ఆయన శైలిలో గాఢత, విశ్లేషణ బలంగా ఉంటాయి. విద్యా సంపన్నుడైన ఆయన భాషణలో సంక్లిష్టత, అభివ్యక్తిలో సాంద్రత కనిపిస్తాయి. సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, న్యాయ, రాజకీయ పరమైన అంశాలు వ్యక్తీకరించే దానిలో భిన్నమైనశైలి, విన్యాసాలు ఆయన చూపించారు. ఆయన రచనల్లో నిబద్ధత అత్యంత ఉత్కృష్టమైనది. ఆయన భారత రాజకీయ వ్యవస్థను సాంఘిక కోణం నుండి చూసి సరైన అర్థాన్ని ఇవ్వగలిగారు. భారత ఆర్థిక రాజకీయ రంగాలు ఏ సాంఘీక పునాది మీద ఉన్నయో ఆయన బలంగా చెప్పగలిగారు. అందుకే ఆయన గొప్ప భారతదేశ "దార్శనికుడు" అయ్యారు.

డా॥ అంబేధ్కర్ 1891 సం॥ ఏప్రియల్ 14వ తేదీన మహరాష్ట్రలోని రత్నగిరి జిల్లాలోని అంబవాడ గ్రాంలో జన్మించారు. తల్లి భీమాబాయి తండ్రి రాంజీ సక్పాల్ అంబేధ్కర్ 14వ సంతానంగా వీరికి జన్మించారు.



**జి.వి. రమణ**
**తూ॥ గో॥ జిల్లా**

**విద్యాభ్యాసం :**

అంబేధ్కర్ చిన్నతనంలోనే తల్లి ప్రేమకు దూరమైన పేదరికం పెనుసవాలుగా మారినా, అంటరానితనం వెంటబడి తరిమినా శ్రద్ధాసక్తులతో, దీక్షా దక్షతలతో చదువుకొనసాగించాడు. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు, సూర్యుడు ఉదయిస్తునే కోటి కాంతుల వెదజల్లినట్లు 1907లో మంచి మార్కులతో మెట్రిక్యులేషన్ పరీక్ష పాసయినాడు. ఆ రోజుల్లో 'మహర్" కులానికి చెందినవారు మెట్రిక్యులేషన్ పాస్ అవ్వడం గొప్ప విషయం. అంబేధ్కర్ తరువాత కాలంలో అనగా 1913లో కొలంబియా యూనివర్శిటిలో చేరారు. అక్కడ ఆర్థిక శాస్త్రంలోను, సోషియాలజీ, హిస్టరీ, ఫిలాసఫీ, పాలటిక్స్, ఆంత్రోపాలజీ ఇతర అంశాలు శ్రద్ధగా చదివి 1915 ఎం.ఏ. డిగ్రీ తీసుకున్నారు. 1917లో ఇదే యూనివర్శిటీ నుండి డాక్టరేట్ పొందారు. అప్పటి అర్థశాస్త్రంలో మూడు మాష్టర్ డిగ్రీలు సాధించిన ఏకైక వ్యక్తి ఆసియా ఖండములో అంబేధ్కర్ ఒక్కడే, అంతేకాకుండా మరాఠి, హింధీ, గుజరాతీ, ఇంగ్లీష్, పార్శి, సంస్కృతం, పాళీ ఇలా ఏడు భాషలలో పాండిత్యాన్ని గడించారు.

**మేటి అధ్యాపకుడు :**

డా॥ అంబేధ్కర్‌కి ఇష్టమైన వృత్తి అధ్యాపక వృత్తి. అందుకే ఆయన 1918లో బొంబాయిలోని సెడెన్ హోమ్ కళాశాలలో ప్రొఫెసర్‌గా చేరి రెండున్నర సం॥లు పాటు పొలిటికల్ ఎకానమీ బోధించారు ఆయన చెప్పే పాఠ్యాంశాలను ఇతర కళాశాలల విభాగాల విద్యార్థులు కూడా ఆసక్తిగా వినే వారు. బొంబాయిలోని ప్రభుత్వం 'లా' కళాశాల లెక్చరర్‌గా, ప్రిన్సిపల్‌గా "సేవలంది ంచారు" డా॥ అంబేధ్కర్ తన వృత్తిపట్ల నిబద్ధత అంకిత భావంగల అధ్యాపకు నిగా విద్యార్థులకు చిరస్మరణీయుడు. లా కళాశాలను తీర్చిదిద్దిన పాలనాధ్యక్షుడైన ప్రిన్సిపాల్‌గా ఎందరికో ఆదర్శప్రాయుడు.

**పుస్తక ప్రియుడు :**

డా॥ అంబేధ్కర్‌కి పుస్తకాలంటే ప్రాణం "నేను నా భార్య బిడ్డల కన్నా పుస్తకాలనే ఎక్కు వగా ప్రేమిస్తాను. పుస్తకా లు దీపాలు వంటివి అవి మనోమాలిన్యమనే చీకటి ని తొలగిస్తాయి. నా జీవి తాంతం వేలాది గ్రంథాలను అవిశ్రాంతంగా అధ్యయనం చేయడం వలననే నేనింతటి మేదా సంపన్నుడనయినాను. అధ్యయనం లేకుండా జ్ఞానం పెరగదు. జ్ఞానం లేకుండా శక్తి కలుగదు" అనేవారు. ఆయన లండన్ మ్యూజియం లైబ్రరీ, లండన్ సిటీ లైబ్రరీ ఇండియన్ ఆఫీస్ లైబ్రరీ, గోల్డెస్మిత్ ఎకనామిక్స్ లైబ్రరీలలో గల వేల వేల గ్రంధాలను చదివాడు. అంతేకాక వేదాలు, వేదాం గాలు, ఉపనిషత్తులు, పురాణాలు, భగవద్గీత, బైబిలు, ఖురాన్, బౌద్ధగ్రంధాలను సుమారు 2000 మత గ్రంథా లను పరిశోదనాత్మకంగా అధ్యయనం చేసాడు. ఇంకా జోడ్ జోన్‌డియా, రస్సెల్, హెగల్, అరిస్టాటిల్, బేకన్, మార్క్స్, వాల్డ్‌ర్, రూసా వంటి ప్రసిద్ధ తత్వవేత్తల గురించివారి సిద్ధాంతాల గురించి లోతుగా అవగాహన చేసుకున్నాడు. రోజులో 18 గంటలు చదువుతూనే ఉండేవాడు.

**గొప్పఉపన్యాసకుడు :**

నూరు మందిలో ఒక శూరుడూ, వెయ్యి మందిలో ఒక పండి తుడూ, లక్ష మందిలో మాత్రమే ఒక విలక్షణమైన వక్త ఉ ంటారని ఆర్యోక్తి. అంటే వక్తృత్వం అంత కష్టమైన కళ. డా॥ అంబేధ్కర్ అనేక భాషలో అనేకానేక అంశాలపై దేశవిదేశాలలో ప్రసంగించి ప్రపంచ ప్రఖ్యాత వక్తగా పేరొందాడు. ఆయన ప్రతీ ప్రసంగానికి ప్రణాళిక సమాచార సేకరణ. సమర్పణ అనే మూడు అంశాలతో సిద్ధపడేవాడు. చక్కని భాషలో, విషయ సమగ్రతతో ఆసక్తికరంగా మాట్లాడేవాడు. ముంబాయి శాసన

# పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం కన్నుమూత



పదకొండేళ్ళ చిరుప్రాయం నుండి అలుపెరుగని పోరాట చిరునామాగా మారిన మల్లు స్వరాజ్యం మార్చి 19న హైదరాబాద్‌లో కన్నుమూసారు. చివరి శ్వాసవరకు ఎర్రజెండానే పలవరించిన ధీశాలి. మల్లు స్వరాజ్యం 1931లో నల్గొండ జిల్లాలోని కర్విరాల కొత్తగూడెంలో జన్మించారు.

1945–48 మధ్య జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకి చేతబట్టి ఎందరో మహిళలకు ప్రేరణగా నిలిచారు. గ్రామాల్లో అనేక సభలు నిర్వహించి ప్రజలను పెద్దఎత్తున కదిలించారు. ఆనాటి రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా బతుకమ్మ పాటలతో ఉగ్రూత లూగించారు. మహిళలను చైతన్య పరచటంలో కీలక భూమిక పోషించారు. నిరంతరం బడుగు బలహీన వర్గాల సమస్యల పట్ల పోరాటం సలిపిన యోధురాలు. 75 ఏళ్ళ రాజకీయ ప్రస్తానంలో తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి 1978;1983లో రెండు సార్లు శాసన సభ్యురాలిగా గెలిచారు. ఐద్వా జాతీయ నాయకురాలిగా అనేక సమస్యలపై పోరాటం చేసారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలిగా పనిచేసారు. ఆమె భర్త మల్లు వెంకట నర్సింహారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శిగా పనిచేసారు. వారికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు.

ఎప్పుడూ నిరాడంబరంగా ఉండేవారు. మహిళా ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. 7వ తరగతినుండే బాలికలకు కరాటే నేర్పి, ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కొనే ఆత్మస్థైర్యం కల్పించాలని, వేధింపులను అరికట్టడానికి కాలేజీల్లో ఆడ, మగ వారిని కలిపి కమిటీలు వేయాలని కోరేవారు. మహిళా సాధికారిత కలగాలంటే ఆర్థిక పని హక్కు ఉండాలని, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళలు ఇంకా చైతన్యమై పోరాడాలని ఆకాంక్షించారు.

మల్లు స్వరాజ్యం మృతి మహిళా రంగానికి, అభ్యుదయ ఉద్యమాలకు తీరని లోటు. ఆమె మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సంతాపం వ్యక్తం చేస్తోంది.

**మల్లు స్వరాజ్యానికి అరుణాంజలి**

సభ నుండి లండన్ రౌండు టేబుల్ కాన్ఫరెన్స్ దాకా, మహద్ ఉద్యమవేదిక నుండి ప్రపంచ బౌద్ధ మహసభల ద్వారా ఆయన ప్రసంగాలకు ఒక చారిత్రక గుర్తింపు ఉంది.

**నిష్కళంక దేశభక్తుడు :**

నా ప్రజలు ప్రథమంగాను, అంతిమంగాను భారతీయులుగానే ఉండాలని కోరుకున్న దేశభక్తుడు డా॥ అంబేద్కర్. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లలో ఆయన ప్రసంగాలను పరిశీలించినా, బ్రిటిష్ వైస్రాయ్‌కి ఆయన సమర్పించిన విజ్ఞాపన పత్రాలను పరిశీలించినా, స్టాపర్డ్ క్రిప్స్ సైమన్‌ల వంటి బ్రిటిష్ పరిశీలకులకు ఇచ్చిన రిపోర్ట్‌లను చూసినా వాటిలో ఆయన దేశభక్తి – పీడిత ప్రజానురక్తి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. దేశ స్వాతంత్ర్యంతోపాటు దేశ జనభాలో 25 శాతంగా వున్న ఎస్సీ, ఎస్టీల రాజకీయ సాంఘీక, ఆర్థిక, నైతిక మతపరమైన స్వేచ్ఛను ఆశించడం. "ఒక మనిషికి ఒకే ఓటు – ఒక ఓటుకి ఒకే విలువ" ఉండాలని సూచించడం, బ్రిటీష్ వారితోపాటు పీడిత జన వ్యతిరేకులతో పోరాడడం ఆయన మానవీయతను, భారతీయ తను చాటి చెబుతాయి.

**ముగింపు :**

ప్రపంచవ్యాప్తంగా ఇది వ్యక్తిత్వ నిర్మాణయుగం ఈ యుగం సంకేతంగా ప్రపంచలో వెలుగొందుతున్న మేధావుల్లో అంభేద్కర్ ప్రసిద్దులు. ఈ ప్రపంచ దార్మికునిగా రెండు తెలుగు రాష్ట్రాలలో స్మృతివనాలు వెలిశాయి కాని, నిర్మాణం త్వరితగతిన సాగడం లేదు. భారత దేశంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలలో అంబేద్కర్ పీఠాలు వెలిసాయి. కాని వాటికి తగిన నిధులు విడుదల కావడం లేదు. అంబేద్కర్‌ను విస్మరించడం అంటే దేశ భవిష్యత్‌ను దెబ్బతీయడమే. ఇప్పుడు అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రజల హక్కులను కాలరాస్తూ పాలన సాగిస్తున్నాయి. ముఖ్యంగా నూతన విద్యావిధానం ద్వారా బడుగు బలహీన వర్గాలను ప్రజలకు విద్యను దూరం చేసే విధంగా కొత్త చట్టాలను తెస్తున్నారు. ఇటువంటి పరిణామాలను మనం ఉపాధ్యాయులుగా అధ్యయనం చేసి ప్రజలను చైతన్యపరచి అంబేద్కర్ ఆశించిన విధంగా విద్యా ఫలాలను అందరికి అందేలా చూసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది.

దేశంలో బలపడుతున్న కార్పోరేట్ శక్తులు ప్రబలుతున్న అనైతికత, అసహనం, కులతత్వం అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగానికి ఎంత అనుగుణంగా ఉన్నాయో ఆలోచించాలి. విద్య ప్రవేటీకరణ, విశ్వవిద్యాలయాలలో పక్షపాత దోరణులు, సమర్థతకు చోటు లేకపోవడం వంటి సమస్యలపై దృష్టి సారించటమే ఆయనకు ప్రభుత్వమూ, ప్రజలు ఇవ్వగలిగిన గౌరవం.

ఏప్రిల్ 23వ తేదీన "అంతర్జాతీయ పుస్తక దినోత్సవం" సందర్భంగా

# మనో వికాసానికి మార్గదర్శి - పుస్తకం



ఐ.ప్రసాద రావు
తూర్పుగోదావరి జిల్లా

ప్రముఖ స్పానిష్ రచయిత మిగ్యుఎల్ డి సెర్వాంటిస్ గౌరవార్థం పుస్తక దినోత్సవం జరపాలని 1922లో స్పానిష్ రచయిత విసెంట్ క్లావెల్ అండ్రెస్ అనుకుని, 1926లో ప్రారంభం చేసాడు. తరువాత కాలంలో అనేక దేశాల్లో వివిధ తేదీల్లో పుస్తక దినోత్సవం జరుపుతున్న సమయంలో, "యునెస్కో" ప్రముఖ రచయితలు సెర్వాంటిస్ మరియు విలియం షేక్స్పియర్ వర్ధంతి ఏప్రిల్ 23వ తేదీన ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ పుస్తక, ప్రచురణ, కాపీరైట్ దినోత్సవం జరిపి ప్రజల్లో పుస్తక పఠనం, కొత్త పుస్తకాలు ప్రచురించుట, కాపీరైట్ పొందుట పై అవగాహన, చైతన్యం కల్పించాలి అనే ఉద్దేశ్యంతో 1995 నుంచి ఏప్రిల్ 23వ తేదీన ఐక్య రాజ్య సమితిలో సభ్యత్వం కలిగిన అన్ని దేశాలు జరపాలని నిర్ణయించారు. ఆ విధంగా మనదేశంలో కూడా ఈ దినోత్సవం జరుపు తున్నారు.




"పుస్తకాలు మనో మాలిన్యాలను తొలగించే దీపాలు" అని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తెలిపారు. నిజమే కదా..! మానవుడు ఆదిమ సమాజం నుంచి నేటి ఆధునిక యుగంలో అడుగుపెట్టి జీవిస్తున్న ప్రస్తుత నవీన జీవితానికి వారధులుగా పుస్తకాలు నిలిచాయి అని తెలుపుటలో ఏమాత్రం సందేహం లేదు. పుస్తక పఠనం ద్వారానే మానవుడు తనను తాను తెలిసికుంటూ, గత సమాజ నిర్మాణాన్ని నాగరికత అభివృద్ధి అవపోసన పట్టి, నేటి ఆధునిక యుగంలో మెరుగైన స్థితిలో ఉండుటకు బాటలు పరచుకున్నాడు. భవిష్యత్తులో మరింత మెరుగ్గా జీవితాన్ని కొనసాగించుటకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాడు. ఒక సమూహం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలంటే పుస్తక పఠనం చేయాలి. కొత్త ఆలోచనలతో నూతన పుస్తకాలు రచించాలి, ప్రచురించాలి, అవసరమైన సందర్భాల్లో కాపీరైటు పొందాలి . చదవటం ద్వారానే మనిషి మేధస్సు పరిఢవిల్లి అనేక అద్భుతాలు, ఆవిష్కరణలు చేయగలుగుతారు అని చరిత్ర చెబుతోంది. రవాణా సౌకర్యాలు, విద్యా, వైద్యం, ఇంజనీరింగ్, పరిపాలన, సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ యుగంలో మానవుడు నివసించే స్థాయిలో ఉంచింది. మానవుడు సంకుచిత భావాలు వీడి, కుల మత ప్రాంతీయ భాషా లింగ భేదాలు విడనాడి, రాజ్యాంగం ఆశించిన సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులుగా ఉపాధ్యాయులు ఉండాలనే లక్ష్యంతో మన ఆంధ్ర ప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) "అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ" వంటి ఆశయాలను భుజాలపై వేసుకుని గత 48 సంవత్సరాలుగా ప్రయాణం చేస్తూ రాష్ట్రంలో ఒక ఆదర్శ సంఘంగా కొనసాగుతోంది అంటే దానికి కారణం అభ్యుదయ భావాలు, సిద్ధాంతాలు అందిస్తున్న పుస్తకాలు, రచయితల ప్రభోదాలే ....మన "ఐక్య ఉపాధ్యాయ పత్రిక "కూడా అనేక అంశాలు మనకు పరిచయం చేస్తూ, చైతన్య పరుస్తుంది. పత్రిక చందాదారులు పెరగవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అందుచేతనే మన ఉపాధ్యాయులు అందరూ పుస్తకాలు అధ్యయనం చేయాలి. అందరికీ అభ్యుదయ, ప్రగతిశీల భావాలు తెలపాలి. నవభారత్ నిర్మాణాలనికి శ్రీకారం చుట్టా లి. రాజ్యాంగ ఆశ యాలు సాధించాలి. "బడి లో భగవత్ గీత అనే కొత్త కాన్సెప్ట్‌తో డైరెక్ట్‌గా గుజరాత్ వంటి రాష్ట్రాల్లో అమలు చేయడం, చిన్నప్పుడు నుంచి మత మౌఢ్యం పెంచడానికి పునాదులు వేయడం" పై లౌకిక, ప్రజాస్వామ్య వాదులు అడ్డుకట్ట వేయాలి.

ప్రఖ్యాత రచయిత "బెకన్" చెప్పినట్లు కొన్ని పుస్తకాలు రుచి చూడాలి, కొన్ని మింగేయాలి, కొన్ని నమిలి జీర్ణించుకోవాలి". థామస్ పెయిన్ రాసిన " రైట్స్ అఫ్ మేన్" పుస్తకం చదివి నమిలి జీర్ణించుకోవడం ద్వారానే " జ్యోతి రావు పూలే" మనదేశంలో ఉన్న కుల, మత, లింగ అసమానతలు పారద్రోలడానికి ఉక్కుపిడికిలి బిగించాడు. గురజాడ అప్పారావు రాసిన" కన్యాశుల్కం" ఆరోజుల్లో చదవటం ద్వారానే బాల్యవివాహాలు అరికట్టగలిగారు. "ది రూట్స్" పుస్తకం నల్లజాతీయుల చీకటి జీవితాలను ప్రపంచానికి చాటి

(తరువాయి 30వ పేజీలో)

**జిల్లా కేంద్రం : శ్రీకాకుళం - 1**

**నియోజక వర్గాలు : 8**

(ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, ఎచ్చెర్ల, శ్రీకాకుళం, అమదాలవలస, పాతపట్నం, నరసన్నపేట)




**రెవెన్యూ డివిజన్లు**

పలాస (8), టెక్కలి (9), శ్రీకాకుళం (13)

**మొత్తం మండలాలు : 30**

**వైశాల్యం : 4,591 చ.కి.మీ.**

**జనాభా : 21.914 లక్షలు**

**జిల్లా కేంద్రం : విజయనగరం - 2**

**నియోజక వర్గాలు : 7**

(రాజాం, బొబ్బిలి, గజపతి నగరం, చీపురుపల్లి, నెల్లిమర్ల, విజయనగరం, శృంగవరపుకోట)




**రెవెన్యూ డివిజన్లు**

బొబ్బిలి (8), చీపురుపల్లి(9), విజయనగరం (10)

**మొత్తం మండలాలు : 27**

**వైశాల్యం : 4,122 చ.కి.మీ.**

**జనాభా : 19.308 లక్షలు**

**జిల్లా కేంద్రం : పార్వతీపురం - 3**

**నియోజక వర్గాలు : 4**

(పాలకొండ, కురుపాం, పార్వతీపురం, సాలూరు)




**రెవెన్యూ డివిజన్లు**

పార్వతీపురం (8)

పాలకొండ (7)

**మొత్తం మండలాలు : 15**

**వైశాల్యం : 3,659 చ.కి.మీ.**

**జనాభా : 9.253 లక్షలు**

**జిల్లా పేరు : అల్లూరి సీతారామ రాజు - 4**

**జిల్లా కేంద్రం : పాడేరు**

**నియోజక వర్గాలు : 3**

(పాడేరు, అరకు, రంపచోడవరం)




**రెవెన్యూ డివిజన్లు**

పాడేరు (11)

రంపచోడవరం (11)

**మొత్తం మండలాలు : 22**

**వైశాల్యం : 12,251 చ.కి.మీ.**

**జనాభా : 9.54 లక్షలు**

**జిల్లా పేరు : విశాఖపట్నం- 5**

**జిల్లా కేంద్రం : విశాఖపట్నం**

**నియోజక వర్గాలు : 6**

(భీమిలి,విశాఖ తూర్పు, ఉత్తర, పశ్చిమ, దక్షిణ, గాజువాక)

**రెవెన్యూ డివిజన్లు**

భీమునిపట్నం (5)

విశాఖపట్నం (6)




**మొత్తం మండలాలు : 11**

**వైశాల్యం : 1,048 చ.కి.మీ.**

**జనాభా : 19.595 లక్షలు**

**జిల్లా పేరు : అనకాపల్లి - 6**

**జిల్లా కేంద్రం : అనకాపల్లి**

**నియోజక వర్గాలు : 7**

(పాయకరావు పేట, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల, అనకాపల్లి, యలమంచిలి, పెందుర్తి)




**రెవెన్యూ డివిజన్లు**

అనకాపల్లి (12)

నర్సీపట్నం (12)

**మొత్తం మండలాలు : 24**

**వైశాల్యం : 4,292 చ.కి.మీ.**

**జనాభా : 17.270 లక్షలు**

జిల్లా పేరు : **కాకినాడ - 7**
జిల్లా కేంద్రం : **కాకినాడ**
నియోజక వర్గాలు : **7**
(తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట, పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ (రూ), కాకినాడ నగరం)




**రెవెన్యూ డివిజన్లు**
పెద్దాపురం (11)
కాకినాడ (10)

**మొత్తం మండలాలు : 21**
**వైశాల్యం : 3,019 చ.కి.మీ.**
**జనాభా : 20.923 లక్షలు**

జిల్లా పేరు : **కోనసీమ - 8**
జిల్లా కేంద్రం : **అమలాపురం**
నియోజక వర్గాలు : **7**
(రామచంద్రాపురం, మండపేట, కొత్తపేట, ముమ్మిడివరం, అమలాపురం, రాజోలు, పి.గన్నవరం)




**రెవెన్యూ డివిజన్లు**
రామచంద్రాపురం (9)
అమలాపురం (13)

**మొత్తం మండలాలు : 22**
**వైశాల్యం : 2,083 చ.కి.మీ.**
**జనాభా : 17.191 లక్షలు**

జిల్లా పేరు : **తూర్పుగోదావరి - 9**
జిల్లా కేంద్రం : **రాజమహేంద్రవరం**
నియోజక వర్గాలు : **7**
(అనపర్తి, రాజానగరం, రాజమహేంద్రవరం, నగరం,గ్రామీణం, కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం)




**రెవెన్యూ డివిజన్లు**
రాజమహేంద్రపురం (10)
కొవ్వూరు (9)

**మొత్తం మండలాలు : 19**
**వైశాల్యం : 2,561 చ.కి.మీ.**
**జనాభా : 18.323 లక్షలు**

జిల్లా పేరు : **పశ్చిమగోదావరి - 10**
జిల్లా కేంద్రం : **భీమవరం**
నియోజక వర్గాలు : **7**
(ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి, తణుకు, తాడేపల్లి గూడెం)




**రెవెన్యూ డివిజన్లు**
నరసాపురం (10)
భీమవరం (9)

**మొత్తం మండలాలు : 19**
**వైశాల్యం : 2,178 చ.కి.మీ.**
**జనాభా : 17.80 లక్షలు**

జిల్లా కేంద్రం : **ఏలూరు - 11**
నియోజక వర్గాలు : **7**
(ఉంగుటూరు, కైకలూరు, దెందులూరు, ఏలూరు, పోలవరం, చింతలపూడి, నూజివీడు)




**రెవెన్యూ డివిజన్లు**
జంగారెడ్డిగూడెం (10)
ఏలూరు (12), నూజివీడు (6)

**మొత్తం మండలాలు : 28**
**వైశాల్యం : 6,679 చ.కి.మీ.**
**జనాభా : 20.717 లక్షలు**

జిల్లా పేరు : **కృష్ణా జిల్లా - 12**
జిల్లా కేంద్రం : **మచిలీపట్నం**
నియోజక వర్గాలు : **7**
(గుడివాడ, పెనమలూరు, గన్నవరం, పామర్రు, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ)




**రెవెన్యూ డివిజన్లు**
గుడివాడ (8)
ఉయ్యూరు (7)
మచిలీపట్నం (10)

**మొత్తం మండలాలు : 25**
**వైశాల్యం : 3,775 చ.కి.మీ.**
**జనాభా : 17.35 లక్షలు**

జిల్లా పేరు : ఎన్‌టిఆర్ - 13
జిల్లా కేంద్రం : విజయవాడ




నియోజక వర్గాలు: 7
(విజయవాడ పశ్చిమ, మధ్య, తూర్పు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు)

రెవెన్యూ డివిజన్లు
తిరువూరు(8)
నందిగామ (7)
విజయవాడ (8)

మొత్తం మండలాలు : 20
వైశాల్యం : 3,316 చ.కి.మీ.
జనాభా : 20.19 లక్షలు

జిల్లా కేంద్రం : గుంటూరు - 14
నియోజక వర్గాలు : 7
(తాడికొండ, గుంటూరు, పశ్చిమ, గుంటూరు, తూర్పు, పొన్నూరు, ప్రత్తిపాడు, మంగళగిరి, తెనాలి)




రెవెన్యూ డివిజన్లు
గుంటూరు (10)
తెనాలి (8)

మొత్తం మండలాలు : 18
వైశాల్యం : 2,443 చ.కి.మీ.
జనాభా : 20.91 లక్షలు

జిల్లా కేంద్రం : బాపట్ల - 15
నియోజక వర్గాలు : 6
(వేమూరు, రేపల్లె, బాపట్ల, పర్చూరు, అద్దంకి, చీరాల)




రెవెన్యూ డివిజన్లు
బాపట్ల (12)
చీరాల (13

మొత్తం మండలాలు : 25
వైశాల్యం : 3,829 చ.కి.మీ.
జనాభా : 15.87 లక్షలు

జిల్లా పేరు : పల్నాడు - 16
జిల్లా కేంద్రం : నరసరావుపేట
నియోజక వర్గాలు : 7
(పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి)




రెవెన్యూ డివిజన్లు
గురజాల (10)
సత్తెనపల్లి (9)
నరసరావుపేట (9)

మొత్తం మండలాలు : 28
వైశాల్యం : 7,298 చ.కి.మీ.
జనాభా : 20.42 లక్షలు

జిల్లా పేరు : ప్రకాశం - 17
జిల్లా కేంద్రం : ఒంగోలు
నియోజక వర్గాలు : 8
(ఎర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, సంతనూతలపాడు, ఒంగోలు,కొండేపి, దర్శి, కనిగిరి)




రెవెన్యూ డివిజన్లు
మార్కాపురం (13)
కనిగిరి (13)
ఒంగోలు (12)

మొత్తం మండలాలు : 38
వైశాల్యం : 14,322 చ.కి.మీ.
జనాభా : 22.88 లక్షలు

జిల్లా పేరు : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు - 18
జిల్లా కేంద్రం : నెల్లూరు
నియోజక వర్గాలు : 8
(కొవ్వూరు, నెల్లూరు నగరం, నెల్లూరు (గ్రా) సర్వేపల్లి, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, కందుకూరు)




రెవెన్యూ డివిజన్లు
కందుకూరు (7) కావలి (10)
ఆత్మకూరు (9), నెల్లూరు (12)

మొత్తం మం.: 25
వైశాల్యం : 3,775 చ.కి.మీ.
జనాభా : 17.35 లక్షలు

# నూతనంగా ఎన్నికైన యుటియఫ్ రాష్ట్ర కమిటీ - 2022


కె.శ్రీనివాసరావు
గౌరవాధ్యక్షులు


ఎన్.వెంకటేశ్వర్లు
అధ్యక్షులు


కె.సురేష్‌కుమార్
సహాధ్యక్షులు


ఏ.ఎన్.కుసుమకుమారి
సహాధ్యక్షులు


కె.యస్.యస్.ప్రసాద్
ప్రధానకార్యదర్శి


బి.గోపీమూర్తి
కోశాధికారి


బి.లక్ష్మిరాజా
రాష్ట్ర కార్యదర్శి


జి.ప్రభాకరవర్మ
రాష్ట్ర కార్యదర్శి


ఎ.కృష్ణసుందరరావు
రాష్ట్ర కార్యదర్శి


ఎస్.ఎస్.నాగమణి
రాష్ట్ర కార్యదర్శి


వి.మహేష్
రాష్ట్ర కార్యదర్శి


ఎన్.నాగమణి
రాష్ట్ర కార్యదర్శి


టి.రఘుపతి రెడ్డి
రాష్ట్ర కార్యదర్శి


సిహెచ్.రవీంద్ర
రాష్ట్ర కార్యదర్శి


ఎస్.పి.మనోహర్ కుమార్
రాష్ట్ర కార్యదర్శి


డి.వి.రాఘవులు
రాష్ట్ర కార్యదర్శి


ఎస్.మురళీమోహన్
రాష్ట్ర కార్యదర్శి


ఎన్.అరుణకుమారి
రాష్ట్ర కార్యదర్శి


ఎస్.ఎస్.నాయుడు
రాష్ట్ర కార్యదర్శి


ఎన్.నవకోటేశ్వరరావు
రాష్ట్ర కార్యదర్శి


వి.కోటేశ్వరప్ప
రాష్ట్ర కార్యదర్శి

## ఐక్యఉపాధ్యాయ


P. బాబురెడ్డి
ప్రధాన సంపాదకులు


KSS ప్రసాద్
సభ్యులు


N వెంకటేశ్వర్లు
సభ్యులు

## ఆడిట్ కమిటీ


TSLN మల్లేశ్వరరావు
ఆడిట్ కమిటీ కన్వీనర్


వి.ఎస్.ఆర్.కె.రాజేశ్వరరావు
ఆడిట్ కమిటీ సభ్యులు


ఎన్.కుమార్‌రాజా
ఆడిట్ కమిటీ సభ్యులు


రెడ్డి మోహనరావు
ఆడిట్ కమిటీ సభ్యులు


కె.సదాశివారెడ్డి
ఆడిట్ కమిటీ సభ్యులు


కె.ఏ.ఉమామహేశ్వరరావు
ఆడిట్ కమిటీ సభ్యులు


ఎం.వెంకట సుబ్బారెడ్డి
ఆడిట్ కమిటీ సభ్యులు


యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు


డా॥ ఎం.గేయానంద్ మాజీ ఎమ్మెల్సీ


పి.రామకృష్ణన్ BJVS ఆలిండియా అధ్యక్షులు


ప్రొ॥ కె.నాగేశ్వర్


చావ రవి TSUTF రాష్ట్ర ప్రధానకార్యదర్శి


కె.జంగయ్య TSUTF రాష్ట్ర అధ్యక్షులు


ఎం.ఏ.కె.దత్ సీనియర్ నాయకులు


ఎం.సంయుక్త STFI జాతీయ ఉపాధ్యక్షులు


అనంతపురంలో జరిగిన యుటియఫ్ 16వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల దృశ్యాలు

ఎం.వి.ఎస్.శర్మ మాజీ ఎమ్మెల్సీ




ఎన్నికలు


హాజరైన మహిళా కార్యకర్తలు


లక్ష్మయ్య, ఏవిఎస్, రామిరెడ్డి గార్లకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర నాయకత్వం


సాంస్కృతిక కార్యక్రమాలు


కె.యస్.యస్.ప్రసాద్, యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి


వి.బాలసుబ్రహ్మణ్యం
పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్


కె.యస్.లక్ష్మణరావు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ


వై.శ్రీనివాసులు రెడ్డి, పిడిఎఫ్ ఎమ్మెల్సీ


ఐ.వెంకటేశ్వరరావు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ


షేక్ సాబ్జీ, పిడిఎఫ్ ఎమ్మెల్సీ


కత్తి నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ


ప్రారంభ ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు

# నివేదికలు - చర్చలు



కార్యదర్శి నివేదిక
కె.యస్.యస్.ప్రసాద్
ఆర్థిక నివేదిక
కె.శ్రీనివాసరావు
మహిళా విభాగం నివేదిక
ఎ.ఎన్.కుసుమ కుమారి
ఆడిట్ నివేదిక
డి.వి.రాఘవులు
టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ నివేది
ప్రచురణల నివేదిక
ఎ.కృష్ణ సుందరరావు
జిల్లాల వారీగా రిపోర్టు
టి.రఘుపతిరెడ్డి
సిపిఎస్ నివేదిక
TVGGRR చక్రవర్తి
తూర్పుగోదావరి
ఎస్.జ్యోతిబసు
తూర్పుగోదావరి
పి.ప్రేమ్‌కుమార్
గుంటూరు
ఎం.కళాధర్
గుంటూరు
బి.కనకారావు
కృష్ణా
ఎ.సుందరయ్య
కృష్ణా
ఎస్.రవి
ప్రకాశం
ఓ.వి.వీరారెడ్డి
ప్రకాశం
జె.ఆర్.సి.పట్నాయక్
విజయనగరం
జె.ఏ.వి.ఆర్.కె.ఈశ్వరరావు
విజయనగరం
బి.హరిప్రసాద్
కడప
షేక్ జాబీర్
కడప
ఆర్.రవికుమార్
పశ్చిమగోదావరి
పి.వి.నరసింహారావు
పశ్చిమగోదావరి
జి.చినబ్బాయి
విశాఖపట్నం
పి.అప్పారావు
విశాఖపట్నం
కె.ముత్యాలరెడ్డి
చిత్తూరు
జి.వి.రమణ
చిత్తూరు
కె.నాగేంద్రం
అనంతపురం
ఎస్.జయచంద్రారెడ్డి
అనంతపురం
వి.వి.శేషులు
నెల్లూరు
జి.జె.రాజశేఖర్
నెల్లూరు
ఎస్.కిషోర్ కుమార్
శ్రీకాకుళం
పి.అప్పారావు
శ్రీకాకుళం
జె.సుధాకర్
కర్నూలు
జె.యల్లప్ప
కర్నూలు

జిల్లా పేరు : కర్నూలు - 19
జిల్లా కేంద్రం : కర్నూలు




నియోజక వర్గాలు:8
(పాణ్యం, కోడుమూరు, కర్నూలు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, అలూరు)

మొత్తం మండలాలు : 26
వైశాల్యం : 7,980 చ.కి.మీ.
జనాభా : 22.717 లక్షలు

రెవెన్యూ డివిజన్లు
కర్నూలు (8)
ఆదోని (9)
పత్తికొండ (9)

జిల్లా పేరు : నంద్యాల - 20
జిల్లా కేంద్రం : నంద్యాల
నియోజక వర్గాలు : 6
(నంద్యాల, ఆళ్లగడ్డ, శ్రీశైలం, బనగానపల్లె, డోన్, నంది కొట్కూరు)




రెవెన్యూ డివిజన్లు
ఆత్మకూరు (10)
నంద్యాల (13)
డోన్ (6)

మొత్తం మండలాలు : 29
వైశాల్యం : 9,682 చ.కి.మీ.
జనాభా : 17.818 లక్షలు

జిల్లా పేరు : అనంతపురం - 21
జిల్లా కేంద్రం : అనంతపురం




నియోజక వర్గాలు :8
(రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ, రాప్తాడు, సింగనమల, అనంతపురం (అ), తాడిపత్రి, గుంతకల్లు)

రెవెన్యూ డివిజన్లు
గుంతకల్ (8)
అనంతపురం (12)
కళ్యాణదుర్గం(11)

మొత్తం మండలాలు : 31
వైశాల్యం : 10,205 చ.కి.మీ.
జనాభా : 22.411 లక్షలు

జిల్లా పేరు : శ్రీ సత్యసాయి - 22
జిల్లా కేంద్రం : పుట్టపర్తి
నియోజక వర్గాలు : 6
(మడకశిర, హిందూపురం, పెనుగొండ, ధర్మవరం, పుట్టపర్తి, కదిరి)




రెవెన్యూ డివిజన్లు
ధర్మవరం (7)
కదిరి (7)
పుట్టపర్తి (6)
పెనుగొండ (12)

మొత్తం మండలాలు : 32
వైశాల్యం : 8,925 చ.కి.మీ.
జనాభా : 18.40 లక్షలు

జిల్లా పేరు : వైఎస్ఆర్ కడప- 23
జిల్లా కేంద్రం : కడప
నియోజక వర్గాలు : 7
(కడప, కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, బద్వేలు, మైదుకూరు)




రెవెన్యూ డివిజన్లు
బద్వేలు (12)
కడప (12)
జమ్మలమడుగు (12)

మొత్తం మండలాలు : 36
వైశాల్యం : 11,228 చ.కి.మీ.
జనాభా : 20.607 లక్షలు

జిల్లా పేరు : అన్నమయ్య - 24
జిల్లా కేంద్రం : రాయచోటి
నియోజక వర్గాలు : 6
(రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి, పీలేరు, తంబళ్లపల్లి, మదనపల్లి)




రెవెన్యూ డివిజన్లు
రాజంపేట(9)
రాయచోటి (10)
మదనపల్లి (11)

మొత్తం మం.: 30
వైశాల్యం : 7,954 చ.కి.మీ.
జనాభా : 16.973 లక్షలు

(21వ పేజీ తరువాయి)

## మనో వికాసానికి మార్గదర్శి – పుస్తకం

చెప్పింది. పుస్తక పఠనం ద్వారా అబ్రహం లింకన్, నెల్సన్ మండేలా, మహాత్మా గాంధీ, అంబేద్కర్ వంటి ఎందరో మేధావులు సమాజంలో ఉన్న అనేక అసమానతలపై పోరుబాట పట్టి, ప్రపంచంలో మానవులు అంతా సమానమే అనే భావన కల్పించారు. శ్రమ దోపిడిపై "కారల్ మార్క్స్ రచనలు" చదువుట ద్వారా అనేక పెట్టుబడిదారీ దేశాలను, నియంతృత్వ దేశాలను కాలగర్భంలో కలిసిపోయాయి. సామ్యవాద భావాలు ప్రపంచంలో ప్రకాశిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో 19, 20 శతాబ్దంలోనే గురజాడ, వీరేశలింగం, గిడుగు, జాషువా, "శ్రీ శ్రీ ", చలం, దాశరథి, ఆరుద్ర , సి.నా.రె, కారా మాస్టారు, రచనలు, పుస్తకాలు తెలుగు ప్రజలను చైతన్య పరిచాయి మరియు భారతదేశంలో పాలన, అవినీతి, అసమానతలు ప్రజలకు తెటతెల్లం చేయుట ద్వారా అనేక రాష్ట్రాల్లో సామ్యవాద, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పాటుకు పుస్తకాలు ఆలంబన అయినాయి... ప్రస్తుత తిరోగమన ఆలోచనలకు బీజం వేస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే రచయితలు, పుస్తకాలు రావలసిన అవసరం ఉంది. సృజనాత్మకతకు పెద్ద పీట వేయాలి.

అందుకే కందుకూరి వీరేశలింగం పంతులు "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో మంచి పుస్తకం కొనుక్కో" అని ఆనాడే చెప్పారు. ఒక వ్యక్తి మనో వికాసానికి, విజ్ఞాన సంపదకు నిలయం పుస్తకాలే. నేటి ఆధునిక కాలంలో చాలామంది పుస్తకాలు పఠనానికి దూరం అవుతున్నారు. టి.వి, సామాజిక మాధ్యమాలు, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ల ద్వారా చాలామంది మంచి రచనలు, అభ్యుదయ రచనలు చదువుట లేదు. కాలక్షేపానికి వినోద కార్యక్రమాలు, గేమ్స్, అనవసరమైన ఛాటింగ్ ఎక్కువ సమయం వృధా చేయుట జరుగుతుంది. యువత పుస్తక పఠనం చేయాలి. ఎక్కువ సమయం"గ్రంథాలయాలు" లో గడపాలి. సామాజిక, ఆర్థిక, రాజకీయ చైతన్యం పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి. శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలి. ఏమిటి, ఎందుకు, ఎలా అనే ప్రశ్నలు వేసుకోవాలి. దేశ, రాష్ట్ర పాలనా విధానాల పట్ల అవగాహన పెంచుకోవాలి. వార్తాపత్రికలు, వ్యాసాలు, విశ్లేషణలు, పుస్తకాలు చదవాలి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా, అందరికీ చదువు, అవకాశాలు అందని ద్రాక్ష వలే ఎందుకు ఉన్నాయి అనే అంశం విశ్లేషణ చేయాలి. ప్రజలు కష్టనష్టాలు, భవిష్యత్తు విధానాలు తెలియజేసే అభ్యుదయ రచయితల పుస్తకాలు చదవాలి. ప్రజాశక్తి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారు అనేక పుస్తకాలు అందిస్తున్నారు. దేశవ్యాప్తంగా ముఖ్యంగా ఐదు ఢిల్లీ లో రెండు, కోల్ కతా లో ఒకటి, పూణే లో ఒకటి, హైదరాబాద్ కోఠి లో పేరుపొందిన పుస్తక మార్కెట్లు ఉన్నాయి. అనేక పుస్తకాలు తగ్గింపు ధరలకు అందిస్తున్నారు. ''పుస్తక ప్రదర్శనలు'' చేపడుతున్నారు. ఇంత ఆధునిక కాలంలో కూడా మన భారతీయులే వారానికి 10.4 గంటలు పైబడి పుస్తక పఠనం చేస్తున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. మధురై నగరంలో పెద్ద గ్రంథాలయం నిర్మాణానికి తమిళనాడు ప్రభుత్వం శ్రీకారం చుట్టుట శుభసూచకం.

మన రాష్ట్రంలో కూడా ప్రతీ పాఠశాలకు, కళాశాలలో గ్రంథాలయాలు, పుస్తకాలు ఏర్పాటు చేయాలి. నిధులు మంజూరు చేయాలి. లౌకిక విధానానికి అనుగుణంగా ప్రభుత్వాలు సిలబస్, పుస్తకాలు ప్రచురించాలి. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నైపుణ్యాలు మెరుగు పరచే అంశాలు ప్రవేశపెట్టడానికి ప్రభుత్వాలు ముందుకు రావాలి. డిజిటల్ రూపంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నారు. "ఈ-బుక్స్" పాత్ర కీలకం అవుతుంది. అయితే ఇంటర్నెట్ మొబైల్ సేవలు అందరికీ అందుబాటులో ఉంచాలి. పూర్వ కాలం నుంచి నేటి వరకూ మానవుని పురోభివృద్ధికి పునాదులు పుస్తకాలు మాత్రమే.... "పుస్తకం హస్తభూషణం" అనే నానుడి నిజం చేయాలి. మానవ మనుగడకు రక్తప్రసరణ ఎంత అవసరమో, పురోభివృద్ధికి నేస్తాలు పుస్తకాలే అని అందరూ గ్రహించుటయే ఈ ప్రపంచ పుస్తక దినోత్సవ పరమార్థం....

జిల్లా పేరు : చిత్తూరు – 25
జిల్లా కేంద్రం : చిత్తూరు
నియోజక వర్గాలు : 7
(నగరి, గంగాధర నెల్లూరు, చిత్తూరు, పలమనేరు, కుప్పం, పూతలపట్టు, పుంగనూరు)




రెవెన్యూ డివిజన్లు
నగరి (7)
చిత్తూరు (10)
పలమనేరు (10)
కుప్పం (4)

మొత్తం మండలాలు : 31
వైశాల్యం : 6,855 చ.కి.మీ.
జనాభా : 18.730 లక్షలు

జిల్లా పేరు : తిరుపతి – 26
జిల్లా కేంద్రం : తిరుపతి
నియోజక వర్గాలు : 7
(సూళ్ళూరుపేట, సత్యవేడు, గూడూరు, వెంకటగిరి, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి)

రెవెన్యూ డివిజన్లు
గూడూరు (8)
సూళ్ళూరుపేట (9)
శ్రీకాళహస్తి (8)
తిరుపతి (9)




మొత్తం మండలాలు : 34
వైశాల్యం : 8,231 చ.కి.మీ.
జనాభా : 21,970 లక్షలు

# ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**



**ప్రశ్న** : ఇటీవల పెంపుదల చేసిన చైల్డ్‌కేర్ లీవు సర్వీసు మొత్తంలో ఎప్పుడైనా వాడుకోవచ్చా?

**– కె.కామాక్షి, నెల్లూరు**

**జవాబు** : **పిఆర్‌సి 2002లో సెలవులకు సంబంధించి ఇచ్చిన జిఓ 33 ఆర్థిక; తేదీ.08.03.2022 ప్రకారం చైల్డ్‌కేర్ లీవును 180 రోజులుగా పెంపుదల చేసారు. సదరు జిఓలో జిఓ 132; తేదీ.06.07.2016 జిఓలోని నిబంధనలు వర్తిస్తాయి అని ఇవ్వటం జరిగింది. అందువలన పిల్లలకు 18 సం॥లు నిండేవరకు సర్వీస్ మొత్తంలో ఎప్పుడైనా వాడుకోవచ్చు.**

**ప్రశ్న** : చైల్డ్‌కేర్ లీవు సిఎల్‌తో కలిపి పెట్టుకోవచ్చా? ఇద్దరు పిల్లలుంటే ఇద్దరికి కలిపి 180 రోజులా? ఒక్కరికేనా?

**– బి.శ్యాంసుందర్, విశాఖ**

**జవాబు** : **పెట్టుకోరాదు. ఇద్దరికి కలిపి 180 రోజులు.**

**ప్రశ్న** : పిఆర్‌సిలో కొత్తగా ఇచ్చిన 30 సం॥ల స్కేలుకి కావలసిన అదనపు అర్హతలు తెలుపగలరు.

**– ఎస్.పరమేశ్వరరావు, చిత్తూరు**

**జవాబు** : **ప్రత్యేక అర్హతలు అవసరం లేదు. 24 సం॥ల స్కేలు పొందిన వారు 30 సం॥లు సర్వీసు నిండిన పిదప అదే స్కేలులో ఒక ఇంక్రిమెంటు ఇవ్వబడుతుంది.**

**ప్రశ్న** : గ్రేడ్-1 పండితులకు సంబంధించి 330 జిఓ నేపథ్యంలో అదనంగా చెల్లించిన మొత్తాలను రికవరీ చేసారు. ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల వలన కోర్టుకు వెళ్ళిన వారికి రికవరీ చేసిన మొత్తాలను తిరిగి చెల్లించారు. ఈ ఉత్తర్వులు అందరికీ వర్తించే విధంగా ప్రభుత్వం కామన్ ఉత్తర్వులు ఇచ్చే అవకాశం ఉందా?

**– కె.కామేశ్వరరావు, నర్సీపట్నం**

**జవాబు** : **కోర్టు ఉత్తర్వులను అమలు చేసే క్రమంలో ప్రభుత్వం ఒకసారి ఒక రకంగా స్పందిస్తుంది. ప్రభుత్వం కామన్ ఉత్తర్వులు ఇవ్వటం సమంజసంగా ఉంటుంది. ఆ విధంగా ఇవ్వకపోతే మిగిలినవారు కూడా కోర్టుకు వెళ్ళి తెచ్చుకోవలసి ఉంటుంది.**

**ప్రశ్న** : నేను ఎస్‌జిటిగా 18 సం॥లు ఇంక్రిమెంట్ తీసుకొని పదోన్నతి పొందాను. స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో 12 సం॥ల సర్వీసు నిండినది. డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు కూడా పాసయ్యాను. కాని మొత్తం 5 విడతలు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళు ఇవ్వడం కుదరదని అభ్యంతరం పెడుతున్నారు. సరియైనదేనా?

**– శివానందం, రాజమండ్రి**

**జవాబు** : **సరికాదు. ఆర్థిక శాఖ సంఖ్య 14531/140/పిసి-2/; తేదీ.18.04.2009నందు** employees with limited promotional opportunities for reasons beyond their control are assured of at least increase in emoluments as a compensation for lack of promotions at least three (3) times in the total service. But, there is no cap for giving more than 3 grades in his entire service. **అని ఉన్నది. దీనిని బట్టి మీకు 12 సం॥ల స్కేలు ఇవ్వటంలో ఎలాంటి అభ్యంతరం అవసరం లేదు.**

**ప్రశ్న** : ఎస్‌జిటిగా నియమించబడిన ఉపాధ్యాయునికి ప్రొబేషన్ పూర్తి కాలేదని మొదటి సంవత్సరం ఇంక్రిమెంట్ నిలుపుదల చేసారు. సరియైనదేనా? ప్రొబేషన్ డిక్లరేషన్ ఆలస్యమైతే ఏమి చేయాలి?

**– శ్రీనివాస్, పొన్నూరు**

**జవాబు** : **మొదటి ఇంక్రిమెంట్‌కు ప్రొబేషన్ సంబంధంలేదు. అయితే రెండవ ఇంక్రిమెంట్ ప్రొబేషన్ కాలం పూర్తి చేసిన తరువాత ఇవ్వాలి. అది కూడా ఎఫ్ఆర్ 24 ప్రకారం ప్రొబేషన్ డిక్లరేషన్ ఆలస్యమైతే ప్రొబేషన్ డిక్లేర్ చేసినట్లుగా భావించి ఇంక్రిమెంట్ మంజూరు చేయవచ్చును.**

**ప్రశ్న** : ఏ,బి,సి అనే ముగ్గురు ఉపాధ్యాయులు ఎస్‌జిటిగా 24 సం॥ల స్కేలు తీసుకొని 30 సం॥ల సర్వీసు పూర్తి చేసుకొన్నారు. 'ఏ' అనే ఉపాధ్యాయుడు ఎస్‌జిటిగా కొనసాగుతున్నారు. 'బి' అనే ఉపాధ్యాయుడు 01.07.2018 కన్నా ముందే పదోన్నతి పొందారు. 'సి' అనే ఉపాధ్యాయుడు 17-04-2019న ఎస్ఏగా పదోన్నతి పొందారు. ముగ్గురిలో 30 సం॥ల ఇంక్రిమెంట్‌కు ఎవరికి అర్హత కలదు?

**– కృష్ణమోహన్, విజయవాడ**

**జవాబు** : **ఏ,సి ఉపాధ్యాయులకు 30 సం॥ల ఇంక్రిమెంట్ లభిస్తుంది. 'బి' అనే ఉపాధ్యాయుడు 01.07.2018 కన్నా ముందే కేడర్ మారినందున ఆయనకు 30 సం॥ల ఇంక్రిమెంట్ లభించదు.**

**ప్రశ్న** : స్కూల్ అసిస్టెంట్‌గా వేరు వేరు సబ్జెక్టులకు ఒకేసారి పదోన్నతి పొందిన ఇరువురు ఎస్‌జిటి ఉపాధ్యాయులు ఒకేరోజు విధుల్లో చేరారు. వారిలో ఎవరు సీనియర్? ఇటీవల డైరెక్టర్‌గారు ఇచ్చిన సర్క్యులర్‌లో ప్రొబేషన్ తేదీ ఒకటే అయినప్పుడు పుట్టిన తేదీ పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు కదా.

**– బి.సూర్య, కృష్ణా జిల్లా**

**జవాబు** : **ఉద్యోగుల/ ఉపాధ్యాయుల సీనియారిటీ ఏపీ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీసులు 1996నందలి రూల్స్ 33,34,35,36,37ల ననుసరించి నిర్ణయించబడుతుంది. ఆయా సందర్భాలను బట్టి ఈ నిబంధనలలో ఒకటి గాని, ఒకటి కంటే ఎక్కువ నిబంధనలను గాని పరిగణనలోనికి తీసుకోవాల్సి ఉంటుంది.**

**1) రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ లేక వేరే సెలక్షన్ కమిటీచే ఎంపిక చేయబడిన అభ్యర్థుల మెరిట్ లిస్టులోని ప్రాధాన్యతా క్రమంలో ఎటువంటి అంతర్గత మార్పు చేయరాదు. దీనినే ఇంటర్ సే సీనియారిటీ అంటారు. (రూల్ 33బి) అనగా ఒక క్యాడర్లో నియామకమునకై తయారుచేయబడిన సెలక్షన్ లిస్టు బట్టిగాక మెరిట్ లిస్ట్‌నే సీనియారిటీకి పరిగణించవలసి ఉంటుంది. అట్టి సీనియారిటీ ప్రాతిపదికగానే తదుపరి ప్రమోషన్ పోస్టుల (ఉదా: సె.గ్రే నుండి ఎస్ఏ) నియామకం జరుగుతుంది. అదే సీనియారిటీ అనగా ఫీడర్ క్యాటగిరి సీనియారిటీ ప్రమోషన్ కేడర్లో కొనసాగుతుంది.**

**2) ఇతర సర్వీసుకు చెందిన పోస్ట్ (ఉదా: హెచ్ఎం)నకు వేరువేరు నియామక యూనిట్లు నుండి నియామకము చేయు సందర్భంలో రూల్ 33ఏ నందలి నిబంధననుసరించి అనగా వారి వారి యూనిట్లలోని నియామక తేదీ ప్రాతిపదికగా ఏకీకృత సీనియారిటీ లిస్ట్‌ను తయారు చేయాలి (రూల్ 34). అయితే ఒకే యూనిట్లోని అభ్యర్థుల యొక్క ఇంటర్ సే సీనియారిటీకి భంగం కలుగరాదు. కనుక కేటగిరి - III నుండి కేటగిరి -II పోస్టులకు ప్రమోషన్ ఇచ్చునప్పుడు రూల్ 33బిను, కేటగిరి -II నుండి కేటగిరి-I పోస్టులకు ప్రమోషన్ ఇచ్చునప్పుడు రూల్ 34ను అనుసరించి సీనియారిటీ లిస్టు తయారు చేయాలి. అదే విషయాన్ని పాఠశాల కమిషనర్ ఉత్తర్వులు ఆర్.సి. నెంబర్. 142/సి3-1/2011 తేదీ.19-4-2011 మరియు 11-8-2011 ద్వారా తెలియ చేయడమైనది. అటుపై అనగా హెచ్ఎం/ఎంఈఓ పోస్టులలోని వారి సీనియార్టీని రూల్ 36 (a)ననుసరించి చేయవలసి ఉంటుంది.**

ఉద్యమ వార్తలు

# సిపిఎస్ రద్దుకై మండల/పట్టణ, జిల్లా కేంద్రాలలో నిరసనలు

**సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మార్చి 15-19 వరకు మండల / పట్టణ కేంద్రాలలోనూ, మార్చి 20న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.**

**తూర్పుగోదావరి**

### సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

**కరప :** తూర్పు గోదావరి జిల్లా, కరప మండల తహాశీల్దార్ కార్యాలయం వద్ద మార్చి 19న మండల యూ టీ ఎఫ్ అధ్యక్షుడు రాజబాబు ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోరుతూ గౌరవ అధ్యక్షులు వడ్డి వెంకటేశ్వరరావు, వీరబాబు, వెంకటలక్ష్మి సుమారు 50 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తహశీల్ధార్ వారికి రిప్రజంటేషన్ ఇచ్చుట జరిగింది.

**పశ్చిమగోదావరి**

### పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

**కాళ్ళ :** సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశలవారీ పోరాటంలో భాగంగా ఈరోజు కాళ్ళ తహశీల్దార్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ కాళ్ళ మండల కమిటీ ఆధ్వర్యంలో లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభి రామయ్య, సీనియర్ నాయకులు కె. సత్యనారాయణ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. రాజమౌళి కోటేశ్వరస్వామి జి. రామకృష్ణం రాజు, నాయకులు శంకర్, కిషోర్, అప్పలరాజు, అప్పలాచారి, అప్పలనాయుడు, వర్మ, నరసింహ రాజు, విష్ణుప్రసాద్, రజని, వరలక్ష్మి, సీతాదేవి, సునీత, సుస్మిత, మొదలగు వారు పాల్గొన్నారు.

**గుంటూరు**

### సిపిఎస్ రద్దు కోరుతూ బైక్‌లపై నిరసన ర్యాలీ

తక్షణమే సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన్ మందిరం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు యుటియఫ్ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ బైకు ర్యాలీని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా అధ్యక్షుడు పి.ప్రేమ్ కుమార్, ప్రధానకార్యదర్శి ఎం.కళాధర్, గౌరవాధ్యక్షులు పి.వి. శ్రీనివాసరావు, సహాధ్యక్షురాలు ఏఐ శివపార్వతి, కోశాధికారి యు. రాజశేఖరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి.విజయ కమల, ఆదిలక్ష్మి, ఆదినారాయణ, వెంకటేశ్వరరావు, చిన్నం శ్రీను, జి. శాంతారావు, జి.వెంకటేశ్వర్లు, డి.కాంతారావు, షకీల బేగం, ఎన్.వి. జగదీష్ కుమార్, తిరుపతి స్వామి, రవిబాబు తదితరులు పాల్గొన్నారు. కొల్లిపర మండలంలో జరిగిన నిరసన కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వర రావు, మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మృత్యుంజయ రావు, కాలేషావలి పాల్గొన్నారు. దుగ్గిరాలలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమకుమారి, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, గోపీనాథ్, రాష్ట్ర కౌన్సిలర్ దౌలా తదితరులు పాల్గొన్నారు.

**చిత్తూరు**

### సిపిఎస్ రద్దు అయ్యే వరకు యుటియఫ్ నిరంతర పోరాటం

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకునే విధంగా సిపిఎస్‌ను వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించడానికి తగిన ఉత్తర్వులు ఇవ్వాలని లేకుంటే యుటియఫ్ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం కొనసాగిస్తామని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ పేర్కొన్నారు.

రాష్ట్ర యుటియఫ్ పిలుపులో భాగంగా రేణిగుంట మండల విద్యా శాఖ కార్యాలయం ఎదురుగా సిపిఎస్ రద్దు కోసం జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ అధికారంలోకి వచ్చిన వారంలో సిపిఎస్‌ను రద్దు చేస్తానన్న ముఖ్యమంత్రి ఇప్పటికీ ఒక నిర్ణయం తీసుకోలేదని, దీనివల్ల సిపిఎస్ కింద ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని, కాబట్టి వెంటనే సిపిఎస్ రద్దు చేయాలని కోరారు.

ఐక్యఉపాధ్యాయ పత్రికా ప్రధాన సంపాదకులు పి.బాబురెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం యుటియఫ్ దశలవారీ పోరాటాల్లో భారీ ఎత్తున ర్యాలీ, ప్రదర్శన నిర్వహిస్తామని తెలియజేసారు.

ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఈ నెల 30లోపు రోడ్‌మ్యాప్ ఇవ్వని పక్షంలో ఏప్రిల్ 3వ తేదీన తిరుపతిలో వేలమంది సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులతో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించి ప్రభుత్వాన్ని నిలదీస్తామని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు జిల్లా అధ్యక్షులు కె.ముత్యాలరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ దేవరాల నిర్మల, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చంద్రశేఖర్, హరినాధ్‌తో పాటు నాయకులు అల్లాబక్షు, రఘు, చిట్టిబాబు, జహంగీర్, జనార్ధన్, రోజా, ప్రవీణ రేఖ, మురళి, మోహన్‌బాబు, చాంద్‌బాషా, వేణుగోపాల్, బ్రహ్మానంద రెడ్డి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కడప**

### ఎస్‌జిటి పోస్టుల రద్దును ఉపసంహరించుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం ఎస్జీటీ పోస్టులను రద్దుచేస్తూ ప్రాథమిక విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజ తెలిపారు. 4764 ఎస్జీటీ పోస్టులను రద్దుచేసి ఆదర్శ పాఠశాలకు బదిలీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.హరి ప్రసాద్,జాబిర్,జిల్లా సహాధ్యక్షులు వై రవికుమార్,రూతు ఆరోగ్య మేరి, జిల్లా ట్రెజరర్ పి మహేష్ బాబు జిల్లా కార్యదర్శి ఎస్ దావుద్దీన్,కడప పట్టణ అధ్యక్షులు కరీముల్లా,సి కె దిన్నె మండల ట్రెజరర్ రమణ,ఓబుల వారి పల్లె మండల అధ్యక్షులు దేవ దత్తం మరియు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

## సిపిఎస్‌పై కాలయాపన వద్దు

కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు యుటియఫ్ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోసం నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంగా సిపిఎస్ రద్దుపై ప్రకటన చేశారని గుర్తు చేసారు. అధికారంలోకి వచ్చిన నెలలోగా సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించారన్నారు. అధికారంలోకి వచ్చి 3 సం॥ దాటుతున్నా ఇప్పటి వరకు కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారు తప్ప రద్దుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున మరోసారి ఆందోళన బాట పట్టాల్సి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి జి.సుధాకర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు జయరాజు, హేమంత్ కుమార్, శాంతిప్రియ, నాగజ్యోతి, నవీన్, రవికుమార్, యెహోషువ, ముర్తుజావళి, నరసింహులు, ఇబ్రహీం, మద్దిలేటి పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దుకై రోడ్‌మ్యాప్ ప్రకటించాలి

**డోన్ :** ముఖ్యమంత్రి గారు మాట ఇచ్చిన ప్రకారంగా సి.పి.యస్. విధానాన్ని రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి,యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్ ఎస్ బాబు, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యుటిఎఫ్ డోన్ తాలుకా ఆధ్వర్యంలో డోన్ మండల విద్యా వనరుల కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.ఎస్.బాబు, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు రామమూర్తి, సర్వజ్ఞ మూర్తి, సీనియర్ నాయకులు లతీఫ్, బివై.సుబ్బ రాయుడు, ఖలీల్, జయ రాముడు, రమణ, వాసవి, హమీద్, లక్ష్మయ్య, చంద్ర మోహన్, రవి కుమార్ రెడ్డి, రమేష్ నాయుడు, సుమన్, చంద్ర మౌళి, సుబ్రమణ్యం, జయ గోపాల్, గంగాధర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్యాపిలి :** ముఖ్యమంత్రి గారు మాట ఇచ్చిన ప్రకారంగా సి.పి.యస్. విధానాన్ని రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు నరసింహారెడ్డి, శాంతి ప్రియ, మండల శాఖ అధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి,జిల్లా సీనియర్ సీనియర్ నాయకులు లతీఫ్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సి.పి.ఎస్. రద్దు చేయాలని యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో ప్యాపిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ఎదుట యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో శాంతి ప్రియ,సర్వజ్ఞ మూర్తి, ఉపాధ్యాయులు నిర్మల దేవి, మహేశ్వరమ్మ, శాంతి ప్రియ, మౌలాలిబీ, జయ లక్ష్మి, సుజాత, సుజాత, లక్ష్మి, అనురాధ, వాసవి, మోహన్, రమేష్ నాయుడు, స్వాతి, సల్మా, భారతి, రోహిణి, యేసు రాజు, అంబేద్కర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేయాలి

**ఎమ్మిగనూరు :** సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప డిమాండ్ చేసారు. యుటియఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు.

ఈ కార్యక్రమంలో యస్.దావీదు, బి.జి.మాదన్న, బి.రామాంజ నేయులు, కె.నాగరాజు, కె.పరమేష్, బుగ్గ నాగరాజు, బి.మోహన్ కుమార్, శ్రీనివాసులు, నాగరాజు, రవికుమార్, అల్లాబక్షు, నల్లా రెడ్డి, ఈ.రామాంజనేయులు పాల్గొన్నారు.

**గోనెగండ్ల :** స్థానిక ఎమ్మార్వో ఆఫీసు దగ్గర యుటియఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ జిక్రియా, బాబు, రాఘవేంద్ర, వెంకటరమణ, విజయ్ కుమార్, లింగన్న, బాషా, దుబ్బన్న, నాగరాజు, నాగేశ్వరరావు, శంకర్ నాయక్, పద్మ, రామ్మోహన్ రావు, ఖాజాన్న, లక్ష్మన్న మొ॥ వారు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో** మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రంగన్న, ప్రసాద్, నాయకులు జయరాజు, నాగేంద్రయ్య, కిష్టన్న, మద్దులేటి పాల్గొన్నారు.

**అనంతపురం**

## సిపిఎస్ మాట తప్పకండి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సి.పి.ఎస్ రద్దుకై కె.ఎస్.ఆర్.గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ముందర జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్రారెడ్డి గారి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం గేయానంద్ హాజరై సీఎం గారు పాదయాత్ర లో ఇచ్చిన హామీ ప్రకారం సి పి ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి వి కోటేశ్వరప్ప మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసే వరకు నిరంతరం ఉద్యమం నిర్మిస్తామని తెలిపారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల రంగయ్య సంఘీభావంగా ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రమణయ్య ,జిల్లా సహాధ్యక్షులు సరళ, కోశాధికారి లింగమయ్య, సీనియర్ నాయకులు సీకే నాగేంద్రబాబు, పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎం సుధాకర్, జిల్లా కార్యదర్శులు రామప్ప, రాఘవేంద్ర ప్రమీల,లక్ష్మిదేవి,ఎ పీ ఎం ఎస్ టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు,వివిధ మండల/పట్టణ/ నగర శాఖల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు శేఖర్, నారాయణస్వామి, మహబూబ్ బాషా,వెంకటనాయుడు, రామాంజనేయులు, శ్రీనివాసులు, నాగరాజు, రాజశేఖర్, సుబ్బరాయుడు, వినయ్ కుమార్, అనిల్ కుమార్, వీరాచారి, చంద్రశేఖర్,శేషప్ప తదితరులు పాల్గొన్నారు

ఉద్యమ వార్తలు

# వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు

**కృష్ణా**

### సిపిఎస్‌ను రద్దు చేయాలి

సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని యుటియఫ్ కలిదిండి మండలశాఖ కోరింది. సామాజిక భద్రతలేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ కలిదిండి మండల తహశీల్దార్ రామకృష్ణకు వినతి పత్రాన్ని అందజేసారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.రాజమోహన్, సిహెచ్.వి.సుబ్బారావు, జిల్లా కార్యదర్శి పి.సాగర్‌బాబు, రాష్ట్ర కౌన్సిలర్ నున్న ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు బి.ప్రసన్నకుమారి, సురేష్, రామాంజనేయులు, అప్పారావు, అజయ్‌కుమార్, నారాయణదాసు, మావుళ్ళేశ్వరరావు, నాగలక్ష్మి, సౌభాగ్యలక్ష్మి, తేజావతి, అమీనా సుల్తానా, నాగరాజు, ఏసురాజు మరియు 20మందిపైగా హాజరైనారు.

**చిత్తూరు**

### ఆర్‌జెడికి వినతిపత్రం

చిత్తూరు జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు కడపలో ఆర్.జె.డి.కి ప్రాతినిధ్యం చేసారు.

డెప్యుటేషన్‌లను రద్దు చేయాలని, మార్కులతో కూడిన ఇంటి గ్రేటెడ్ సీనియారిటీ జాబితాను విడుదల చేయాలని, 610 జీ ఓ తో కొనసాగుతున్న ఉపాధ్యాయులకు కూడా అక్రమంగా పదోన్నతులు ఇస్తున్నారని దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అక్రమ పదోన్నతులు రద్దు చేయాలని డిమాండు చేశారు...

అలాగే స్కావెంజర్లకు 19 నెలలుగా బకాయివున్న జీతాలు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని, తిరుపతి అర్బన్ ఎం.ఇ.ఓ, పరిధిలోని జెడ్.పి. పాఠశాలల్లో పి.డి. అకౌంట్లు విషయంలో కొనసాగుతున్న ప్రతిష్టంభనను తొలగించడానికి చర్యలు తీసు కోవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మీ రాజా రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ ఎస్ నాయుడు, జిల్లా అధ్యక్షుడు ముత్యాల రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.వి. రమణ, రాష్ట్ర కౌన్సిలర్ దాసరిమునెయ్య, నాయకులు మస్తానయ్య లు పాల్గొన్నారు.

**కర్నూలు**

### సబ్‌ట్రెజరీ కార్యాలయంలో అవినీతి దందాను అరికట్టాలి

జిల్లాలోని సబ్‌ట్రెజరీ కార్యాలయాలలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు 11వ పిఆర్‌సి అమలు చేయడానికి జరుగుతున్న అవినీతి దందాను అరికట్టాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21న జిల్లా ఖజానా అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప మాట్లాడుతూ ఫిబ్రవరి నెల జీతం కొరకు జిల్లాలోని అన్ని ఎస్‌టిఓ కార్యాలయాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల పే రోల్ మరియు వెరిఫికేషన్ చేస్తున్నారు. ఈ సందర్భంలో వెరిఫికేషన్ చేసి ఎస్‌టిఓలు కన్ఫర్మేషన్ చేయాలంటే ప్రతి ఉపాధ్యాయుడు 200 నుండి 500 వరకు ఇవ్వాల్సిందేనని కొన్ని చోట్ల ఎస్‌టిఓలు మరికొన్ని చోట్ల ఎస్‌టిఓ కార్యాలయ సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు. ఇవ్వని వారికి వెరిఫికేషన్ నిలిపివేస్తున్నారు. పిఆర్‌సి పేరుతో ఎస్‌టిఓ కార్యాలయాల్లో జరిగే అవినీతిని యుటియఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. అవినీతిని అరికట్టాలని డిటిఓని కోరడమైనది.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు జయరాజు, ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్, కార్యదర్శి నవీన్ పాటి, వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పై డి.ఇ.ఓ. వి.రంగారెడ్డి గారిని కలిసి రెప్రజెంటేషన్ చేస్తున్న జిల్లా నాయకులు జె.ఎల్లప్ప, జె.సుధాకర్, జయరాజు, హేమంత్ కుమార్ ప్రాతినిధ్యం చేసారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏవిఎస్ వర్ధంతి సభలు

**కృష్ణా**

**గుడివాడ :** మార్చి 21న అప్పారి వెంకటస్వామి గారి 21వ వర్ధంతి కార్యక్రమం గుడివాడ ప్రాంతీయ కార్యా లయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ కృష్ణా జిల్లా సహాధ్యక్షులు నీలం ప్రభాకరరావు, కృష్ణా జిల్లా కార్యదర్శి గాలి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ నున్న ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా శ్రీనివాసరావు, గుడివాడ పట్టణ ప్రధానకార్యదర్శి పాషా హుస్సేన్, ముదినేపల్లి మండల అధ్యక్షులు బాయాజీ, మాజీ జిల్లా కార్యదర్శి శ్రీనాగ్, రాజేష్, మురళీ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు**

యుటియఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి 21వ వర్ధంతి సభ యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య వక్త యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య గారు మాట్లాడుతూ వెంకటస్వామి గారు ఉపాధ్యాయులు సమాజ దిశా నిర్దేశకులుగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ కలిగి పని చేయాలని కోరారు. నేటి తరం హక్కుల కోసమేకాక బాధ్యతలకు కూడా నిలబడి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కొరకు కృషి చేయాలన్నారు. 25 సం॥ల పాటు రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని పటిష్టం చేయటం కోసం వెంకట స్వామి ప్రధానకార్యదర్శిగా పనిచేసారన్నారు. వారి బాటలో నడపటం అంటే ఉద్యమాన్ని విస్తృతపరచడమే అన్నారు.

(తరువాయి 5వ పేజీలో)

ఉద్యమ వార్తలు

# మహిళా దినోత్సవాలు

## గుంటూరు

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**తెనాలి :** ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని యుటియఫ్ ప్రాంతీయ శాఖల కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి దుగ్గిరాల మండల సహాధ్యక్షురాలు జి.విజయలక్ష్మి అధ్యక్షత వహించగా యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులురాలు ఎ.నాగకుసుమ కుమారి "మహిళల వివక్షత – ప్రపంచ వ్యాప్తంగా పాత్యాంశాల ప్రభావం" అనే అంశంపై ప్రసంగించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి బాబు రాష్ట్ర కౌన్సిలర్ గయాసుద్దౌల, దుగ్గిరాల మండల గౌరవాధ్యక్షురాలు కామాక్షి, ప్రాంతీయ శాఖల యుటియఫ్ కార్యకర్తలు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకాశం

### అన్నింటా మనమే - అంతామనమే అయినా ఎందుకూ వివక్ష ?

ఇప్పుడు అన్నిరంగాలలో మహిళలు రాణిస్తున్నారని, ఇంటా – బయట తమ సర్వశక్తులు, మేధస్సు వినియోగించి కుటుంబాలను, సమాజాన్ని అభివృద్ధి చెందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని, అయినప్పటికీ లింగ వివక్ష రూపాలు మార్చుకుంటూ ఇంకా కొనసాగుతుండటం బాధాకరమని, ఈదుస్థితిని మార్చేందుకు మహిళా ఉపాధ్యాయులు చైతన్యవంతమైన పాత్ర పోషించాలని అన్నారు.

యు.టి.యఫ్ జిల్లా కార్యాలయము నందు పి.ఉషారాణి అధ్యక్షతన మార్చి 8న జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్స కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డా॥ గోపాళం కోమళి మాట్లాడుతూ కుటుంబంనుండే లింగసమానత్వం మొదలవ్వాలని, మానవ విలువలు, నైతిక విలువలు నేర్పించాలని, ఉన్నతసమాజ మార్పుకోసం ఈదిశగా కృషిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

ఒంగోలు డిప్యూటి డి.ఇ.ఒ జె.అనితారోజ్‌మేరి మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు హక్కులకై చట్టబద్దంగా పోరాడుతూనే విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. యు.టి.యఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ మాహిళా సాధికారతకోసం ఉపాధ్యాయులు స్ఫూర్తిదాయకంగా నిలవాలని, సంఘటితంగా ఉద్యమాలలో ముందుకురావాలని కోరారు.

రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజసులోచన మరియు జిల్లా సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం మహిళా ఉద్యోగులకు ఇస్తున్నట్లు, రాష్ట్ర ప్రభుత్వం కూడ మహిళా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాల చైల్డ్‌కేర్‌లీవ్ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యు.టి.యఫ్ జిల్లా నాయకురాలు కె.ఝాన్సీలక్ష్మి బాయి, డి.జోత్స్న, ఐద్వ నగరకార్యదర్శి కె.రమాదేవి గార్లు మరియు ఒంగోలు ప్రాంతీయ మండలాల నుండి 250మంది పైగా మహిళా ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

**కనిగిరి డివిజన్ :-** యు.టి.యఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు యన్.రామచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ యస్.ఉమామహేశ్వరి, యన్.యఫ్.డబ్లు.టి.జిల్లా అధ్యక్షురాలు జి.వి.సుబ్బరత్నమ్మ మరియు నాలుగు మండలాల మహాళా కార్యదర్శులు, సహాధ్యక్షులు పాల్గొన్నారు.

**కందుకూరు డివిజన్ :-** ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మున్వర్ సుల్తాన, సి.ఐ.టి.యు నాయకురాలు పి.సరస్వతి, యు.టి.యఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి.వీరమ్మ, డివిజన్ మహిళా కన్వీనర్ పి.జ్యోతికుమారి, సి.హెచ్.పద్మావతి, యస్.ప్రసన్న కుమారి, ఆడిట్ కమిటి సభ్యులు టి.సరోజని పాల్గొన్నారు.

**బి.పేట :-** జి కృష్ణవేణి, ఎంపీడీవో కవిత చౌదరి, విద్యాశాఖ అధికారి జింకా వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనక దుర్గ, కె పద్మ, కేజీబీవీ ప్రత్యేక అధికారి సిహెచ్ సత్యవతి మరియు జిల్లా కార్యదర్శి ఐ.వి.రామిరెడ్డి పాల్గొన్నారు. మండల శాఖ నాయకులు ఖాసిం వలి, ఎస్ లక్ష్మి రెడ్డి, పీవీ రాజశేఖర్ ,ఈ వెంకట్రావు, నాగేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులు మండలంలో పనిచేయుచున్న 70 మహిళా ఉపాధ్యాయులు హాజరైనారు.

**మార్కాపురం :-** బేబీ రాణి, ఆర్.డి.ఒ లక్ష్మీ శివజ్యోతి, గజ్జలకొండ వైద్యాధికారి సుమిత, తర్లుపాడు మండల విద్యాశాఖ అధికారి డి.సుజాత, మార్కాపురం మండల విద్యాశాఖ అధికారి బి.రాందాస్ నాయక్, పట్టణంలో పనిచేసే ప్రముఖ న్యాయవాది ఉషశ్రీ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సునీత, యు.టి.యఫ్ సీనియర్ నాయకురాలు యం.ప్రేమమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఝాన్సీ పాల్, పార్వతమ్మ, రూతు కుమారి, ఖలిమా భాను, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ.వి .వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి పి. ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్ బి. శ్రీరాములు, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ వెన్న. వెంకటరెడ్డి, పి. వెంకటేశ్వర్లు, అల్లూరి రెడ్డి, పాపయ్య, వినుకొండ .రాజేష్, వెంకటరావు, దండ.వెంకట్ రెడ్డి, రాహేలమ్మ, హైమావతి, రవిచంద్ర ,సీఐటీయూ రఫీ తదితరులు పాల్గొన్నారు.

**సి.యస్.పురం :-** యు.టి.యఫ్ నాయకులు వేముల. శైలజ, ఐద్వా జిల్లా కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి, సి.ఐ.టి.యు నాయకులు పి.తిరుపతిరెడ్డి, మహిళా కార్యకర్తలు జె. భారతి, వినీల, మహేశ్వరి, లలిత ఐద్వా మహిళా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**గిద్దలూరు డివిజన్ :-** జెడ్పి. హెచ్.యస్ గిద్దలూరు ఇన్‌చార్జ్ హెచ్.యం., రిటైర్డ్ హెచ్.యం. డి.సుశీల, ఆర్.మల్లీశ్వరి, టి.నాగమణి, వి.రంగసుధ, డి.శ్రీవేణి, జి.కోటేశ్వరి, వి.సుభాషిని, యు.టి.యఫ్ జిల్లా కార్యదర్శి బి.రంగారెడ్డి, గిద్దలూరు మండల అధ్యక్షులు యం.సత్యనారాయణ రెడ్డి, ప్రాంతీయ మండలాల నాయకులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కర్నూలు

### మానవ హక్కులే మహిళల హక్కులు

**ఎమ్మిగనూర్ :** మన దేశంలో మహిళా దినోత్సవాన్ని మహిళా పోరాట దినోత్సవం గా జరుపుకుంటే సమంజసంగా ఉంటుందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, అడ్వకేట్ విమల పేర్కొన్నారు. ఎమ్మిగనూర్ డివిజన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీదేవి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక వీవర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ విలువలు- మహిళల హక్కులపై అడ్వకేట్ నిర్మల మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప,రామాంజినేయులు మహిళానాయకులు జయమ్మ, ఉమ, నాగస్వర్ణలత, తులశమ్మ, శైలజారాణి, పద్మ, అరవింద, వరలక్ష్మి, సుమలత, పావని, శకుంతల, చంద్రకళ, మహేశ్వరి, ఆస్మా, గీతారాణి, విజయలలిత తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**ప్యాపిలి :** మహిళలు ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల్లో రాణించాలని ప్యాపిలి మండల ఎం.పి.పి గోకుల్ లక్ష్మీ ఆకాంక్షిం చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో ప్యాపిలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు మండల శాఖ అధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు. మండల వైస్ ఎం పి పి రాజా రూప గారు మాట్లాడుతూ తల్లిగా, భార్యగా, అక్కగా, చెల్లిగా ఉంటున్న మహిళలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి అన్నారు. ప్యాపిలి సర్పంచ్ లక్ష్మి దేవి మాట్లాడుతూ మహిళలు శక్తిగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు అదే విధంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మండలంలోని మహిళా ఉపాధ్యాయులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళా ఉపాధ్యాయులకు బహు మతులను ప్రదానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు నరసింహారెడ్డి, శాంతి ప్రియ,యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు లతీఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల దేవి,మండల శాఖ గౌరవాధ్యక్షులు లక్ష్మి నాయక్, ఆర్థిక కార్యదర్శి మోహన్,ఉపాధ్యాయులు ప్రశాంతి, సుజాత, జయ లక్ష్మి, పార్వతి, శిరీష, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

**ప్యాపిలి :** భారత జాతిని దాస్య విముక్తి గావించడానికి, పర దేశీయులైన బ్రిటీష్ అధికార సేనలకు దీటైన సవాలు విసిరి, యువ పోరాట యోధుడై స్వాతంత్ర్య సమరంలో విప్లవాగ్నిని జ్వలింపజేసిన మేటి దేశ భక్తుడు, విప్లవ చైతన్యానికి మారు పేరు. బ్రిటీష్ వారిని క్షమాభిక్ష కోరక ఉరికొయ్యల ఉగ్గు పాలు తాగిన అమరవీరుడు భగత్ సింగ్ అని, భగత్ సింగ్ ఆశయాలను సాధించాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ప్యాపిలి మండల పరిధిలోని ఏనుగు మర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు పాఠశాల భోజన విరామ సమయంలో యుటియఫ్ జిల్లా కౌన్సిలర్ లోకేశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 23 సం॥ల వయసులోనే స్వాతంత్ర్య కాంక్ష కలిగి బ్రిటీష్ వారిని ఎదిరించిన విప్లవ జ్యోతి భగత్ సింగ్ అని కొని యాడారు. అనంతరం భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కౌన్సిలర్ చంద్రమోహన్, నాగాంజనేయులు, ఉపాధ్యాయులు సుమన్, జయగోపాల్, మార్తమ్మ, ఉమా, శివ, పాల్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

(3వ పేజీ తరువాయి )

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.కళాధర్, జిల్లా కోశాధికారి వి. రాజశేఖర్, జిల్లా కార్యదర్శులు సిహెచ్. ఆది నారాయణ, జి.వెంకటేశ్వర్లు, ఎన్.వి.జగదీష్‌కుమార్, జి.వెంకటేశ్వర్లు (చేబ్రోలు), సైదా, రాజశేఖర్‌రెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు, రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన ఏవిఎస్ గారి వర్ధంతి సభలు రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కె.సాంబశివరావు, డి.సందీప్, నర్సయ్య, తెనాలి పట్టణ శాఖ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నూలు

**ప్యాపిలి :** యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ అధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఎవిఎస్ వర్ధంతి సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు లతీఫ్ యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్లు చంద్ర మోహన్, అంజనప్ప,రఘు నాయక్, మండల కార్యదర్శి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

**డోన్ డివిజన్:** అప్పారి వెంకట స్వామి వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతపేట డోన్ నందు మండల అధ్యక్షుడు రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి,జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.ఎస్.బాబు జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు లక్ష్మయ్య, ప్యాపిలి మండల అధ్యక్షుడు సర్వజ్ఞ మూర్తి,సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి, లక్ష్మి కాంతరెడ్డి, సుబ్బారాయుడు, లతీఫ్, సురేష్, వెంకటేశ్వర్లు, ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వర్లు, అంజనప్ప, రఘునాయక్, చంద్రమోహన్, ముని రాజు, సుమన్, హమీద్, మురళి,తదితరులు పాల్గొన్నారు

జిల్లా మహాసభ

# దండగమారి పిఆర్‌సితో దగా



రాష్ట్ర ప్రభుత్వం జనవరి 7వ తేదీన ప్రకటించిన దండగమారి పిఆర్‌సితో ఉపాధ్యాయ, ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని శాసన మండలిలో పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాల సుబ్రహ్మణ్యం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా పీలేరులో జనవరి 9వ తేదీన జరిగిన యుటియఫ్ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన నిలబడాల్సిన ప్రభుత్వం అత్యంత దుర్మార్గమైన పిఆర్‌సి ప్రకటించిందని, పిఆర్‌సి పేరుతో ఉద్యోగుల గొంతు కోస్తోందన్నారు. ఈ పిఆర్‌సిని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో మొట్టమొదటగా పీలేరు నుంచి సమర శంఖాన్ని పూరిస్తున్నట్లు ప్రకటించారు. విజయవాడ వేదికగా ఉపాధ్యాయ, ఉద్యోగ, ఎన్‌జిఓ, నిరుద్యోగ, యువజన సంఘాలతో చర్చించి ప్రభుత్వంపై పోరాటానికి కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాలలకు మంగళం పాడాలని చూస్తోందనీ, దీనివల్ల ప్రాథమిక విద్య ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. తక్షణం ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని మానుకోవాలని, లేదంటే విద్యారంగాన్ని పరిరక్షించే సంఘంగా యుటియఫ్ సహ కారంతో నిరసన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు.

ఈ సందర్భంగా పీలేరు పట్టణంలో యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి పిఆర్‌సికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

ఈ మహాసభల్లో రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.బాబురెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతి రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ఎస్ నాయుడు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.ముత్యాలరెడ్డి, జి.వి.రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదాశివారెడ్డి, యుటియఫ్ నాయకులు రాధాకృష్ణ, శివా రెడ్డి, చంద్రశేఖర్, సుధాకర్ నాయుడు, నిర్మల, సూర్యప్రకాష్, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. విజయవంతంగా జిల్లా మహాసభలు నిర్వహించిన పీలేరు ప్రాంతీయ మండల శాఖల నాయకులను, కార్యకర్తలను అభినందించారు.

**పిఆర్‌సిపై పోరాటానికి నాంది పలికిన పీలేరు మహాసభలు**

అశాస్త్రీయంగా ప్రకటించిన పిఆర్‌సిపై పోరాటానికి నాంది పలికిన మహాసభలుగా చిత్తూరు జిల్లా పీలేరులో జరిగిన యుటియఫ్ మహాసభలు నిలిచిపోయాయి. జనవరి 9వ తేదీన జిల్లా పీలేరులో ఆ జిల్లా మహాసభలు అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. అప్పటికే జనవరి 7వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పిఆర్‌సి లోని అసంబద్ధ అంశాలపై ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్రంగా చర్చ జరుగుతున్న తరుణంలో, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, యుటియఫ్ నాయకులు వ్యూహాత్మక ఆలోచనల ఫలితంగా అప్పటికప్పుడు ఉపాధ్యాయుల అసంతృప్తిని పిఆర్‌సిపై పోరాటానికి వేదికగా మలిచారు. వేలాదిమంది యుటియఫ్ కార్యకర్తలు పిఆర్‌సి వ్యతిరేక నినాదాలతో, పిఆర్‌సికి వ్యతిరేకంగా మహాప్రదర్శన నిర్వహించి, మానవహారం ఏర్పాటుచేసి, రాష్ట్ర వ్యాప్త పోరాటానికి నాంది పలికారు.

ఒక పక్క పిఆర్‌సిపై ఉపాధ్యాయుల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత, మరోప్రక్క ప్రభుత్వ మొండి వైఖరి కలిసి మన రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన పిఆర్‌సిపై మహోన్నత ఉద్యమానికి పీలేరు మహాసభల వేదికగా అంకుర్పాణ జరిగింది.

ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులురెడ్డిలు చేసిన ప్రసంగాలు, రాష్ట్ర గౌరవాధ్యక్షు లు పి.బాబురెడ్డి, ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్‌లు పిఆర్‌సి లోని అశాస్త్రీయ అంశాల గురించి ఉపాధ్యాయులకు విశ్లేషించిన తీరు యుటియఫ్ కార్యకర్తలతో బాటు యావత్ ఉద్యోగ వర్గాన్ని చైతన్యం చేసి పిఆర్‌సిపై పోరుబాట పట్టడానికి దోహదం చేసాయని చెప్పవచ్చు.



జిల్లా మహాసభ

# ఉత్సాహంగా గుంటూరు జిల్లా మహాసభలు






గుంటూరు జిల్లా మహాసభలు మార్చి 6న గుంటూరులో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. తొలుత పతాకావిష్కరణ జరిగింది. జాతీయ పతాకాన్ని యుటియఫ్ సీనియర్ బాధ్యులు వి.విశ్వనాథం, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కె.జోజయ్య, యుటియఫ్ పతాకాన్ని యుటియఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి కె.యస్.వి. దుర్గా రావు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమర్ అధ్యక్షతన మహాసభలు ప్రారంభం అయ్యాయి. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రారంభోపన్యాసం చేస్తూ యుటియఫ్ ఉద్యమంలో గుంటూరు జిల్లా పాత్ర ప్రశంసనీయమన్నారు. పిఆర్‌సి అమలులో ప్రభుత్వం అను సరించిన వైఖరిని ఎండగట్టారు. సిపిఎస్ రద్దు కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు.

ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ యుటియఫ్ చేసే పోరాటాలకు పిడిఎఫ్ మద్దతుగా నిలుస్తుందన్నారు. శాసనమండలిలో పిఆర్‌సి, డిఏ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదిస్తామన్నారు. నూతన విద్యా విధానంపై తల్లిదండ్రులను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య మాట్లాడుతూ యుటియఫ్ ఆశయాల పట్ల కార్యకర్తలు అవగాహన పెంచుకోవాలని అన్నారు. సమరశీల పోరాటాలలో భాగస్వాములు కావాలన్నారు. యుటియఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి కె.యస్.వి.దుర్గారావు మాట్లాడుతూ కార్యకర్తలకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని, పోరాటాలలో భాగస్వాముల య్యేలా ప్రోత్సహించాలన్నారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమకుమారి మాట్లాడుతూ పోరాటాలలో మహిళా భాగస్వామ్యం పెరగాలన్నారు.

మధ్యాహ్న సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్ మాట్లాడుతూ పిఆర్‌సి పోరాటం, చర్చలను వివరించారు. యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కొమ్మోజు శ్రీనివాస రావు మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా యుటియఫ్ పని చేస్తుందన్నారు.

అనంతరం కార్యదర్శి రిపోర్టును జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. కళాధర్, ఆర్థిక నివేదికను కోశాధికారి యు.రాజశేఖర్, మహిళా నివేదికను జిల్లా సహాధ్యక్షులు కె.ఆదిలక్ష్మి ప్రవేశ పెట్టారు. చర్చల అనంతరం నివేదికలను ఏకగ్రీవంగా ఆమోదించారు. పలు తీర్మానాలను ఆమోదించారు.

తదుపరి నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు వ్యవహరించారు. ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్. ఎన్.మల్లేశ్వరరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ కన్వీనర్ ఎం.హనుమంతరావు, జిల్లా గౌరవాధ్యక్షులు జి.విజయసారధి, సహాధ్యక్షులు ఎన్.సుందరరావు, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ :** గౌరవాధ్యక్షులు పి.వి.శ్రీనివాసరావు, అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్, సహాధ్యక్షులు ఎన్.సుందర్‌రావు, ఎ.ఎల్.శివపార్వతి, ప్రధానకార్యదర్శి ఎం.కళాధర్, కోశాధికారి యు.రాజశేఖర్ ఎన్నికయ్యారు.

ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు, రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమకుమారి ఎన్నికైన వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా కోశాధికారి యు.రాజ శేఖర్ వందన సమర్పణ చేసారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

## 2022 పిఆర్‌సి హెచ్ఆర్ఏ సవరణ ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Public Services- Government Employees - Implementation of II th PRC - Revised Pay Scales 2022- House Rent Allowance (HRA)- Revised Orders- Issued.

**FINANCE (PC-TA) DEPARTMENT**

**G.O.Ms.No.27** **Dated: 20.02.2022**

**Read the following:**

1. G.O.Ms.No.l, Finance (PC-TA) Deptt,dated 17-01-2022.
2. G.O. Rt. No.I27, GA (Cabinet.!) Deptt, dated 24-01-2022.
3. G.O.Ms.No.341, Finance & Planning (FW:PCH) Department, dated 30-09-1994.
4. Minutes of the meeting of Ministers Committee and representative of the Employees Association dated 05-02-2022.

*****

**ORDER:**

Government have issued Comprehensive Orders on implementation of 11th PRC Revised Pay Scales, 2022 vide reference 1st read above. Revised House Rent Allowance (HRA) has been sanctioned at para 8 of the same.

2. In the reference znd read above, Government have constituted a Committee (Ministers Committee) to deliberate with the Employees' Associations and to clear the apprehensions of the Employees about orders of the Government on the Pay Revision Commission and to sort out the connected issues. Based on *the* representations received from the Employees Associations, the Ministers Committee proposed to revise the House Rent Allowance (HRA) vide the reference 4th read above.

3. Government, after careful consideration of the entire matter & keeping in view the welfare ofthe employees, have decided to revise the rates of House Rent Allowance (HRA) in supersession of the orders relating to House *Rent* Allowance (HRA) at para 8 ofG.O.Ms.No.l, Finance (PC-TA) Department, dated: 17.01.2022.

4. Accordingly, Government hereby order the revised rates of House Rent Allowance (HRA) as detailed below.

| Classification of Cities and Towns based on Population for HRA | Rate (%) | Maximum Ceiling(Rs) |
|---|---|---|
| Andhra Pradesh Bhavan & other Government of A.P offices in New Delhi & Hyderabad. (Greater than 50 lakh ) | 24% of Basic Pay | 25,000 |
| Ananthapur, Eluru, Greater Visakhapatnam Municipal Corporation, Guntur, Kadapa, Kakinada, Kurnool, Nandyal, Nellore, Ongole, Proddatur, Rajahmundry, Tirupathi, Vijayawada, Vizianagaram, Srikakulam, Machilipatnam and Chittoor. [2 lakh-50 lakh (Including all the 13 existing district Headquarters )] | 16% of Basic Pay | 17,000 |
| 1. Palasa, Kasibugga (Srikakulam District) 2. Parvathipuram 3. Bobbili (Vizianagaram District) 4. Tuni, 5.Samalkot, 6. Pithapuram 7. Mandapet, 8. Amalapuram (East Godavari District) 9. Tadepalligudem, 10. Tanuku, 11.Bhimavaram, 12.Narasapur, 13.Palakole (West Godavari District) 14. Jaggaiahpet, 15. Nuzvid, 16.Gudivada. (Krishna District) 17. Macherla, 18.Piduguralla, 19. Tadepalle, 20. Mangalagiri, 21.Sattenapalle, 22. Vinukonda, 23. Narasaraopet, 24.Chilakaluripet, 25. Tenali, 26. Ponnur, 27. Bapatla, 28.Repalle (Guntur District) 29. Markapur, 30. Chirala, 31.Kandukur (Prakasam District), 32. Kavali 33. Gudur, 34.Venkatagiri (Nellore District) 35. Badvel, 36.Jammalamadugu, 37. Pulivendla, 38. Rayachoti, 39.Rajampet, (Kadapa District) 40. Yemmiganur 41. Adoni, 42. Dhone (Kurnool District), 43. Rayadurg, 44. Guntakal, 45. Tadipatri 46. Dharmavaram, 47. Kadiri, 48. Hindupur (Anantapur District) 49. Srikalahasti, 50. Madanapalli, 51. Nagari, 52. Puttur, 53. Punganur, and 54.Palamaner (Chittoor District) (50,000-2 lakh) | 12% of Basic Pay | 13,000 |
| Other places (Less than 50,000) | 10% of Basic Pay | 11,000 |

5. The census figures of 2011 will be taken into consideration for classification under different categories for purpose of drawl of House Rent Allowance.

6. The revised HRA rates are applicable to:
   a. Employees of the State Government.
   b. Employees of Local Bodies and Aided Institutions, including Aided Polytechnics, in respect of those drawing pay in regular pay scale in the Revised Pay Scales, 2022; and
   c. The Work-charged establishment in respect of those drawing pay in Revised Pay Scales of2022.

7. For all employees & officers, HRA is given as per their respective Pay Commission rules which are in force.

8. The existing rules vide the 3rd reference read above regarding payment of House Rent Allowance at the rates applicable to the places located within the periphery of 8 KMs from the towns / cities concerned based on the Notification issued by the District Collector concerned shall continue. A fresh notification shall be issued by the District Collector immediately duly following the prescribed procedure.

9. Separate Orders will be issued in respect of officers of the Andhra Pradesh Higher Judicial Services and Andhra Pradesh State Judicial Services. Separate Orders will also be issued for the employees of Secretariat and Head of Departments.

10. These orders shall come into force with effect from 1-1-2022.

11. The Government will issue necessary amendments to the Andhra Pradesh Public Employment (House Rent Allowance) Rules 1988.
12. This order is available online & can be accessed at http://apegazettte.cgg.gov.in

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**SHAMSHERSINGHRAWAT**

SPECIAL CIDEF SECRETARY TO GOVERNMENT

***

## సెక్రటేరియట్ మరియు శాఖాధిపతుల కార్యాలయం ఉద్యోగులకు సవరించిన హెచ్ఆర్ఏ ఉత్తర్వులు

## GOVERNMENTOFANDHRAPRADESH

## ABSTRACT

Public Services- Government Employees - Implementation of 11th PRC -Revised Pay Scales 2022- House Rent Allowance (HRA) -Revised Orders -Issued.

**FINANCE (PC-TA) DEPARTMENT**

G.O. *Ms.* No.28 Dated: 20.02.2022

**Read the following:**

l. G.O.Ms.No.48, Fin. (HR. V-PC.l) Deptt, dated 30-04-2015.
2. G.O.Ms.No.l 0 I, Finance (HR. VI-TFR-A&L-TA-HRA) Departmen, dt 07-06-2016.
3. G.O.Ms.No. 98, Finance (HR.VI-A&L-TA-MSPA) Departmen, dated 20-06-2017.
4. G.O.Ms.No.l06, Fin. (PC-TA) Department, dated 06-07-2018.
5. G.O.Ms.No.62, Fin. (PC-TA) Department, dated 19-07-2019.
6. G.O.Ms.No.73, Fin. (PC-TA) Department, dated 30-07-2020.
7. G.O.Ms.No.52, Fin. (PC-TA) Departmen4 dated 31-07-2021.
8. G.O.Ms.No.1, Fin. (PC-TA) Department, dated 17-01-2022.
9. G.O.Ms.No.12, Fin.(PC-TA) Department, dated 29-01-2022.
10. G.O. Rt. No.l27, GA (Cabinet. I) Deptt, dated 24-01-2022.
11. Minutes of the meeting of Ministers Committee and representatives of the Employees Association dt. 05-02-2022.

***

**ORDER:**

In the G.O.tst read above, orders were issued for allowing House Rent Allowance@ 30% ofBasic Pay, subject to a maximum ofRs.20,000/- to the employees working in the offices situated in Hyderabad and Secunderabad which fall within the jurisdiction of Greater Hyderabad Municipal Corporation.

2. In the reference 2nd read above, Government have issued orders that the employees of Secretariat & Heads of Departments and other offices who migrated from Hyderabad on shifting the Government Offices shall continue to draw the existing rate of House Rent Allowance@ 30% of Basic Pay subject to a maximum ofRs.20,000/- for a period of one year. Subsequently, orders were issued each year for continuation ofHouse Rent Allowance@ 30% of Basic Pay, subject to a maximum ofRs.20,000/- vide the references 3rd to 7th read above.
3. Government have issued Comprehensive Orders on implementation of 11 til PRC Revised Pay Scales, 2022, vide reference gth read above. Revised House Rent Allowance (HRA) has been sanctioned at para 8 of the same allowing the HRA of 16% for the employees working at the Secretariat at Velagapudi.
4. In the reference 9th read above, Government have issued orders to allow House Rent Allowance @16% to all the employees of the Heads of Departments (HoDs), who relocated from Hyderabad & whose working office locations fall under the 8% HRA area, on par with the employees working in the Secretariat at Velagapudi and other HoDs working in Vijayawada.
5. In the reference 1Oth read above, Government have constituted a Committee (Ministers Committee) to deliberate with the Employees' Associations and to clear the apprehensions of the Employees about orders of the Government on the Pay Revision Commission and to sort out the connected issues. Based on the representations received from the Employees' Associations, the Ministers Committee proposed to revise the House Rent Allowance (HRA) vide the reference 11th read above.
6. Government, after careful consideration of the entire matter & keeping in view the welfare of the employees, have decided to revise the rates of House Rent Allowance (HRA) of the employees working in Secretariat and Heads of Departments, in supersession of the orders issued in the references 8th read above at para 8 and the orders issued in the reference 9th read above.
7. Accordingly, Government hereby orders to revise the rates of House Rent Allowance (HRA) as mentioned hereunder: "HRA @ 24% of the basic pay subject to a maximum ofRs.25,000/- to all employees of Secretariat and Heads of Departments w.e.f 01-01-2022."
8. The revised House Rent Allowance (HRA) to the employees of Secretariat and Heads of Departments shall be continued upto June, 2024.
9. This order is available online and can be accessed at http:/lapegazettte.cgg.gov.in.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**SHAMSHER SINGHRAWAT**

SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

***

## 2022 పిఆర్‌సిలో సిసిఏ

GOVERNMENTOFANDHRAPRADESH

ABSTRACT

Public Services- Government Employees - Implementation of II th PRC - Revised Pay Scales 2022- City Compensatory Allowance (CCA)- Revised Orders- Issued.

FINANCE (PC-TA) DEPARTMENT

**G.O.Ms.No.29** **Dated: 20.02.2022**

**Read the following:**

1. G.O.Ms.No.l, Fin. (PC-TA) Deptt, dated.l7-01-2022.
2. G.O. Rt. No.127, GA (Cabinet. I) Deptt, dated.24-0l-2022.
3. Minutes of the meeting of Ministers Committee and representative of the Employees Association dt.05-02-2022

***

**ORDER:**

Government have issued Comprehensive Orders on implementation of 11th PRC Revised Pay Scales, 2022 vide reference 1st read above. City Compensatory Allowance (CCA) has been discontinued at para 9 of the same.

2. In the reference 2nd read above, Government have constituted a Committee (Ministers Committee) to deliberate with the Employees' Associations and to clear the apprehensions of the Employees about orders of the Government on the Pay Revision Commission and to sort out the connected issues. Based on the representations received from the Employees' Associations, the Ministers Committee proposed to restore the City Compensatory Allowance (CCA) for all the employees vide the reference 3rd read above.

3. Government, after careful consideration of the entire matter & keeping in view the welfare of the employees, have decided to restore the City Compensatory Allowance (CCA) in supersession of the orders relating to City Compensatory Allowance (CCA) at para 9 of G.O.Ms.No.l, Finance (PC-TA) Department. dated 17-01-2022.

4. Accordingly, Government hereby orders the restored rates of City Compensatory Allowance (CCA) as detailed below.

| Revised Pay Range | Secretariat and Head of Departments (HoDs) employees | Greater Visakhapatnam Municipal Corporation and Vijayawada Municipal Corporation (Rs.) | Other Municipal Corporations (11 numbers) (Rs.) |
|---|---|---|---|
| Pay upto Rs.25,220/- | 400 | 250 | 200 |
| Pay above Rs. 25,220/- and up to Rs.44,570/- | 600 | 350 | 300 |
| Pay above Rs. 44,570/- and up to Rs.57,100/- | 700 | 450 | 350 |
| Pay above Rs.57,100/- | 1000 | 700 | 500 |

5. The Municipal Corporations eligible for City Compensatory Allowance are l) Ananthapur; 2) Chittoor; 3) Eluru; 4) Guntur; S) Kakinada; 6) Kadapa; 7) Kumool; 8) Nellore; 9) Ongole; 10) Rajahmundry; and II) Tirupathi.

6. The pay for the purpose of calculation of City Compensatory Allowance shall be the pay defined in FR 9(2l)(a)(i).

7. These orders are applicable to:
   a. Employees of the State Government.
   b. Employees of Local Bodies and Aided Institutions, including Aided Polytechnics, in respect of those drawing pay in regular pay scale in the Revised Pay Scales, 2022; and
   c. Work-charged establishment in respect of those drawing pay in Revised Pay Scales of 2022.

8. For all other employees and officers, CCA is given as per their respective Pay Commission rules which are in force.

9. Separate Orders will be issued in respect of officers of the Andhra Pradesh Higher Judicial Services and Andhra Pradesh State Judicial Services.

10. These orders shall come into force with effect from 1-1-2022.

11. This order is available online and can be accessed at http://apegazettte.cgg.gov .in.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**SHAMSHER SINGH RAWAT**

SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

***

## పెన్షనర్ల అడిషనల్ క్వాంటం పెన్షన్‌పై సవరించిన ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Pensions - Sanction of revised Additional Quantum of Pension / Family Pension to those Pensioners / Family Pensioners on attaining the age (completion) of 70 years and *above*- Revised -Orders- issued.

**FINANCE (HR-111-PENSION, GPF) DEPARTMENT**

**G.O. MS. No.30** **Dated: 20-02-2022**

**Read the Following** :

1. G.O.Ms.No.100 Finance (Pension-1) Deptt, dt: 6-4-2010
2. G.O.Ms.No.06 Fin. (HRM.V-Pension) Deptt, dt: 11-01-2016
3. G.O.Ms.No.02, Fin. (HR.III-Pension,GPF) Deptt, dt: 17-01-2022
4. G.O.Rt.No.127, G.A. (Cabinet.l) Dept, dt:24.01.2022
5. Minutes of the meeting of Ministers Committee and representative of the Employees Association dt.05.02.2022 communicated vide U.O.Note No.GAD01-CABOSUBC(CONS)I112022 dt:08.02.2022 .

***

**ORDER**

Government have issued comprehensive orders on implementation of 11th PRC Revised Pay Scales, 2022 vide reference 3rd read *above*, Revised slabs on Additional Quantum of Pension (AQP) has been sanctioned at para 6 of the same, to allow the additional quantum of pension on

attaining the age of 80 years and *above* only & also ordered the adoption of the slabs lor Additional Quantum of Pension as is being followed by Government of India in toto.

2. In the reference 41

" read *above,* Government have constituted a Committee to deliberate with Employees' Associations and to clear the apprehensions of the employees about orders of the Government on the Pay Revision Commission and to sort out the issues. Based on the representations received from the Employees' Associations, the Ministers Committee proposed to revise the slabs on Additional Quantum of Pension to the pensioners *I* family pensioners on attaining the age of 70 years and *above.*

3. Government, after careful examination, hereby sanction additional quantum of pension to the pensioners/lamily pensioners on attaining the age of 70 years and *above* (i.e. on completion of the age of 70 years and above) as indicated in the table hereunder, in supersession of the orders relating to Additional Quantum of pension at para 6 of G.O.Ms.No.02, Finance (HR.III-Pension,GPF) Department, dt: 17-01-2022.

| S.No. | On attaining age of | Additional quantum of pension |
|---|---|---|
| 1 | 70 years | 7 % of basic pension |
| 2 | 75 years | 12 % of basic pension |
| 3 | 80 years | 20 % of basic pension |
| 4 | 85 years | 25 % of basic pension |
| 5 | 90 years | 30 % of basic pension |
| 6 | 95 years | 35 % of basic pension |
| 7 | 100 years | 50 % of basic pension |

4. Monetary benefit shall be allowed w.e.f 01.04.2020 as was mentioned in the G.O.Ms.No.02, Finance (HR.III-Pension,GPF) Department, dt.17.01.2022.

5. These orders are applicable to all Government Pensioners / Family Pensioners governed by Andhra Pradesh Revised Pension Rules 1980.

6. All the Drawing and Disbursing Officers and Treasury Officers are requested to take necessary action immediately.

7. This order is available online and can be accessed at http://apegazette.cgg.gov.in.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**SHAMSHER SINGH RAWAT**

SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

***

## 2022 పిఆర్‌సిలో సెలవు నిబంధనలు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Public Services - Implementation of 11th PRC - Comprehensive Leave benefits Child Adoption Leave/ Child Care Leave/ Special Causal Leave to orthopedically challenged/ Ex-gratia on EOL for certain deceases- Orders -Issued .

**FINANCE (HR.IV- FR&LR) DEPARTMENT**

**G.O.Ms.No.33 Date:08.03.2022**

**Read the following:-**

1. Report of the Committee of Secretaries on 11th Pay Revision Commission.
2. Minutes of the meeting of Ministers Committee and representatives of the Employee Associations, dt.05.02.2022.
3. G.M.No.13018/4/2004-Estt.(L),Govt of India, dt.31.03.2006.
4. G.O.Ms.No.132, Finance (HR.IV FR&LR) Dept., dt.06.07.2016.
5. G.O.Ms.No.155, Finance (FR.I) Department, dt.04.05.2010.

***

**ORDER:**

The Government of Andhra Pradesh has constituted the 11th Pay Revision Commission (PRC) vide G.O.Ms.No.75 GA (SC.A) Department, dt. 28.05.2018.

2. Government after careful examination of the Report of 11th PRC and the Report of the Committee of Secretaries headed by the Chief Secretary, hereby orders the following leave benefits to the State Government employees:

3. **Child Adoption Leave:**

Government hereby orders to sanction Child Adoption Leave up to 180 days to female Government Servants having less than two surviving children; if she legally adopts a child up to one year of age. Subject to the same conditions, Government hereby sanctions paternity leave up to 15 days to 'single' male employees (unmarried/widower/divorcee) within a period of 6 months of child adoption.

3.1 The conditions, in the reference 3rd read above are applicable for availing child adoption leave.

(i) During the period of child adoption leave, he/she shall be paid leave salary equal to the pay drawn immediately before proceeding on leave.

(ii) Child adoption leave may be combined with leave of any other kind.

